
ఆంధ్రజ్యోతి
3 ప్రకాశం
శుక్రవారం 10 జనవరి 2025

సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. పనిలోపనిగా కోడిపందేలకు బరులు సిద్ధమవుతున్నాయి. పందెం రాయుళ్లు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జిల్లాలో అనువైన ప్రాంతాలను గుర్తించారు. మూడు నుంచి నాలుగురోజులు పందేలు నిర్వహించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. రాజకీయ నేతల అండతో పావులు కదుపుతున్నారు. పోలీసులు అడ్డుకోకుండా ప్రయత్నాలు మొదలెట్టారు. గతేడాది కంటే మిన్నగా పందేలు నిర్వహించాలని ఉవ్విళ్లూరుతున్నారు. అందుకు అనుగుణంగానే బరులను ఏర్పాటు చేస్తున్నారు. మరోపక్క కలెక్టర్ హెచ్చరికలు జారీ చేశారు. కోడి పందేలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని తేల్చి చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆంక్షలను దాటుకుని పందేలు ఎలా సాగుతాయనేది ఆసక్తిగా మారింది.

- ఒంగోలు క్రైం, ఆంధ్రజ్యోతి

సంక్రాంతికి సై



- బరులు సిద్ధం చేస్తున్న నిర్వాహకులు
- ఫాంలలో కోళ్లకు ప్రత్యేకంగా శిక్షణ
- పందెంలోకి దిగాలంటే రూ.15 వేలు
- గతం కంటే మిన్నగా జరిపేందుకు ఏర్పాట్లు
- పోలీసులకు సవాల్‌గా మారుతున్న వైనం

పందేలకు కాలు దువ్వుతున్న కోళ్లు

చర్యలు తప్పవంటున్న కలెక్టర్

బరులు నిర్వహించే ప్రాంతాలివే..

అనుమతులు లేకపోవడంతో తీర ప్రాంతాలు, మారుమూల గ్రామాల్లో పెద్ద బరులు సిద్ధం చేస్తున్నారు. కొత్తపట్నం మండలం గమండ్లపాలెం, మద్దిపాడు మండలం ఏడుగుండ్లపాడు, యరజర్ల, కనపర్తి-పెదగంజాం మధ్యలో కుక్కలవారిపాలెం, దేవరంపాడు-గుండాయిపాలెం, చీమకుర్తి మండలం తొర్రగుడిపాడు-ఎర్రగుడిపాడు మధ్యలో చిన్న రాస్తా, ఇలపావులూరు- నేకునంబాదు చెరువులో, సింగరాయకొండ మండలం పోతయిగారి పట్టపాలెం, చెల్లమ్మగారి పట్టపాలెం, టంగుటూరు మండలం పసుకుదురు, రావివారిపాలెం ఇలా కోస్తా తీర ప్రాంతంలో అధికంగా బరుల ఏర్పాటుకు సిద్ధమయ్యారు. పశ్చిమ ప్రాంతంలోనూ మారుమూల ప్రాంతాల్లో బరులు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. పందేలలో పాల్గొనేందుకు బెట్టింగ్‌రాయుళ్లు తమ ఏర్పాట్లు చేసుకుంటున్నారు.



కర్జూరం తినిపిస్తూ..

నిర్వాహకులు భారీగా వసూలు

కోడిని బరిలోకి దించాలంటే రూ.15 వేలు చెల్లించాలి. ఆ ప్రాంతాల్లో ఎలాంటి వ్యాపారం చేయాలన్నా కప్పం కట్టాల్సిందే. బిర్యానీ పాయింట్‌కు రూ.25వేలు, మద్యం అమ్మకాలకు రూ.10వేలు, ఇతర లాటరీలు, గ్యాంబ్లింగ్ లాంటి ఆటలకు రూ.5వేలు చెల్లించాలి. ఇలా ప్రతి దానికి ఓ రేటు నిర్ణయించి వసూలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కోడిపందెం రాయుళ్లకు , చూసేవారికి అన్ని సౌకర్యాలూ అందుబాటులో ఉండే విధంగా చూస్తున్నారు.

పందెం కోళ్లకు ప్రత్యేక డైట్

పందెంకోళ్లను కొంతమంది కుటీర పరిశ్రమ మాదిరిగా పెంచుతున్నారు. నాటుకోళ్ల ఫాం పేరుతో పందెం కోళ్లను పెంచుతున్నారు. కోడి విలువ పది వేల నుంచి రూ.లక్ష వరకు పలుకుతోంది. పందెం కోళ్లకు నాణ్యమైన ఆహారం అందిస్తారు. జీడిపప్పు, బాదం, పిస్తా వంటి వాటితోపాటుగా కోడిగుడ్డు, చికెన్ లాంటి వాటిని పెడతారు. ఈ కోళ్లకు పందెంలో అలుపు రాకుండా రోజు కసరత్తులతో పాటుగా స్విమ్మింగ్ చేయిస్తారు. ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇస్తారు.

25 రకాల కోళ్లు

పందెంకోళ్లలో ప్రధానంగా కాకి, నెమలి, నవళి, రసంగి, డేగ వంటి రకాలు ఉన్నాయి. సుమారుగా 25 రకాలు ఉంటాయి. రంగులను బట్టి రకాలుగా ఎంపిక చేస్తారు. అదే సమయంలో కొందరు ఏ కోడి ఏ సమయంలో పందెం నెగ్గుతుందనే శాస్త్రం చెబుతారు. దీంతో పలానా రకం కోడి మీద ఇంకో రకం కోడిని పందెం వేయాలనేది నిర్ణయిస్తారు.

రూ.లక్షల్లో పై పందేలు

బరుల వద్ద పై పందేలు వేసేవారిదే అంతా హడావుడి. రెండు కోళ్ల బరిలోకి దించడంతోనే పై పందెం (మెజా) వేస్తారు. ఏ కోడి నెగ్గుతుందనే దానిపై వేల నుంచి లక్షల వరకు పందేలు నడుస్తాయి. గత ఏడాది కంటే మిన్నగా బరులు సిద్ధం చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్రజాప్రతినిధుల వద్ద సిఫార్సు చేయించిన చోటమోటా నాయకులకు కూడా వాటాలు ఇవ్వడానికి నిర్వాహకులు వెనుకంజ వేయడం లేదు. వీటికి ఎస్పీ అడ్డుకట్ట వేస్తారా లేదా? అనేది చర్చనీయాంశంగా మారింది.

నిబంధనలు అతిక్రమిస్తే కేసులు : కలెక్టర్ 4

'పశ్చిమ' ఆకాంక్షలు నెరవేరుస్తాం

- వెలిగొండ పూర్తి.. మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం
- మంత్రులు రవికుమార్, స్వామి
- వైసీపీ నుంచి పలువురు టీడీపీలో చేరిక



మంత్రుల సమక్షంలో టీడీపీలో చేరిన పలువురు వైసీపీ నేతలు

మార్కాపురం, జనవరి 9(ఆంధ్రజ్యోతి): పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్షలు కూటమి ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని విద్యుత్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోల బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. స్థానిక సౌజన్య ఫంక్షన్ హాలులో గురువారం సాయంత్రం వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారిని ఆహ్వానించే కార్యక్రమానికి మంత్రులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు పూర్తి, మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ రెండు హామీలను గత ఎన్నికల సమయంలో ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చారన్నారు. రెండు నెలల క్రితమే సీఎం ఆదేశాల మేరకు నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి ప్రాజెక్టును పరిశీలించామన్నారు. ప్రాజెక్టును పూర్తిచేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. రెండో టన్నెల్ నిర్మాణంతోపాటు ఫీడర్ కెనాల్ పనులు, నిర్వాసితులకు పరిహారం తదితరాలను ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేస్తామన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు తప్పక జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ ప్రాంత ఎమ్మెల్యేలతో కలిసి తాము సీఎంని కలిసి జిల్లా ప్రాధాన్యతను వివరించామన్నారు.

పెద్దమనుసుతో పశ్చిమ ప్రకాశాన్ని ఆదుకోండి

అన్ని రంగాల్లో పశ్చిమ ప్రకాశం పూర్తిగా వెనుకబడినందున ఆదుకొని అభివృద్ధిబాట పట్టించాలని

మిగతా 4లో...



ఒంగోలులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఇస్తిమా ప్రార్థనలు ప్రారంభం

ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుంచి భారీగా హాజరైన ముస్లింలు 5

చేతి వృత్తులకు చేయూత

- మెప్మా ఆధ్వర్యంలో శిక్షణ
- ప్రజలకు గృహాల వద్దే నాణ్యమైన సేవలు
- సర్వీస్ ప్రొవైడర్ల పేరుతో నూతన విధానం
- ప్రత్యేక యాప్‌లో నమోదు
- కూటమి ప్రభుత్వం సరికొత్తగా శ్రీకారం
- నిరుద్యోగ యువతకూ లభించనున్న ఉపాధి

5

'డ్వామాలో పీడీగా శీనారెడ్డి హయాంలో జరిగిన పలు అంశాల్లో మీ పాత్ర ఏమిటి? మీపై ఉన్న ఫిర్యాదులకు, మీరు చెప్తున్న సమాధానాలకు పొంతన కనిపించడం లేదు. అవినీతి, అక్రమాలు జరిగాయని అర్థమవుతోంది. మీరు చెప్పే సమాధానాలు కూడా అనుమానాలకు తావిస్తున్నాయి. మీపై వచ్చిన ఆరోపణలకు వివరణలను లిఖితపూర్వకంగా ఇవ్వండి. మా పరిశీలనలో అవి తప్పు అని తేలితే మీపై కఠిన చర్యలు ఉంటాయని గుర్తుంచుకోండి'

- విచారణలో తిసభ్య కమిటీ హెచ్చరిక ఇది



డ్వామా ఉద్యోగిని విచారిస్తున్న త్రిసభ్య కమిటీ బృందం

ముచ్చెమటలు

- డ్వామాలో అక్రమాలపై విచారణ కమిటీ
- ప్రశ్నలతో ఉద్యోగులు ఉక్కిరిబిక్కిరి
- సమాధానాలు దాటవేసిన కొందరు
- ఫిర్యాదులను అంశాల వారీ విచారించిన కమిటీ
- అవి వాస్తవమేనని గుర్తింపు
- లిఖితపూర్వకంగా వివరాల సేకరణ

ఒంగోలు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): డ్వామాలో విచారణ చేస్తున్న త్రీమెన్ కమిటీ అధికారుల ప్రశ్నలతో ఉద్యోగులకు ముచ్చెమటలు పట్టాయి. గతంలో ఎన్నడూ బయటి అధికారులు ఈ స్థాయిలో విచారణ చేసిన సందర్భం లేదు. ఇప్పుడు జరుగుతున్న విచారణ తీరు, కమిటీ సభ్యులు వేస్తున్న ప్రశ్నలతో ఆయా ఉద్యోగులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. డ్వామా పీడీగా శీనారెడ్డి పనిచేసిన కాలంలో భారీగా అవినీతి, అక్రమాలు, నిబంధనలకు విరుద్ధంగా కార్యాలయం పనిచేసిందన్న ఆరోపణలపై ప్రభుత్వ ఆదేశాలతో కలెక్టర్ నియమించిన ముగ్గురు అధికారుల కమిటీ చేపట్టిన విచారణ కొనసాగుతోంది. అందులో భాగంగా ఫిర్యాదులు చేసిన వారిని బుధవారం విచారించిన కమిటీ, ఫిర్యాదుల్లో పేర్కొన్న, శీనారెడ్డి అక్రమాలలో భాగస్వామ్యం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులను గురువారం విచారించారు.

43 మందిని విచారించి..

ఒక విడత 31 మంది, రెండవ విడత 12 మంది వెరసి 43 మంది ప్రస్తుత, గతంలో పనిచేసిన డ్వామా ఉద్యోగులను గురువారం కమిటీ అధికారులు లోకేశ్వరరావు, శివనారాయణరెడ్డి, శ్రీమన్నారాయణలు విచారించారు. స్థానిక డ్వామా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8గంటల వరకు విచారణ సాగగా 43 మందిలో ఉద్యోగాలు మానేసిన ముగ్గురు, నలుగురు మినహా మిగిలిన వారంతా హాజరైనట్లు సమాచారం. ఒక్కొక్కరిని విడివిడిగా పిలిచి వారిపై ఉన్న ఆరోపణలు లేదా పీడీ పేరుతో నష్టం జరిగినట్లుగా పేర్కొన్న అంశాలకు సంబంధించి వివరాలను సేకరించారు.

అన్ని అంశాలపైనా వివరాలు రాబడుతూ..

- పీడీ శీనారెడ్డి పనిచేసిన సమయంలో వాహనాలకు బిల్లుల చెల్లింపు, క్యాటరింగ్ పేరుతో ఒకే సంస్థకు చేసిన చెల్లింపులు, బదిలీలు జరిగిన తీరు, సోషల్ ఆడిట్‌లో పేర్కొన్న అంశాల ఆధారంగా ఆయా మండలాల్లోని సిబ్బందిపై తీసుకున్న చర్యలు, వాటిలో అవకతవకలు తదితర అంశాలపై ప్రశ్నించిన కమిటీ వివరణలు అడిగినట్లు సమాచారం.
- కొందరు సమాధానాలను దాటవేసే ప్రయత్నం చేయగా మరికొందరు కొంతవరకు మాత్రమే చెప్పి మిగతావి చెప్పలేకపోయారు.
- కొన్ని అంశాలలో ఫిర్యాదులు ఎదుర్కొంటున్న వారు తప్పులను అంగీకరించినట్లు తెలుస్తోంది.
- పీడీ శీనారెడ్డికి నమ్మకస్తుడైన వెంకటస్వామి అనే ఉద్యోగి వాడుకున్న వాహనానికి ఒంగోలు ఏపీడీగా పనిచేసిన కాత్యాయిని చేత టూరు డైరీలో సంతకాలు చేయించి బిల్లులు డ్రా చేసిన విషయాన్ని నిగ్గుతెల్చినట్లు సమాచారం.
- ఒకే క్యాటరింగ్ సంస్థ ద్వారా బిల్లులు చెల్లింపులు చేయడం, ఆ సంస్థ డ్వామా ఉద్యోగి కుటుంబానికి చెందినది కావడమే కాక భౌతికంగా అసలు క్యాటరింగ్ వ్యాపారం చేయకుండా కేవలం కాగితాలపైనే చూపుతున్నట్లు గుర్తించారు.
- వందకుపైగా ఈ తరహా ఫిర్యాదులు ఉండగా అత్యధికం వాస్తవాలుగా కమిటీ సభ్యులు గుర్తించి సంబంధిత ఉద్యోగుల నుంచి వివరాలు సేకరణతో పాటు వారి నుంచి స్టేట్‌మెంట్లు కూడా తీసుకున్నారు.
- మొత్తంగా త్రిసభ్య కమిటీ విచారణ డ్వామా ఉద్యోగులను ముచ్చెమటలు పట్టేలా సాగినట్లు జిల్లావ్యాప్తంగా ఉన్న ఆ సంస్థ ఉద్యోగులు, సిబ్బందిలో చర్చ సాగుతోంది.



ఒంగోలు నుంచి వెళుతున్న విద్యార్థులు

నేటి నుంచి సంక్రాంతి సెలవులు

జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు శుక్రవారం నుంచి సంక్రాంతి సెలవులు ప్రకటించారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈనెల 10 నుంచి 19 వరకు సెలవులు ఉంటాయి. దీంతో గురువారం సాయంత్రం నుంచే విద్యార్థులు ఆనందంగా తమ ఊళ్లకు పయనమయ్యారు. తల్లిదండ్రులు, విద్యార్థులతో బస్టాండ్లు కిటకిటలాడాయి. బస్సులన్నీ నిండిపోయాయి. ఈనెల 20న పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి.

- ఒంగోలు విద్య, జనవరి 9 (ఆంధ్రజ్యోతి)

'తులసి'దండు వీరంగంపై ఎస్పీ సీరియస్

- తాలూకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- గుడివాడకు బయలుదేరిన పోలీసులు

4

సిద్ధమైన మినీ గోకులాలు

జిల్లాలో 474 పూర్తి.. నేటి నుంచి మూడు రోజులు ప్రారంభోత్సవాలు

మద్దిపాడులో ప్రారంభించనున్న మంత్రి స్వామి, ఎమ్మెల్యే బీఎన్

ఒంగోలు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం నిధులతో పశుపోషకులకు ఉపయుక్తంగా ఉండేలా కూటమి ప్రభుత్వం చేపట్టిన మినీగోకులం(పశువుల) షెడ్ల ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యాయి. మూడు మాసాలలో వీటిని పూర్తిచేసి ప్రారంభించాలని సంకల్పించి అక్టోబరులో రాష్ట్రప్రభుత్వం మంజూరుచేసింది. కాగా పూర్తయిన వాటిని రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10 నుంచి 12 వరకు మూడు రోజులపాటు ప్రారంభోత్సవాలు చేయాలని ఆదేశించింది. తదనుగుణంగా అన్ని జిల్లాల్లో శుక్రవారం నుంచి ప్రారంభోత్సవాలు చేపడుతున్నారు. జిల్లాలో ఈ పథకం పరిస్థితి చూస్తే.. మొత్తం 1,075 యూనిట్లను ప్రభుత్వం జిల్లాకు కేటాయించింది. కాగా అన్ని యూనిట్లను కలెక్టర్ మంజూరుచేశారు. వాటిలో 1,040 చేపట్టగా ఇప్పటి వరకు 474 పూర్తయ్యాయి. మిగతా వివిధ దశల్లో ఉన్నాయి. కాగా శుక్రవారం నుంచి ఆదివారం వరకు ప్రస్తుతం పూర్తయిన మినీ గోకులాలను ప్రారంభించేలా ఏర్పాట్లు చేశారు. ఆయా నియోజకవర్గాలలో స్థానిక ప్రజాప్రతినిధులు వీటిని ప్రారంభించనున్నారు. జిల్లాస్థాయిలో శుక్రవారం ఉదయం పది గంటలకు మద్దిపాడులోని మినీగోకులాన్ని మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి, స్థానిక ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్‌తో కలిసి ప్రారంభించనున్నారు.



పుల్లలచెరువు మండలం మర్రివేములలో నిర్మాణం పూర్తయిన మినీ గోకులం

సంక్రాంతికి అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

● రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ సుశీల

ఒంగోలు క్రైం, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా ప్రయాణికుల వద్ద అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఆర్.సుశీల హెచ్చరించారు. గురువారం ఒంగోలులోని రవాణాశాఖ కార్యాలయంలో ప్రైవేటు బస్సులు, మ్యాక్సీ క్యాబ్‌ల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల వద్ద అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డ్రైవర్లు, క్లీనర్లు ప్రయాణికులతో గౌరవంగా మెలగాలని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హితవు పలికారు. వాహనదారులు తమ రికార్డులను వెంట ఉంచుకోవాలనానరు. అదేవిధంగా రవాణా సేవలు అన్ని వాహన్ పోర్టల్‌లోకి మార్పు చేసినట్లు తెలిపారు. త్రైమాసిక పన్నులు ఈనెల 31లోపు చెల్లించాలన్నారు. సమావేశంలో ఎంవీఐలు ఎ.కిరణ్‌ప్రభాకర్, కె.రామచంద్రరావు, కె.జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కి నోటీసులు

సంతనూతలపాడు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు సర్పంచ్‌గా గతంలో పనిచేసిన అంకారావు హయాంలో పంచాయతీ నిధులు అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై కొందరు చేసిన ఫిర్యాదుల మేరకు కోర్టులో వాదోపవాదాలు నడిచాయి. ఈక్రమంలో మాజీ సర్పంచ్ అంకారావు నిధులు దుర్వినియోగం చేశారని, ఆయన నుంచి ఆర్ఆర్ యాక్టు కింద పంచాయతీ నిధులను ప్రభుత్వానికి చెల్లించాలంటూ జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలు ఇచ్చారు. దీంతో గురువారం అంకారావు ఇంటికి నోటీసును ఈవోఆర్డీ రమణమ్మ, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్ అంటించినట్లు ఎంపీడీవో సురేష్‌బాబు తెలిపారు.

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు

మద్దిపాడు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): విద్యార్థినులను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌పై మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, మద్దిపాడు మండలం వెంకటరాజుపాలెం పరిధిలో ఉన్న ఓ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విద్యార్థినులను లైంగికంగా వేధిస్తున్నాడు. దీంతో అతని వేధింపులు శృతిమించడంతో విద్యార్థినులు గురువారం మద్దిపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

13న ముగ్గుల పోటీలు

పర్చూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): సంక్రాతి పండగ సందర్భంగా శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 13 నాగులపాలెంలో మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ ప్రతినిధులు తెలిపారు.

క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటు పడి మోసాలకు పాల్పడిన ఇరువురు అరెస్టు

రూ.8 లక్షలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

వివరాలు వెల్లడించిన ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు

ఒంగోలు క్రైం, జనవరి 9 ఆంధ్రజ్యోతి : క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటు పడి పలు మోసాలు చేస్తున్న ఇరువురిని పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద రూ.8లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు ఒంగోలు రూరల్ పోలీసు స్టేషన్ ఆవరణంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. బల్లికురవ మండలం కొప్పెరపాడుకు చెందిన కోట విజయకృష్ణ, పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం సాలింనగర్‌కు చెందిన చిక్కాల డొమ్నిక్ చక్రవర్తిలను నాగులుప్పలపాడు పోలీసులు గురువారం ఉదయం అరెస్టు చేసినట్లు తెలిపారు.

నేరం జరిగింది ఇలా...

నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరుకు చెందిన శనగల వ్యాపారి కొణిజేటి సురేష్‌బాబుకు విజయకృష్ణ, డొమ్నిక్ చక్రవర్తిలు కలిసి ఒక రోజు ఫోన్ చేశారు. నేను మీ మేనల్లుడిని అని పరిచయం చేసుకున్నారు. ఇలా ఫోన్‌లో మాటలు పెంచుకుని ఆప్యాయత చూపారు. మేనల్లుడు అని నమ్మకం కలిగిన తరువాత తాము ప్రైవేటు కంపేనీ పెడుతున్నామని, అందుకు డబ్బులు అవసరమయ్యాయని, ఇస్తే తిరిగి ఇస్తామని చెబుతారు. అందుకు సురేష్‌బాబు పలు మార్లు తన ఫోన్ ద్వారా రూ.8,34,000 నగదు బదిలీ చేశారు. ఆ నగదును నిందితులు బ్యాంక్ నుంచి డ్రా చేసుకున్న తరువాత ఫోన్‌కు స్పందించకపోవడంతో అనుమానం వచ్చిన సురేష్‌బాబు నాగులుప్పలపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. విజయకృష్ణ అనే నిందితుడుపై 2017 నుంచి ఇప్పటి వరకు విజయనగరం, కృష్ణా జిల్లాలో ఆరు కేసులు నమోదయ్యాయని డీఎస్పీ చెప్పారు.


మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ శ్రీకాంత్‌బాబు

ప్రతిభ కనబరిచిన పోలీసులకు ఎస్పీ అభినందనలు

ఈ కేసును ఛేదించడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, నాగులుప్పలపాడు ఎస్సై బి.శ్రీకాంత్, కానిస్టేబుళ్లు పి.రాఘవలు, డి.తిరుపతిరెడ్డి, ఎస్.రవికుమార్ రెడ్డిలను ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందిచినట్లు డీఎస్పీ చెప్పారు.

ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయరే?

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరు

12 మంజూరుకాగా, తొమ్మిది మాత్రమే బిగింపు

స్తంభాలు వేసి సామగ్రి మరిచిన అధికారులు

వాటిని అమ్మేసుకున్నారంటున్న రైతులు

నేడు నియోజకవర్గంలో ఆ శాఖ మంత్రి గొట్టిపాటి పర్యటన

ఎర్రగొండపాలెం రూరల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : 'విద్యుత్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై ఎస్టీ రైతులకు బిగించాల్సిన ట్రాన్స్‌ఫార్మర్లు, సామగ్రిని పక్కదారి పట్టించారు. దీంతో అధికారులు తమ పొట్టకొట్టారని ఎస్టీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చెర్లోతండాలోని ఎస్టీ రైతులు పంట సాగుకు అవసరమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు కోసం గత టీడీపీ హయాంలో ఎస్టీ కార్పొరేషన్‌కు దరఖాస్తు పెట్టుకొన్నారు. అప్పటి ఎస్టీ కార్పొరేషన్ విభాగం అధికారులు గ్రామంలో 12 ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారు. ఆ తరువాత ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారింది. వైసీపీ అధికారంలోకి వచ్చింది. 2022 చివరిలో వైసీపీ నాయకులతో కలసి ఎస్టీలు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. గ్రామంలో 9 ట్రాన్స్‌ఫార్మర్లు బిగించినట్లు రైతులు తెలిపారు. వాటిని కూడా పూర్తిస్థాయి సామగ్రితో బిగించలేదు. ఇక మిగిలిన 3 ట్రాన్స్‌ఫార్మర్లు బిగించకుండా స్తంభాలు వేసి వదిలేశారు. తమ పొలాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆరేళ్లుగా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు పాత్లవత్ రాములు నాయక్, పి.బోడే నాయక్, పి. శ్రీనునాయక్, పి. మంత్రునాయక్, పి. వెంకటేశ్వర నాయక్, పి. బాలునాయక్, పి. బాలాజీ నాయక్ కోరుతున్నారు. ట్రాన్సుఫార్మర్ లేకపోవడంతో పొలాలకు విద్యుత్ సరఫరా ఉండడం లేదని, మోటార్లతో నీళ్ల పెట్టుకొనే వసతి లేక తమ పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. దీనిపై ఏఈ అల్లూరయ్యను వివరణ కోరగా స్పందించేందుకు నిరాకరించారు.


పంట పొలాల్లో వైర్లు బిగించకుండా ఉన్న విద్యుత్ స్తంభాలు

ట్రాన్స్‌ఫార్మర్లు అమ్ముకొన్నారని ఆరోపణ

నూరుశాతం రాయితీతో తమకు మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్లను విద్యుత్ శాఖ అధికారులు అమ్ముకొన్నారని పలువురు రైతులు ఆరోపించారు. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదన్నారు. ఇక ఎస్టీలకు బిగించిన ట్రాన్స్‌ఫార్మర్లు కూడా పాతవి నాశిరకం ఉన్నవాటిని తెచ్చారని విమర్శించారు. కొత్తవాటిని కూడా అధికారులు అక్రమంగా అమ్ముకున్నారన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. నేడు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో తమ సమస్యపై దృష్టిసారించాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై దృష్టి

● ఏపీఎన్‌జీవో మహిళా వింగ్ రాష్ట్ర చైర్‌పర్సన్ నిర్మలాకుమారి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వశాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మహిళా వింగ్ పనిచేస్తుందని ఏపీఎన్‌జీవో మహిళా వింగ్ రాష్ట్ర చైర్‌పర్సన్ నిర్మలాకుమారి పేర్కొన్నారు. స్థానిక ఎన్‌జీవ భవన్‌లో గురువారం మహిళా వింగ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి జిల్లా చైర్‌పర్సన్ కోటేశ్వరమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పనిప్రదేశంలో జరుగుతున్న వేధింపులు, రెస్ట్ రూమ్స్ లేకపోవడం వంటి సమస్యలపై చర్చించారు. ఆయా శాఖల్లో మహిళా ఉద్యోగుల సమస్యలపై నివేదికలు తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ పి.మాధవి, ఆల్ ఇండియా ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉమెన్ కన్వీనర్ ఎన్.రాజ్యలక్ష్మీ, ఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు కూచిపూడి శరత్‌బాబు, కార్యదర్శి ఆర్‌సీహెచ్.కృష్ణారెడ్డి, జిల్లా మహిళా వింగ్ కన్వీనర్ సీహెచ్.శిరీష, నారాయణమ్మ, రత్నరాణి, శివకుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాష్ట్ర చైర్‌పర్సన్ నిర్మలాకుమారి

'రెవెన్యూ' అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో గురువారం తహసీల్దార్లు, మండల సర్వేయర్లతో జరిగిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు నేపథ్యం, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతలను వివరించారు. అందుకోసమే ఇటీవల కలెక్టర్లకు జోనల్ స్థాయి సమావేశాన్ని మంత్రి, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, సీసీఎల్ఏ నిర్వహించడాన్ని కలెక్టర్ ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఈ విషయంలో మండల సర్వేయర్‌తో తహసీల్దార్లు ప్రత్యేకంగా చర్చించి రెవెన్యూ, రెవెన్యూయేతర అర్జీలను వేరు చేయాలన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశించారు. ఆయా సమస్యల తీవ్రతను బట్టి తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. రెవెన్యూకు సంబంధించి ప్రధానంగా జాయింట్ ఎల్‌పీఎం, విస్తీర్ణం, సరిహద్దు వివాదాలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా సమస్యలను సహేతుకంగా పరిష్కరించి ఎండార్స్‌మెంట్ ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని, సాంకేతిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం తహసీల్దార్లు లేవనెత్తిన సందేహాలను కలెక్టర్ అన్సారియా, జేసీ గోపాలకృష్ణలు నివృత్తి చేశారు. జిల్లా సర్వేశాఖ సహాయ సంచాలకులు గౌస్‌బాషా మాట్లాడుతూ సర్వేకు సంబంధించిన సందేహాలను, లోపాలను సరిచేసేందుకు తీసుకోవాల్సిన విధానాలను వివరించారు. కార్యక్రమంలో డీఆర్వో చినఓబులేషు, సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, ఆర్డీవోలు లక్ష్మీప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు కుమార్, సత్యనారాయణ, వరకుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా, పక్కన జేసీ, డీఆర్వో

కానిస్టేబుళ్ల సెలెక్షన్లు నేటితో ఆఖరు

అవీఇవీ

ఒంగోలు క్రైం, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): కానిస్టేబుళ్ల అభ్యర్థుల ఎంపిక పోటీలు శుక్రవారంతో ముగుస్తున్నట్లు ఎస్పీ ఏఆర్.దామోదర్ తెలిపారు. ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో గల పరేడ్ మైదానం గురువారం కానిస్టేబుళ్ల దేహదారుఢ్య పరీక్షలు కొనసాగాయి. 552మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 365 మంది రాత పరీక్షకు అర్హత సాధించినట్లు ఎస్పీ చెప్పారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇప్పటి వరకు హాజరు కాలేకపోతే శుక్రవారం జరిగే పరీక్షలకు హాజరుకావచ్చన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

దేవదాయ స్థలాల్లో నిర్మాణాలు చేపడితే చర్యలు

● ఏసీ పానకాలరావు

సింగరాయకొండ, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : దేవదాయశాఖకు చెందిన భూములు, స్థలాల్లో అక్రమ కట్టడాలు నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దేవదాయ అసిస్టెంట్ కమిషనర్ పానకలరావు హెచ్చరించారు. సింగరాయకొండ ప్రధాన కూడలి పక్కనే ఉన్న పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన సర్వే నంబరు 605-ఏలోని 16 సెంట్ల భూమిలో ఏసీ గురువారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఆ స్థలంలో అక్రమ కట్టడాలు నిర్మించకూడదని అందులో పేర్కొన్నారు. స్థానికులు కొంత మంది దేవదాయ భూమిలో రాత్రికి రాత్రికే అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు స్పందించారు. దేవదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఏసీ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

మూసి ఉన్న రైల్వే గేట్.. నిలిచిన ట్రాఫిక్

టంగుటూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : టంగుటూరులోని ప్రధాన రైల్వేగేటు తీయడం ఆలస్యం కావడంతో గేటుకు ఇరువైపులా ట్రాఫిక్ స్తంభిస్తోంది. గురువారం రైల్వే ట్రాక్ మూడో లైను పనుల కారణంగా గత నెలల్లో ప్రధాన గేటును రెండు వారాలు తీయలేదు. ప్రస్తుతం బ్రిడ్జి కింద మార్గాన్ని రైల్వే వారు మూసివేశారు. రైల్వే గేటుకు ఇరువైపుల వాహనాలన్నీ ఆగిపోయాయి. గురువారం రాత్రి చీకటి పడగానే సాయంత్రం సుమారు 6 గంటల నుంచి గంటల తరబడి ట్రాఫిక్ నిలిచింది. గేటుకు తూర్పువైపు మస్తాన్ దర్గా వరకు పడమర ప్రధాన మార్గంలో క్యాండీపోర్టు వరకు ట్రాఫిక్ నిలిచింది. దీంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు.


రైల్వేగేటు తీయడం ఆలస్యం కావడంతో నిలిచిన ట్రాఫిక్

నిబంధనలు అతిక్రమిస్తే కేసులు


కోడిపందేలు నిషేధ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జేసీ

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నిబంధనలు అతిక్రమించి కోడి పందేలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లోని గురువారం కోడి పందేల నిషేధ పోస్టర్లను జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమయంలో జిల్లాలో చట్టవిరుద్ధమైన పందేలు నిరోధించే ప్రయత్నాలను ముమ్మరం చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్టు 1974 సెక్షన్ 10, జంతు హింస నివారణ చట్టం 1960 సెక్షన్ 34 ప్రకారం కోడి పందేలు నిర్వహించినవారు, పాల్గొన్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. పందేల నివారణకు జిల్లాలో డివిజన్, మండల, గ్రామస్థాయి అధికారులతో కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అందుకోసం గ్రామాల్లోని అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చూడాలన్నారు.

సంక్రాంతి ఎఫెక్ట్..!

బస్సులన్నీ కిటకిట.. మరో నాలుగు రోజులు ఇదే పరిస్థితి

రాష్ట్రంలోని బడులు, కాలేజీలకు ప్రభుత్వం శుక్రవారం నుంచి సంక్రాంతి సెలవులు మంజూరు చేయడంతో రవాణా వ్యవస్థకు రద్దీ ఏర్పడింది. దీంతో కాలేజీలు, స్కూల్స్, హాస్టల్స్‌లో చదువుతున్న విద్యార్థులు సొంతూర్లకు పయనమయ్యారు. దీంతో వారిని ఇంటికి తీసుకెళ్ళేందుకు విచ్చేసిన తల్లిదండ్రులు, లగేజీ చేతపట్టుకుని ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి కనిపించింది. దీంతో ఒంగోలులోని ఆర్టీసీ బస్టాండ్ గురువారం ప్రయాణికులతో రద్దీగా కనిపించింది. కనీసం కాలు పెట్టే పరిస్థితి లేక బస్సులన్నీ కిటకిటలాడాయి. ఇదిలా ఉండగా శనివారం నుంచి ఐదు రోజులు ప్రభుత్వ కార్యాలయాలకు శెలవులు రావడంతో ఆదివారం వరకు బస్సులో సీటు దొరికే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో ఇటు ఆర్టీసీ బస్టాండ్‌లో, మరోవైపు రైల్వేస్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడాయి.

- ఒంగోలుకార్పొరేషన్(ఆంధ్రజ్యోతి)



పశ్చిమ.. ఆకాంక్షలు నెరవేరుస్తాం

(5వ పేజీ తరువాయి)

మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డిలు కోరారు. ఈ ప్రాంత ప్రజల చిరకాలవాంఛ అయిన వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. టన్నెల్‌లకు మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు పేరు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కాపురం జిల్లా త్వరగా సాధించేందుకు కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో వైపాలెం, దర్శి నియోజకవర్గాల ఇన్‌చార్జులు గూడూరి ఎరిక్షన్ బాబు, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ మన్నె రవీంద్ర, టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున్, తాళ్లపల్లి సత్యనారాయణ, షేక్ మౌలాలి, మాలపాటి వెంకటరెడ్డి, జవ్వాజి రామాంజులరెడ్డి, కాకర్ల శ్రీనివాసులు, ఉడుముల చిన్నపరెడ్డి, కంచర్ల కాశయ్య, బీజేపీ నాయకులు పీవీ కృష్ణారావు, విజయలక్ష్మి, జనసేన నాయకులు సయ్యద్ సాధిక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా పార్టీలోకి చేరికలు

మార్కాపురం పట్టణానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున గురువారం సాయంత్రం టీడీపీలోకి చేరారు. కండువా కప్పి మంత్రులు రవికుమార్, స్వామిలు వారిని పార్టీలోకి ఆహ్వానించారు. మార్కాపురం మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున పార్టీలోకి చేరారు. మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ షేక్ షెక్షావలి, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర మాజీ కోశాధికారి పెరుమాళ్ల కాశీరావు, వ్యాపారవేత్త తాడిపత్రి చెన్నారెడ్డి, సీనియర్ నాయకులు గుంటక వెంకటరెడ్డి, కౌన్సిలర్లు మారంరెడ్డి లత, అంబడిపూడి బాలచెన్నమ్మ, దొడ్డ భాగ్యలక్ష్మమ్మ, దారివేముల హర్షిత, దూదేకుల కరిముల్లా, కశ్శెట్టి నగేష్‌కుమార్, షేక్ కరిమున్, యమ్మని నాగమణి, షేక్ నాసర్‌వలి, షేక్ చిన్నషెక్షావలిలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరితోపాటు 200 మంది పార్టీలో చేరారు. ముందుగా మంత్రులు స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నివాసానికి చేరుకున్నారు. అక్కడి నుంచి ర్యాలీగా ఫంక్షన్‌హాలుకు బయలుదేరారు. స్థానిక సెవెన్‌హిల్స్ లాడ్జీ సమీపంలో క్రేన్‌తో భారీ గజమాలను టీడీపీ నాయకులు వేసి స్వాగతం పలికారు. ఈ క్రమంలో పక్కనే వున్న ఓ టీస్టాల్‌లోకి వెళ్లి సాదాసీదాగా టీ తాగారు. చుట్టుపక్కల ఉన్న ప్రజలతో మాట్లాడారు.

'తులసి'దండు వీరంగంపై ఎస్పీ సీరియస్

తాలూకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

గుడివాడకు బయలుదేరిన ఒంగోలు పోలీసులు

ఒంగోలుక్రైం, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): తులసిబాబు అనుచరులు జిల్లా పోలీసు కార్యాలయం ఎదుట బుధవారం చేసిన రగడను ఎస్పీ ఏఆర్.దామోదర్ సీరియస్‌గా తీసుకున్నట్లు తెలిసింది. పోలీసు కార్యాలయం గేటు నెట్టుకుంటూ వచ్చిన ఉదంతంతో పాటుగా గుడివాడ వస్తే తాము ఏమిటో చూపిస్తామని హెచ్చరించడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఈమేరకు ఒంగోలు తాలూకా పోలీసుస్టేషన్‌లో ఓ ఎస్ఐ ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేశారు. బుధవారం తులసిబాబుతోపాటుగా, విజయ్‌పాల్‌ను ఒకేసారి విచారించారు. విచారణకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టిన ఎస్పీ దామోదర్ రాత్రివేళ తులసిబాబు అరెస్టు ప్రకటించిన తర్వాత ఆ రోజు కార్యాలయం ఎదుట జరిగిన పరిణామాలపై దృష్టిసారించారు. తులసి దండు చేసిన వీరంగం సీసీ ఫుటేజీని ఆయనే స్వయంగా పరిశీలించినట్లు సమాచారం. పది మందిని గుర్తించినట్లు తెలిసింది. ఆ మేరకు కేసు నమోదు చేయడంతో పాటు నిందితులను గుడివాడ వెళ్లి పట్టుకురమ్మని ఆదేశాలు జారీచేశారని సమాచారం. దీంతో గురువారం పోలీసు బృందాలు గుడివాడకు బయలుదేరాయి.

చేతి వృత్తులకు చేయూత

- మెప్మా ఆధ్వర్యంలో శిక్షణ
- ప్రజలకు గృహాల వద్దే నాణ్యమైన సేవలు
- సర్వీస్ ప్రొవైడర్ల పేరుతో నూతన విధానం
- ప్రత్యేక యాప్‌లో నమోదు
- కూటమి ప్రభుత్వం సరికొత్తగా శ్రీకారం
- నిరుద్యోగ యువతకూ లభించనున్న ఉపాధి

పట్టణ ప్రాంతాలలోని చేతి వృత్తుల వారికి ఉపాధి కల్పించడంతో పాటు, ప్రజలకు అవసరమైన పలు సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం పలికింది. వివిధ గృహ సంబంధమైన సేవలను సత్వరమే అందించేందుకు మై హోం ట్రయాంగిల్ అనే పేరుతో ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇటు చేతి వృత్తులవారికి ఉపాధి, అటు ప్రజల గృహ అవసరాలకు ఉపయోగం చేకూరనుంది. అందుకోసం నిరుద్యోగ యువతకు శిక్షణ అందించి, అవసరమైన సేవలను, సర్వీస్ ప్రొవైడర్‌లను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ మేరకు ఆ బాధ్యతలను మెప్మాకు అప్పగించింది. బుధవారం నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను మెప్మా అధికారులు ఒంగోలులో ప్రారంభించారు. మొదటి రోజు 153 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.


పథకం వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

ఒంగోలు, కార్పొరేషన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): గతంలో తెలుగుదేశం ప్రభుత్వం జాతీయ పట్టణ జీవనోపాధుల పథకం పేరుతో ఈ సేవలను అందించగా, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో దీన్ని పూర్తిగా విస్మరించింది. ఎలాంటి శిక్షణలు, ఉపాధి కల్పించలేదు. అయితే తాజాగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరిగి అదే తరహా సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. అంతేకాకుండా స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా చేతి వృత్తుల వారికి శిక్షణ అందించి వారికి ఉపాధి కూడా కల్పించే దిశగా ట్రైయాంగిల్ సర్వీస్ ప్రొవైడర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో జిల్లాలోని నగర, మునిసిపాలిటీల పరిధిలోని నిరుద్యోగులకు, అలాగే చేతి వృత్తుల వారికి ఉపాధి కలగనుంది.

పనిలో నైపుణ్యత పెంపునకు శిక్షణలు

పథకంలో ఇదొక ప్రధాన ఉప విభాగం. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువత పేర్లు యాప్ ద్వారా నమోదు చేస్తారు. చదువుకొని ఖాళీగా ఉంటున్న వారు తమ పేర్లు ఈ కేంద్రంలో నమోదు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ పథకంలో పొదుపు సంఘాల్లో సభ్యులకు, వారి పిల్లలకు ప్రాధాన్యత కల్పిస్తారు. వారితోపాటు నగరంలో, మునిసిపాలిటీ పరిధిలోని నిరుద్యోగ యువతకు కంప్యూటర్ శిక్షణ, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, బ్యూటీషియన్, టైలరింగ్, సివిల్ వర్క్స్ సూపర్‌వైజర్స్‌గా వారు కోరుకున్న అంశాలలో శిక్షణ అందించి, ప్రావీణ్యత కల్పిస్తారు. శిక్షణ అనంతరం వదిలేయకుండా పనిలో రాణించేందుకు, జీవితంలో స్థిరపడేందుకు, వ్యక్తిగతంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన సహకారాన్ని అందించనున్నారు.


పేర్లు నమోదు చేసుకుంటున్న అభ్యర్థులు

అందించనున్న సేవలు

మెప్మా ఆధ్వర్యంలో అందించనున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం తొలుత దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఫేజ్ - 1లో హోమ్ ప్రొవైడర్స్ నమోదు కార్యక్రమాన్ని చేపడతారు. ఆ తర్వాత యాప్ ద్వారా నమోదు చేసుకున్న అభ్యర్థులకు ప్లంబింగ్ సేవలు, విద్యుత్ సేవలు, గృహోపకరణాలు, రిపేరింగ్ సేవలు, తదితర చేతి వృత్తులలో శిక్షణ అందిస్తారు. ఆ తర్వాత గుర్తింపు కార్డులు అందజేస్తారు. తదనంతరం పట్టణ ప్రాంతాల్లో ఈ సర్వీసులు అవసరమైన వారు యాప్ ద్వారా తమకు అవసరమైన సేవలను కోరితే సర్వీస్ ప్రొవైడర్లు తక్షణమే ఆయా సేవలను అందిస్తారు. మొత్తంగా కూటమి ప్రభుత్వం అటు ప్రజలకు నాణ్యమైన సేవలు, ఇటు చేతి వృత్తుల వారికి ఉపాధి అవకాశాల కల్పనకు ఏర్పాటు చేసిన ట్రైయాంగిల్ పథకం నిరుద్యోగ యువతకు వరంగా మారనుంది.



విశేష ఫలప్రదం ఉత్తరద్వార దర్శనం

- నేడు ముక్కోటి ఏకాదశి
- దర్శనమీయనున్న మహావిష్ణువు
- పలు దేవాలయాల్లో ఏర్పాట్లు

ఒంగోలు(కల్చరల్), జనవరి 9(ఆంధ్రజ్యోతి): ధనుర్మాసంలో మకర సంక్రమణానికి ముందు వచ్చే ఏకాదశిని 'ముక్కోటి ఏకాదశి'గా పిలుస్తారు. ఈ ముక్కోటి ఏకాదశి రోజున వైకుంఠ ద్వారాలు తెరుచుకుంటాయని, అందువలన దీన్ని వైకుంఠ ఏకాదశి అని కూడా అంటారు. వైకుంఠానికి ఉత్తరదిశలో ఉన్న ద్వారం తెరుచుకోగానే శ్రీ మహావిష్ణువును చూడటానికి ఈ రోజున మూడుకోట్లమంది దేవతలు ఎంతో ఆత్రుతతో అక్కడ వేచిఉంటారని, అందువలన దీన్ని ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారని పురాణగ్రంథాలు చెబుతున్నాయి. ఇక అనేకమంది ఈ రోజున 'ఏకాదశి వ్రతాన్ని' ఆచరిస్తారు. అంటే ఈ రోజంతా ఉపవాసం ఉండి, జాగరణ చేసి, హరినామ సంకీర్తన చేస్తారు. మరుసటి రోజైన ద్వాదశి రోజు ఉదయమే వ్రతాన్ని ముగించి భోజనం చేస్తారు.

ఇక ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి రోజు ఉదయాన్నే శ్రీ మహావిష్ణువును దర్శించుకోవటానికి అర్ధరాత్రినుంచే పలు వైష్ణవాలయాల ముందు బారులుతీరి, హరినామస్మరణ చేస్తూ భక్తులు వేచి ఉంటారు. ఇందుకోసం అర్ధరాత్రి సమయానికే స్నానాదులు ముగించుకుని వందలాది మంది భక్తులు దేవాలయాలకు రావటం ప్రతి సంవత్సరం మనకు కనిపిస్తుంటుంది. సంవత్సరమంతా మూసి ఉండే దేవాలయ ఉత్తర ద్వారాన్ని ఈ ఒక్కరోజు మాత్రమే తెరుస్తారు. ఈ ఉత్తరద్వారంలో సర్వాలంకరణభూషితుడైన స్వామి వారిని దర్శించుకోవటానికి భక్తులకు ఈ రోజు అవకాశం కల్పిస్తారు.

ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు

ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ముక్కోటి ఏకాదశి రోజున స్వామి వారిని దర్శించుకోవటానికి ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఇటు జిల్లాలోని పలు వైష్ణవాలయాలలో, ఒంగోలు నగరంలోని పలుదేవాలయాల్లో 'ఉత్తర ద్వారదర్శనానికి' తగిన ఏర్పాట్లను దేవాలయ పాలక మండలి, అధికారులు పూర్తిచేశారు.

జిల్లాలోని పలు వైష్ణవ దేవాలయాలతో పాటు, జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో ప్రధానంగా కేశవస్వామిపేటలోని శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానంలో స్వామి వారి ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లను ఏర్పాటుచేశామని కార్యనిర్వహణాధికారి ఆర్.శివశంకర్ తెలిపారు. ఇక మరొక ప్రధాన వైష్ణవాలయమైన శ్రీగిరి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలోను వైకుంఠవాసుని ఉత్తరద్వార దర్శనం కోసం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరి ఝాన్సీరాణి తెలిపారు. ఈ సంవత్సరం నూతనంగా ప్రవేశపెట్టిన శీఘ్రదర్శనానికి విశేష స్పందన లభించిందని ఆమె తెలిపారు. ప్రతి సంవత్సరం వందల సంఖ్యలో శ్రీగిరి దేవస్థానానికి ముక్కోటి ఏకాదశి రోజున భక్తులు వస్తున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి ఒక్కరు స్వామి వారిని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా దక్షిణం బజారు శ్రీ కోదండరామాలయం, గాంధీరోడ్డు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం, రామ్‌నగర్‌లోని శ్రీ సీతారామాలయం, గడియారం వారి వీధి శ్రీ అనంత కోదండరామస్వామి దేవస్థానం, పోలీస్ క్వార్టర్స్‌లోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఇలా వివిధ ప్రాంతాల్లోని వైష్ణవాలయాల్లో సైతం ఉత్తరద్వార దర్శనానికి ఏర్పాట్లు జరిగాయి.

ఇక కొత్తపట్నం బస్టాండు రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, కేశవస్వామిపేట విజయదుర్గా దేవస్థానం, సంతపేట, లాయర్‌పేటలోని సాయిబాబా మందిరం, సుందర నగర్ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం తదితర ఆలయాలలో సైతం ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.

భారత్ ఖోఖో జట్టు ఎంపిక కమిటీ సభ్యునిగా సీతారామిరెడ్డి


ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సీతారామిరెడ్డి

పంగులూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : భారత ఖోఖో జట్టు ఎంపిక కమిటీ సభ్యునిగా ఎం.సీతారామిరెడ్డి ఎంపికయ్యారు. ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సీతారామిరెడ్డిని భారత జట్టు ఎంపిక కమిటీ సభ్యునిగా నియమిస్తూ ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 13 నుంచి 19 వరకు దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ప్రపంచ ఖోఖో పోటీలలో పాల్గొనే భారత జట్టు ఎంపికలో స్థానం కల్పించడంపై ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సుదాసు విట్టల్, జనరల్ సెక్రటరీ త్యాగికి సీతారామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

పంగులూరు మాగుంట సుబ్బరామిరెడ్డి అండ్ బీఏఎస్ఎం జూనియర్ కళాశాలలో మూడు దశాబ్దాలకు పైగా పీడీగా పని చేస్తూ ఖోఖో క్రీడలో ఎంతో మంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను సీతారామిరెడ్డి తీర్చిదిద్దారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలను ఆయన విజయవంతంగా నిర్వహించారు. జాతీయ స్థాయి టీమ్‌కు ఎంపిక కావడానికి సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ గరటయ్య, మాగుంట ట్రస్ట్ చైర్మన్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, శాప్ చైర్మన్ రవినాయుడు, చీఫ్ ప్యాట్రన్, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి సీతారామిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.


ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఇస్తిమా ప్రార్థనలు ప్రారంభం

- ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుంచి భారీగా హాజరైన ముస్లింలు
- 11వ తేదీ వరకు జరుగనున్న సభలు
- నేడు ప్రముఖ మతపెద్దల ప్రసంగాలు

ఒంగోలు(కల్చరల్), జనవరి 9(ఆంధ్రజ్యోతి):ముస్లింల జీవన విధానం ఏవిధంగా ఉండాలి, అల్లాహ్ బోధనల సారాంశం తదితర వాటి గురించి వివరించే నిజాముద్దీన్ హజరత్ తబ్లిక్ ఇస్తిమా ప్రార్థనలు స్థానిక ఉత్తరబైపాస్‌లోని ఐటీఐ కళాశాల ప్రాంగణంలో గురువారం ఘనంగా ఆరంభమైనాయి. సహజంగా రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఇస్తిమా మహాసభలు చివరిసారిగా 2019లో జరిగాయి. అనంతరం 5 సంవత్సరాల తర్వాత జరుగుతున్న నేపథ్యంలో ముస్లింలు భారీసంఖ్యలో పాల్గొంటున్నారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుంచి తొలిరోజైన గురువారం దాదాపు 10 వేల మంది హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం సాయంత్రం 4 గంటల నుంచి ప్రారంభమైన ప్రార్థన కూటమి సభలో జిల్లాకు చెందిన మత పెద్దలు నసీర్ మౌలానా, మొహిబుల్లా మౌలానాలు ముస్లింల జీవన విధానం ఎలా ఉండాలి, మంచి మార్గంలో పయనించే వారికి అల్లాహ్ కృప ఏవిధంగా లభిస్తుంది అనేది వివరించారు. నిజాముద్దీన్ తబ్లిక్ ఇస్తిమా కమిటీ నిర్వాహకులు షేక్ జిలాని, షేక్ ముక్తియార్, సయ్యద్ హమీద్, షేక్ కఫిల్ బాషా, సయ్యద్ జమీల్‌లు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆకట్టుకున్న వస్తు ప్రదర్శనలు

తబ్లిక్ ఇస్తిమా ప్రార్థనలు జరిగే ఐటీఐ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వస్తు ప్రదర్శన దుకాణాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ దుకాణాలలో ముస్లిం సంప్రదాయ దుస్తులు, అత్తరు, సెంటు వగైరాలు, ప్రత్యేక వంటకాలు, ఇరానీ చాయ్ వంటివి ఏర్పాటుచేశారు.

రసవత్తరంగా సంక్రాంతి కప్ క్రికెట్ పోటీలు


నెక్స్‌జన్ హైదరాబాద్, మస్తాన్ లెవన్ మార్టూరు మధ్య జరుగుతున్న క్రికెట్ పోటీ

గెలుపొందిన ఎంఆర్‌సీసీ చెన్నై, మస్తాన్ లెవెన్ మార్టూరు జట్లు

మేదరమెట్ల, జనవరి 8 (ఆంధ్రజ్యోతి) : రావినూతలలోని రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ భ్రమర సంక్రాంతి కప్ - 2025 క్రికెట్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. గురువారం ఉదయం జరిగిన పోటీలలో నెక్స్‌జన్ సీఏ హైదరాబాద్, మస్తాన్ లెవెన్ మార్టూరు జట్ల మధ్య పోటీ జరిగింది. మస్తాన్ లెవెన్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన నెక్స్‌జన్ సీఏ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 133 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మస్తాన్ లెవెన్ జట్టు 13.1 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 137 పరుగులు సాధించి హైదరాబాద్ జట్టుపై విజయం సాధించింది. ఈ జట్టులోని వెంకటేష్ 34 బంతులలో 6 ఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 64 పరుగులు సాధించాడు. నెక్స్‌జన్ సీఏపై మస్తాన్ లెవెన్ మార్టూరు జట్టు 8వికెట్ల తేడాతో విజయం సాధించింది.

సాయంత్రం జరిగిన పోటీలలో ఎంఆర్‌సీసీ లెవెన్ చెన్నై జట్టు, ఎస్‌సీఆర్ హైదరాబాద్ జట్ల మధ్య పోటీ జరిగింది. ఎంఆర్‌సీసీ చెన్నై జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 168 పరుగులు సాధించింది. ఈ జట్టులోని సంజీవి 25 బంతులలో 5 ఫోర్లు, ఒక సిక్స్‌తో 37 పరుగులు సాధించాడు. మరో బ్యాట్స్‌మన్ ఈశ్వర్ 21 బంతులలో 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో 30 పరుగులు సాధించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎస్‌సీఆర్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 149 పరుగులు మాత్రమే సాధించింది. ఎస్‌సీఆర్ హైదరాబాద్ జట్టుపై ఎంఆర్‌సీసీ చెన్నై జట్టు 19 పరుగులతో విజయం సాధించారు. ఈ పోటీలకు ఎంపైర్‌లుగా శ్రీనివాస్, రాజా స్కోరర్‌గా సాయిరాజ్ వ్యవహరించారు.

నేటి పోటీల వివరాలు

సంక్రాంతి కప్-2025 క్రికెట్ పోటీలలో మూడవ రోజు శుక్రవారం ఉదయం జీడీసీఏ లెవెన్ గుంటూరు, మస్తాన్ లెవెన్ మార్టూరు జట్ల మధ్య పోటీ జరుగుతుంది. సాయంత్రం ఎంఆర్‌సీసీ లెవెన్ చెన్నై, ఎంఐఎస్ రాఖీ లెవెన్ చెన్నై జట్ల మధ్య పోటీ జరుగుతుందని ఆర్ఎస్‌సీఏ అధ్యక్ష, కార్యదర్శులు కారుసాల నాగేశ్వరరావు (బాబు), మోపర్తి శేషారావు తెలిపారు.


ఢిల్లీ పబ్లిక్‌స్కూల్‌లో చిన్నారులకు బోగిపళ్లు పోసిన టీచర్లు


సత్యసాయి విద్యాకేంద్రంలో ముగ్గులు వేసిన విద్యార్థినులు


అపెక్స్ పాఠశాలలో గాలిపటాలను ప్రదర్శిస్తున్న చిన్నారులు

ఉత్సాహంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

స్కూళ్లలో ఘనంగా నిర్వహణ

సంప్రదాయ దుస్తుల్లో అలరించిన విద్యార్థులు


సోమరాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంబరాలు

ఒంగోలు(కల్చరల్), జనవరి 9(ఆంధ్రజ్యోతి): ముందస్తు సంక్రాంతి సంబరాలను గురువారం ఒంగోలులోని పలు విద్యాకేంద్రాలలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు.

- స్థానిక శర్మా కళాశాలలో ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఇంగ్లీష్ లెక్చరల్ గాయత్రి, సిబ్బంది పాల్గొన్నారు.

- స్థానిక సీతారాంపురం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాల్లో సిబ్బంది భోగిమంటలు వేసి చిన్నారులకు బోగిపళ్లను పోశారు. ప్రిన్సిపాల్ బెజవాడ దుర్గాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

- మంగమూరు రోడ్డులో ఉన్న సత్యసాయి సమగ్ర విద్యాకేంద్రంలో సైతం ముందస్తు సంక్రాంతి వేడుకలు జరిగాయి. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ఉత్సాహంగా ప్రదర్శించారు. కరస్పాండెంట్ పూసపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రెసిడెంట్ సిద్ధ సాయిబాబా, కుర్ర భాస్కరరావు, శివకుమార్, పూసపాట సంధ్యారాణి, వడ్డేవేలు సంధ్యారాణి, ప్రిన్సిపాల్ అరుణ పాల్గొన్నారు.

- స్థానిక కర్నూల్‌రోడ్డులోని పోలార్ స్టార్స్ ప్లేస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులకు పాఠశాల కరస్పాండెంట్ సంక్రాతి విశిష్టతను వివరించారు.

- సుజాతనగర్‌లోని అపెక్స్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో రంగవల్లులను తీర్చిదిద్ది గాలిపటాలను ప్రదర్శించారు. కరస్పాండెంట్ కె.శివకోటిరెడ్డి పాల్గొన్నారు.

- గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూలులో నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాల్లో నగర మేయర్ గంగాడ సుజాత ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

- ఒంగోలు విద్య: స్థానిక భాగ్యనగర్‌లోని గౌతమ్ మోడల్ స్కూలులో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో రంగవల్లులు అందంగా తీర్చిదిద్దారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో అలరించారు. బోగిమంటలు వేశారు. కరస్పాండెంట్ పద్మజ, మహిళా టీచర్లు చిన్నారులకు బోగిపళ్ళు పోశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సోమరాజుపల్లిలో..

సింగరాయకొండ: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ముందస్తు సంక్రాతి సంబరాలకు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. పలు పాఠశాలల్లో భోగి మంటలు వేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పతాంగులు ఎగురువేశారు. పాతసింగరాయకొండ పంచాయతీ పరిధిలోని బాలిరెడ్డినగర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సంబరాల్లో ఎంఈవో ఆవుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

మద్దిపాడులో..

మద్దిపాడు: స్థానిక నారాయణ హైస్కూల్‌లో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ బెజవాడ సురేష్ ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు, భోగిమంటలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో రంగవల్లులను అందంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అటు మల్లవరం ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం రాధారాణి, ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించగా, చిన్నారులు సంప్రదాయ వేషధారణల్లో అలరించారు.


నారాయణ స్కూలులో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

నేడు గోకులం షెడ్ల ప్రారంభం

మద్దిపాడు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మద్దిపాడు గ్రామంలో శుక్రవారం గోకులం షెడ్లను మంత్రి డాక్టర్ స్వామి ప్రారంభిస్తారని ఎంపీడీవో వి.జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మల్లవరంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో విశ్రాంత భవనాన్ని సైతం మంత్రి స్వామి, ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్‌లు ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

● ఎస్‌ఈ వెంకటేశ్వర్లు

ఒంగోలు క్రైం, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరిస్తామని ఎస్‌ఈ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం ఒంగోలులోని విద్యుత్‌భవన్‌లో హెచ్‌టీ వినియోగదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రూఅప్ చార్జీలు, ఎఫ్‌పీసీసీఏ ఇతర చార్జీలు తొలగించి వినియోగదారులకు భారం తగ్గించాలని పలువురు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా హెచ్‌టీ వినియోగదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ఆయా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని ఎస్‌ఈ తెలిపారు.

నేడు ఎంపీ మాగుంట రాక

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి శుక్ర, శనివారాల్లో ఒంగోలులో జరిగే పలు కార్యక్రమాలకు హాజరుకానున్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక రామనగర్‌లోని తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. అనంతరం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. శనివారం ఉదయం పది గంటలకు స్థానిక ఐటీఐ కాలేజీ ప్రాంగణంలో జరుగుతున్న ప్రకాశం, నెల్లూరు జిల్లాల ముస్లింల ఇస్తిమా కార్యక్రమానికి హాజరవుతారు.

జిల్లా ప్రజలకు ముక్కోటి శుభాకాంక్షలు

జిల్లా ప్రజలకు ఎంపీ మాగుంట ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

కారకులపై చర్యలు తీసుకోవాలి

● వైసీపీ ఒంగోలు ఇన్‌చార్జి రవిబాబు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి పాదల చెంత ఆరుగురు భక్తుల మృతికి గల కారకులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైసీపీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అందుకు బాధ్యత వహిస్తూ టీటీడీ ఛైర్మన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పేస్ కళాశాల విద్యార్థి ప్రతిభ


అజీష్‌వలిని అభినందిస్తున్న అధ్యాపకులు

ఒంగోలు విద్య, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం ఆర్కే బీచ్ ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి బీచ్ హ్యాండ్‌బాల్ పోటీల్లో ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి వి.అజీష్‌వలి తృతీయ స్థానంలో నిలిచారు. దీంతో ఆయన జాతీయ బీచ్‌హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక కళాశాలలో కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ క్రీడాకారుడు అజీష్‌వలి అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా జిల్లాకు కళాశాలకు మంచిపేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవీకే.మూర్తి, డీన్ సీవీ.సుబ్బారావు, ఆర్.వీరాంజనేయులు, రూప అక్కేష్, సీఎస్‌ఈ విభాగాధిపతి ఎస్.గిరిబాబు, ఫిజికల్ డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కెల్లంపల్లిలో బ్యారన్ దగ్ధం

మర్రిపూడి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కెల్లంపల్లిలో గురువారం పొగాకు బ్యారన్ ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఆకు క్యూరింగ్ చేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మోతుకూరి శ్రీను, భైరపునేని ధనమ్మలకు చెందిన పొగాకు బ్యారన్ కాలిపోవడంతో 1300 పొగాకు అల్లుడు కర్ర, టైర్లు కాలిపోయాయి. రూ.3 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందితో గ్రామానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

రైతుల బజారులో ముగ్గుల పోటీలు


ముగ్గులు వేస్తున్న మహిళలు

కొండపి, జనవరి9 (ఆంధ్రజ్యోతి): కొండపిలోని కామేపల్లి రోడ్డులోని పడమర కమ్మపాలెం రైతుల బజారులో సంక్రాంతి సందర్భంగా గ్రోమోర్ కంపెనీ ప్రతినిధులు మహిళలకు ముగ్గుల పోటీలు గురువారం సాయంత్రం జరిగాయి. ముగ్గుల పోటీల్లో విజేతలకు, పాల్గొన్న వారికి గ్రోమోర్ కంపెనీ ప్రతినిధులు జశ్వంత్‌రెడ్డి, హరనాథ్‌రెడ్డి, ఎ.రమేష్ బహుమతులు అందజేశారు.

12నుంచి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

సంతనూతలపాడు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు జడ్పీ హైస్కూల్లోని ఇండోర్‌స్టేడియంలో ఈనెల 12వ తేదీ నుంచి మండలస్థాయి డబుల్ షటిల్ బాడ్మింటన్ పోటీలు ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులు ఎంట్రీ ఫీజు కింద రూ.300 చెల్లించాలన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.7,116, ద్వితీయ బహుమతి రూ.5,116, తృతీయ బహుమతి రూ.3,116 ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు 8885533149, 8142223589 సెల్ నంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ


విద్యార్థులకు దుస్తులను అందజేసిన దాతలు

సంతనూతలపాడు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని మిట్టమీదపాలెం ప్రాథమిక పాఠశాలలో గురువారం రిటైర్డ్ డిప్యూటీ డీఈవో అనితారోజ్, ఆమె భర్త మురళీమోహన్‌రావు చేతులమీదుగా విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థులు ఇష్టపడి చదువుకుంటే ఉన్నతస్థానాలకు చేరుకుంటారని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకారెడ్డి, హెచ్‌ఎం నరసింహారావు, ఎస్‌ఎంసీ ఛైర్మన్ ఎ.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం


బహుమతులను అందించిన నాయకులు

ఒంగోలు(రూరల్), జనవరి9(ఆంధ్రజ్యోతి): ఒంగోలు మండం కరవదిలో అఖిల భారత యువజన సమాఖ్య వారిచే గురువారం విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు డిక్షనరీలు, అట్లాస్‌లను బహూకరించారు. కార్యక్రమంలో సీపీఐ నేత పోలవరపు సీతారామయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.హనుమారెడ్డి, గద్దల రవి తదితరులు పాల్గొన్నారు.

మల్లవరంలో ముక్కోటికి ఏర్పాట్లు పూర్తి

మద్దిపాడు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మల్లవరంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం ముక్కోటి సందర్భంగా భక్తులకు తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ ముక్కోటి పూజల్లో పాల్గొననున్నారని పేర్కొన్నారు.

తూర్పు నాయుడుపాలెంలో క్రీడా పోటీలు

టంగుటూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): తూర్పునాయుడుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు హెచ్‌ఎం సుధారాణి బహుమతులను ప్రదానం చేశారు.

కొండపిలో టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలు ప్రారంభం

● ప్రారంభించిన మారిటైం బోర్డు చైర్మన్ సత్య


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న చైర్మన్ దామచర్ల సత్య, నాయకులు

కొండపి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 28వ వర్ధంతి సందర్భంగా కొండపి నియోజకవర్గస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య కొండపిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో గురువారం ప్రారంభించారు. సత్య మాట్లాడుతూ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. అందులో భాగంగా కొండపిలో మూడు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తిస్తే క్రీడా మైదానం నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. స్థానిక నాయకులు స్థల పరిశీలన చేయాలని ఆయన సూచించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్న కొండపి యూత్ నాయకుడు నేతి రవి కుమార్‌ను సత్య అభినందించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, బత్తుల నారాయణస్వామి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, చాగంరెడ్డి నరసారెడ్డి పాల్గొన్నారు.

తొలిరోజు విజేతలు

కొండపిలో జరుగుతున్న టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో తొలిరోజు గురువారం రెండు మ్యాచ్‌లు జరిగాయి. కేసీసీ కారుమంచి, పెదకండ్లగుంటకు తొలి మ్యాచ్ జరగ్గా కేసీసీ కారుమంచి టీం విజయం సాధించింది. రెండో మ్యాచ్ నేతివారిపాలెం జట్టు, దాసరెడ్డిపాలెం-2 జట్టు తలపడగా దాసరెడ్డిపాలెం-2 గెలిచింది.

ఘనంగా సాయిబాబా సెంట్రల్ స్కూలు వార్షికోత్సవం

● హాజరైన పలువురు ప్రముఖులు


కలెక్టర్ అన్సారియాకు జ్ఞాపికను అందిస్తున్న నిర్వాహకులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని సాయిబాబా సెంట్రల్ స్కూలు వార్షికోత్సవాలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠశాల ప్రాంగణంలో వ్యవస్థాపకులు సాయినాధుని శరత్‌బాబుజీ సతీమణి అనసూయమ్మ జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నైనాల జయసూర్య, రిటైర్డ్ హైకోర్టు జడ్జి గంగారావు, కలెక్టర్ తమీమ్ అన్సారియా, సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ ఎండీ డాక్టర్ మనజీర్‌జిలానీ సమూన్, డాక్టర్ బి.శ్రీనివాసరెడ్డి, మేజర్ సురేష్‌బాబు, యువాన్ వియర్ హాజరయ్యారు. అతిథులకు ప్రిన్సిపాల్ మహేష్, శశిలక్ష్మి స్వాగతం పలికారు. పాఠశాల సలహాదారు, మాజీ కరస్పాండెంట్ సురేష్‌బాబు విద్యార్థులు సాధించిన విజయాల వార్షిక నివేదికను సమర్పించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ సాయినాధుని శృతి, కరస్పాండెంట్ జీవీ.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత రుణాలు : కమిషనర్


కార్మికులతో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : పారిశుధ్య కార్మికులకు బ్యాంకుల ద్వారా వ్యక్తిగత రుణాలు మంజూరుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం నగరంలోని పారిశుధ్య కార్మికుల మస్టర్ పాయింట్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నగర సుందరీకరణకు, పారిశుధ్యం మెరుగుకు తీసుకోవాల్సిన చర్యలపై కమిషనర్ పలు సూచనలు చేశారు. అలాగే సకాలంలో జీతాలు అందుతున్నయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్మికుల కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగు కోసం బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. అలాగే రూ.500 పోస్టల్ అకౌంట్ ప్రమాద బీమా పొందాలని తెలిపారు. తద్వారా భవిష్యత్‌కు భరోసా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ బాబ్జి పాల్గొన్నారు.

టెన్త్‌లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి : డీఈవో

కొత్తపట్నం, జనవరి 9(ఆంధ్రజ్యోతి): పదో తరగతిలో పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని, ఆ దిశగా వారిని సన్నద్ధం చేయాలని డీఈవో కిరణ్‌కుమార్ ఆదేశించారు. గురువారం ఈతముక్కల జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా డీఈవో ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో వచ్చిన ఉత్తీర్ణతను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులకు రోజూ తప్పనిసరిగా స్టడీఅవర్లు నిర్వహించాలని కోరారు. తక్కువ స్థాయిలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. పాఠశాలలో తరగతి గదులు పరిశీలించారు. పాఠశాల నిర్వహణ తీరుపై డీఈవో సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చెంచుపున్నయ్య పాల్గొన్నారు.


అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో స్వయం సహాయక సంఘాల గ్రూపుల్లో నిరక్షరాస్యులైన మహిళలను ఉల్లాస్ ద్వారా ఆర్థిక, క్రియాత్మక అక్షరాస్యతను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు పి.వెంకటేశ్వరరావు ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో గురువారం వయోజన విద్యలో పనిచేసే అధికారులు, సిబ్బందితో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉల్లాస్ కార్యక్రమం ఆన్‌లైన్ విధానంలో డిజిటల్, క్రియాత్మ అక్షరాస్యతను నేర్పాలన్నారు. తద్వారా సైబర్ మోసాలకు గురికాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. డీఆర్‌డీఏ పీడీ రవికుమార్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే రుణాలు ఇవ్వడం మాత్రమే కాదని, అందరికీ విద్య కల్పించడమే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఫంక్షనల్, ఫైనాన్షియల్, డిజిటల్ లిటరి కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాయన్నారు. డీఈవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మహిళలకు విద్యను అందించేందుకు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాయిబాబాకు పుష్పార్చన

సంతనూతలపాడు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): పేర్నమిట్టలోని సాయిబాబా మందిరంలో గురువారం లక్షగులాబీల పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, రాఘవరావు, జానకిరామయ్య ఆధ్వర్యంలో బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు పేర్నమిట్ట హరిప్రసాదరావు, రావూరి వాసుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భక్తులకు పాల్గొన్నారు.


బాబాకు పుష్పార్చన చేస్తున్న అర్చకులు





అవీ..ఇవీ

12న యువజన దినోత్సవం

గిద్దలూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రామకృష్ణ ధ్యానమందిరంలో ఈ నెల 12న ఆదివారం వివేకానంద జయంతి సందర్భంగా 162వ యువజన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు రామకృష్ణ భక్త బృందం కార్యదర్శి హనుమంతరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ధ్యానమందిరంలో ప్రత్యేక పూజలు, వివేకానంద జీవితానికి సంబంధించిన ప్రసంగాలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేస్తామన్నారు. అభయాంజనేయ దేవస్థానం నుంచి ధ్యానమందిరం వరకు విద్యార్థులు, భక్తులు, పెద్దలతో ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

విద్యాజ్యోతి ప్రోత్సాహకాలు అందజేత

త్రిపురాంతకం, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : త్రిపురాంతకంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 7, 8, 9 తరగతులలో ప్రతిభ చూపిన పేద విద్యార్థినులకు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో విద్యాజ్యోతి పథకం ద్వారా ప్రోత్సాహకాలు గురువారం అందజేశారు. జి.రాజేశ్వరి, జి.ఆల్ఫాలిఖి, ఎం.మహాలక్ష్మీలకు పోత్సాహకంగా ఉండేందుకుగానూ ఒకొక్కరికి రూ.5 వేల చొప్పున నగదును బ్యాంకు మేనేజరు జి.త్రినాథరావు, అకౌంటెంట్ ఈశ్వరరెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.శ్రీనివాసరావు, సిబ్బంది, పాల్గొన్నారు.

తొక్కిసలాట బాధాకరం

గిద్దలూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో ఉత్తమ ద్వారదర్శనం కోసం టోకన్లు పొందే సమయంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతిచెందడం, పలువురు గాయపడడం బాధాకరమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బీవీ.రామాంజనేయులు, పట్టణశాఖ అధ్యక్షులు ఎ.ఉదయ్‌శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, టీటీడీ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు.

కళాశాల ఏర్పాటుకు స్థల పరిశీలన


మార్కెట్‌యార్డు స్థలాన్ని పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ త్రివినాగ్

పెద్దదోర్నాల, జనవరి 9(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాన్ని సబ్‌కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ గురువారం గుర్తించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్టు యార్డులో కళాశాలకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు కిన్నెర శాంతి, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఏడీ ఉపేంద్ర కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సావిత్రి, వీఆర్వో ఏడుకొండలు టీడీపీ నాయకులు కే.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో స్వల్ప అగ్నిప్రమాదం


పాఠశాలలో కాలిన పుస్తకాలు

మార్కాపురం రూరల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెద్దనాగులవరం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో గురువారం సాయంత్రం స్వల్ప అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, పాఠశాలలోని రెండవ అంతస్థులోని చెక్క బీరువాకు మంటలు అంటుకున్నాయి. దీంతో పాఠశాలలోని చెక్క బీరువాలో ఉన్న పుస్తకాలు మంటలకు తగలబడిపోయాయి. రోడ్డుపై అటుగా వెళుతున్న గ్రామస్థులు గమనించి వెంటనే మంటలను అదుపు చేశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాలుని వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఈ అగ్ని ప్రమాదం పాఠశాల సమయం అయిపోయిన తర్వాత తాళాలు మూసివేసిన తర్వాత చోటుచేసుకున్నట్లు తెలిపారు. పాఠశాలలో ఆకతాయి పిల్లలు చెత్తలో నిప్పు వేయడం వలన ఈ ప్రమాదం చోటు చేసుకొని ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశాన్ని రూరల్ పోలీసులు పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి


ధ్రువపత్రాలతో విద్యార్థులు

గిద్దలూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివితే అత్యున్నత స్థానానికి వెళ్ళవచ్చని పలువురు వక్తలు విద్యార్థులకు సూచించారు. హెచ్ఎఫ్ఐ, యూటీఎఫ్‌ల ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రజ్ఞ వికాస పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనపరచిన వారికి పతకాలు ప్రశంసపత్రాలను అందచేశారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులకు స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. చదువు పరీక్షల కోసం మాత్రమే కాదు జ్ఞానం పెంచుకు నేందుకు ఉపయోగించుకోవాలని పలువురు సూచించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ కార్యదర్శి ఈ.వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి అరుణ్, సీఐటీయూ నాయకులు ఆవులయ్య పాల్గొని ప్రసంగించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సి.హెచ్.వినోద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

ఆదర్శనీయురాలు ఫాతిమా


ఫాతిమా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 9 ఆంధ్రజ్యోతి: ఆదర్శనీయ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ అని ఎంఈవో రామ్‌దాస్ నాయక్ అన్నారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో అభ్యుదయ భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయిని ఫాతిమా షేక్ 194వ జయంతి ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాతిమా చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు వొద్దుల వీరారెడ్డి ఉర్దూ ఉపాధ్యాయుడు సయ్యద్ సమీవుల్లా పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ముక్కోటికి ఆలయాలు సిద్ధం

- ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు
- తెల్లవారుజాము నుంచే బారులు తీరనున్న భక్తులు

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని మార్కాపురం పట్టణంలోని వైష్ణవ ఆలయాలను సిద్ధం చేశారు. స్థానిక శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం తెల్లవారుజామున 4గంటల నుంచి శ్రీమహావిష్ణువు శ్రీదేవి, భూదేవి సమేతంగా శేషపాన్పుపై ఉత్తర ద్వార దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో గొలమారి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తి చేశారు. పట్టణంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం, శివాజీనగర్‌లోని ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఉత్తరద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.

గిద్దలూరు : వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తెల్లవారుజామున 4 గంటల నుంచే వివిధ ఆలయాలకు భక్తులు పోటెత్తనున్నారు. దీంతో పలు దేవాలయాల్లో తగు ఏర్పాట్లను చేస్తున్నారు. పట్టణం లోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో తెల్లవారు జామున 4గంటల నుంచి ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారిని ఉత్తర ద్వారం నుంచి దర్శించుకునేందు కు వీలుగా ఏర్పాట్లు చేసినట్లు దేవస్థాన అధ్యక్షులు వాడకట్టు రంగసత్యనారాయణ తెలిపారు.


మిల్లంపల్లి వేణుగోపాల స్వామి దేవాలయం

షరాఫ్ బజారుని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో కళాశాల రోడ్డులోని షిర్డిసాయిబాబా మందిరం, వరసిద్ధి వినాయకస్వామి దేవాలయం, అభయాంజనేయస్వామి దేవాలయం, రాచర్ల రోడ్డులోని వేంకటేశ్వరస్వామి దేవాలయం, పలు ఆలయాలలో స్వామి వారిని ఉత్తర ద్వారం నుంచి దర్శించుకునేందుకు వీలుగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

కంభం : కంభం వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 3.40 గంటల నుండి ఉత్తర ద్వారదర్శనం నుంచి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రధాన అర్చకులు ఆంజనేయ శర్మ తెలిపారు. భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలన్నారు.

ఎర్రగొండపాలెం రూరల్ : ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శుక్రవారం ఎర్రగొండ పాలెంలోని దేవాలయాలు ముస్తాబవుతున్నాయి. స్థానిక మిల్లంపల్లి వేణగోపాలస్వామి దేవాలయం, శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏకాదశికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసేందుకు భక్తులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం నుంచి ఆలయాల్లో పూజలు ఉంటాయన్నారు.


విద్యుత్ దీపాలంకరణలో చెన్నకేశవస్వామి ఆలయ ఉత్తర ద్వారం

మెడికల్ కళాశాలను ప్రభుత్వమే పూర్తిచేయాలి

పరిరక్షణ కమిటీ సభ్యుల డిమాండ్

మార్కాపురం రూరల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి). మెడికల్ కళాశాలను యథావిధిగా ప్రభుత్వమే నిర్వహించాలని మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రాయవరం గ్రామపరిధిలో జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న మెడికల్ కళాశాలను పరిరక్షణ కమిటీ సభ్యులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాల నిర్మాణాన్ని ప్రభుత్వమే పూర్తి చేసి వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రయివేటు ప్రభుత్వ పార్టనర్‌షిప్ పేరుతో మెడికల్ కాలేజి నిర్మాణ పనులను అర్ధంతరంగా నిలిపివేయడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్యులు, సిబ్బంది బదిలీల ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. కూటమి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో పశ్చిమ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు దూరమవుతున్నాయని అన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరుచేసి పూర్తి చేయించాలని కోరారు. ప్రయివేటీకరణ పేరుతో పేదలకు అందాల్సిన వైద్యం అందకుండా చేస్తే ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ కన్వీనర్, సీపీఐ ఏరియా కార్యదర్శి అందె నాసరయ్య, కొ కన్వీనర్ సీపీఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫి, ఎంపీజే అధ్యక్షులు ఎస్‌జే. అబ్దుల్‌రజాక్, సీపీఎం జిల్లా కార్యదర్శి డి సోమయ్య, ఆప్ పార్టీ జిల్లా అధ్యక్షులు వి సుదర్శన్, సీపీఎం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


మెడికల్ కళాశాల భవనం వద్ద మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

మంత్రి కార్యక్రమం విజయవంతానికి ఏర్పాట్లు

- మొట్ల మల్లికార్జునపురం గూడెంలో ఏర్పాట్లు పరిశీలించిన ఎరిక్షన్‌బాబు
- అక్కడి శివాలయంలో విశేష పూజలు

పెద్దదోర్నాల, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): మండలంలో చెంచు గిరిజనులతో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాటామంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు పిలుపునిచ్చారు. ఇటీవల జన్‌మన్ పథకంలో భాగంగా కొన్ని గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసిన క్రమంలో ఆ శాఖ రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించి గిరిజనులతో మాటామంతి నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గురువారం ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలోని చర్లపల్లి పంచాయతీ పరిధిలోని మొట్ల మల్లికార్జునపురం గూడెంలో మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందే మొదలు రాష్ట్రాభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేస్తోందన్నారు. ఈ కోవలోనే అత్యంత వెనుకబడిన గిరిజ నాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో వెలుగులు నింపేందుకు మండ లంలో 13 గూడేల్లో విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేశారన్నారు. ఆ పనులను పరిశీ లించి ఇంకా గిరిజనుల సమస్యలను మంత్రి తెలుసుకుం టారన్నారు. ఆ నివేదికలను ప్రభు త్వానికి అందజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు మంత్రి రానున్నట్లు తెలిపారు. అనంతరం శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దోర్నాలలోని గోకులంను పరిశీలించారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డీఈ నాగేశ్వరరావు, ఏఈ బాలూనాయక్, ఎంపీడీవో నాసర్‌రెడ్డి, ఏపీవో వినయ్, టీడీపీ నాయ కులు బట్టు సుధాకర్‌రెడ్డి, షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, చంటి, షేక్ సమ్మద్‌బాషా, బట్టు రమణారెడ్డి, మంజూర్ భాష తదితరులు పాల్గొన్నారు.


శివాలయంలో పూజలు చేస్తున్న ఎరిక్షన్‌బాబు

టిప్పర్ ఢీకొని విద్యార్థిని మృతి

- వెనుక నుంచి స్కూటీని ఢీకొట్టడంతో ఘటన
- హత్యకోణంలోనూ పోలీసుల విచారణ

మార్కాపురం రూరల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ముందు వెళుతున్న స్కూటీని టిప్పర్ లారీ వెనుక నుండి ఢీ కొని విద్యార్థిని ఏడుమళ్ల రాధ (16) మృతిచెందగా స్కూటీ నడుపుతున్న మరో మహిళ ఈర్లపాటి సుబ్బులక్ష్మమ్మకు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని జమ్మనపల్లి గ్రామ సమీపంలో అట్టల ఫ్యాక్టరీ వద్ద రోడ్డుపై గురువారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో చోటుచేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మార్కాపురం పట్టణంలోని కోనేటివీధిలో నివాసం ఉంటున్న ఈర్లపాటి సుబ్బులక్ష్మమ్మ తన అక్క మనువరాలు ఏడుమళ్ల రాధతో కలిసి తన స్వగ్రామం మార్కాపురం మండలం కొత్తపల్లి గ్రామానికి గురువారం సాయంత్రం స్కూటీపై వెళ్లింది. తిరిగి వీరు రాత్రి మార్కాపురం వస్తున్నారు. మార్గమధ్యలో మార్కాపురం జమ్మనపల్లి రోడ్డులోని అట్టల ఫ్యాక్టరీ వద్ద వెనుక వైపు వస్తున్న టిప్పర్ లారీ వీరి స్కూటీని ఢీకొట్టింది. దీంతో స్కూటీ వెనుక కూర్చున్న రాధ ఘటనా స్థలం వద్దే మృతి చెందింది. స్కూటీ నడుపుతున్న సుబ్బులక్ష్మమ్మకు కాలికి, చేతులకు తీవ్రగాయాలయ్యాయి. మృతురాలు ఏడుమళ్ల రాధ మండలంలోని రాయవరం గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. సంక్రాంతి సెలవులు కావడంతో వారి అమ్మమ్మవారి ఇళ్లు మార్కాపురం పట్టణానికి వచ్చింది. పండుగ సెలవులకు వచ్చిన మనవరాలు ప్రమాదంలో అకాలమరణం చెందడంతో అమ్మమ్మ రామలక్ష్మమ్మ, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతురాలు రాధ స్వగ్రామం రాచర్ల మండలంలోని మోడంవారిపల్లి గ్రామం. కాగా తల్లి మృతి చెందడంతో అమ్మమ్మ రామలక్షమ్మ వద్దే చిన్నప్పటి నుంచి ఉంటోంది.

హత్యకోణంలో పోలీసుల విచారణ

స్కూటీని వెనుక నుంచి టిప్పర్ లారీ ఢీకొట్టడంతో కుట్రకోణంలోనూ, పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిసింది. స్కూటీ నడుపుతున్న సుబ్బులక్ష్మమ్మకు సమీప బంధువుకు చెందిన టిప్పర్ కావడంతో ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. వీరి రెండు కుటుంబాలకు గతంలో మనస్పర్థలున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఘటన జరగడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టిప్పర్ నడిపిన వ్యక్తి పరారీలో ఉండగా, ఎవరు నడిపారన్నది స్పష్టత రావాల్సి ఉంది. ప్రమాదం జరిగిన స్థలాన్ని డీఎస్పీ నాగరాజు, సీఐ సుబ్బారావు, రూరల్ ఎస్ఐ అంకమ్మరావులు పరిశీలించారు.


ఘటన స్థలంలో మృతిచెందిన రాధ

ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం.. రాగితీగ చోరీ


దుండగులు పగలగొట్టిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

తర్లుపాడు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కారుమానుపల్లి, ఉమారెడ్డిపల్లెలో పొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను ధ్వంసం చేసి అందులో ఉన్న రాగితీగను దుండగులు చోరీ చేశారు. ఈ దుశ్చర్యతో ప్రస్తుతం మిరప పంటలు నీరు లేక ఎండిపోయే ప్రమాదం ఉంది. ఉమారెడ్డిపల్లెలో గ్రామానికి నీరు సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్లను కూడా ధ్వంసం చేయడంతో నీటి కష్టాలు మొదలయ్యాయి. దుండగులు ధ్వంసం చేసిన ట్రాన్స్‌ఫార్మర్లను చూసి ఏఈ హనుమాన్‌నాయక్‌కు రైతులు పిర్యాదు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏఈ పరిశీలించి తర్లుపాడు ఎస్ఐ బ్రహ్మనాయుడుకు ఫిర్యాదు చేశారు. ఇటీవల ట్రాన్స్‌ఫార్మర్ దొంగలు ఎక్కువ కావడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం పంటలు చేతికందే దశలో ట్రాన్స్‌ఫార్మర్‌లు ధ్వంసం చేయడంపై విద్యుత్ నిలిచిపోవడంతో ఆరాగాలం శ్రమించిన పంటలు ఎండిపోతాయోమనని రైతులు ఆందోళన చెందుతున్నారు. నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లు వెంటనే బిగించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

నేడు, రేపు ఆధార్ క్యాంపు

కొమరోలు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): కొమరోలులోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం, శనివారం ప్రత్యేకంగా చిన్నారులకు ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తునట్లు వైద్యులు చేతన్యదీపక్ తెలిపారు. ఈ ఆధార్ సెంటర్ ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఉంటుందన్నారు. దీనిలో ఐదేళ్లలోపు పిల్లలకు మాత్రమే ఆధార్ నమోదు చేస్తారన్నారు. చిన్నారులు జనన ధ్రువపత్రం, తల్లి లేదా తండ్రి ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ నమోదు దరఖాస్తు ఫారంను తీసుకుని ముందుగా వైద్యశాలకు రావాలన్నారు.

ఇంటి బాట పట్టిన విద్యార్థులు


ఇంటికి వెళుతున్న విద్యార్థులు

ఎర్రగొండపాలెం రూరల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ప్రైవేటు పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. దీంతో ఎర్రగొండపాలెం మండ లంలోని పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ఇంటి బాట పట్టారు. 10 రోజులు సెలవులు రావడంతో తోటి స్నేహితులతో కలసి వారి వారి ఊర్లకు బయలు దేరారు. సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతు ఆనందంతో ఊర్లకు బయలుదేరారు.

రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

మార్కాపురం వన్‌టౌన్, జనవరి9 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన బీసీ(ఏ,బీ,డీ,ఈ), ఈడబ్ల్యూఎస్ కులాలకు చెందిన వారు రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కమిషనర్ డీవీఎస్ నారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి బీసీ కార్పొరేషన్ ద్వారా ఓబీఎంఎంఎస్ స్వయం ఉపాధి పథకం, జనరిక్ మెడికల్‌కు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తులను వార్డు సచివాలయాలు, మీసేవలలో స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ నెల 19వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. బీసీలలో ఏ, బీ, డీ, ఈ, ఈబీసీలలో రెడ్డి, కమ్మ, క్షత్రియ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ కులాలకు చెందిన అర్హులైన వారు ఆయా వార్డు సచివాలయాలలో సంప్రదించాలన్నారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డుల ధ్రువీకరణ, బ్యాంకు పాసుపుస్తకం, పాస్‌పోర్టు సైజు ఫోటోలతో సంప్రదించాలన్నారు.

మద్యం బాటిళ్ల పట్టివేత

పుల్లలచెరువు, జనవరి9(ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం బాటిళ్లు తీసుకొచ్చి విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సీహెచ్ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని సిద్దెనపాలెంలో చంద్రయ్య అనే వ్యక్తి మద్యం విక్రయిస్తున్నట్లు అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి 16 మద్యం సీసాలను సీజ్ చేసినట్లు వివరించారు. .దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు పండుగలు

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని రాక్‌వెల్, సాయి బాలాజీ పాఠశాలల్లో గురువారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. విద్యార్థులు ఇప్పటి నుంచే ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడి చదవాలన్నారు. రాక్‌వెల్ పాఠశాల ఛైర్మన్ వెన్నా పోలిరెడ్డి, వీఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ఛైర్మన్ సూర పరమేశ్వరరెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు అలపాటి వెంకటరెడ్డి, రాక్‌వెల్ పాఠశాల డైరెక్టర్లు వెన్నా నాగార్జునరెడ్డి, సింధూజ సూర ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వాసవీ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్, డైరెక్టర్ ఎ.రంగయ్య ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. బాలికలు అష్టలక్ష్ముల వేషధారణలో ఆకట్టుకున్నారు. వేదపండితులు పిల్లలకు భోగి పండ్లు పోశారు. ఏవో రంజిత్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కమలా కాన్సెప్ట్ పాఠశాలలో ఛైర్మన్ పి.పవన్‌కుమార్, పిల్లలకు సంక్రాంతి విశిష్ఠత వివరించారు. విద్యార్థులు హరిదాసు, జంగమ దేవర, రైతు, గంగిరెద్దుల వారి వేషాలతో అలరించారు. బొమ్మల కొలువు తీర్చిదిద్దారు. భోగి మంటలు వేశారు. పట్టణంలోని జీఎంఆర్ పాఠశాలలో కరస్పాండెంట్ జీవీ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.

ఎర్రగొండపాలెం రూరల్ : సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలోని వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంత్రునాయక్ ఆధ్వర్యంలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. హరిదాసు గంగిరెద్దు ప్రదర్శనలు చేపట్టారు. రంగురంగుల ముగ్గులు వేసి రైతుల సంబరాలు, కోలాటం, ఉట్టి కొట్టుట, కోడి పుంజు ప్రదర్శన, ఎద్దుల ప్రదర్శన నాటికలను విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించారు. పాఠశాల ప్రాంగణంలో భోగి మంటలు వేసి పతంగులను ఏగరవేసి సంబరాలు చేసుకున్నారు. తెలుగు సాంప్రదాయాలను మరిచి పోకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడ ఎంతో శుభపరిణామని ఎంఈవో-2 మల్లునాయక్ అన్నారు. విద్యార్థుల వేషదారణలను అభినందించారు. అందరితో కలసికట్టుగా సంతోషంగా సంక్రాంతి పండుగ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరనాయక్, శ్రీదేవి, లక్ష్మీదేవి, జాకబ్, నాగరాజు, గుల్షన్ సిబ్బంది పాల్గొన్నారు.



రాక్‌వెల్‌లో పాఠశాల విద్యార్థులతో ఎమ్మెల్యే, కమలా పాఠశాలలో సంక్రాంతి వేడుకలు


వీరభద్రాపురం ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

ఆక్రమణలను తొలగించాలి

దర్శి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): స్మశానాల్లో ఆక్రమణలు తొలగించి అభివృద్ధిపర్చాలని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌కు టీడీపీ, బీజేపీ నాయకులు వినతిప్రతం సమర్పించారు. ఈక్రమంలో దర్శి-పొదిలి రోడ్డులోని స్మశాన స్థలాన్ని గురువారం తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పరిశీలించారు. ఈప్రాంత వాసులు స్మశానవాటిక సరిగాలేక ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను తెలుసుకున్న అధికారులు స్మశాన స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా బీజేపీ నాయకుడు నారాయణరెడ్డి, పలువురు టీడీపీ నాయకులు స్మశాన స్థలాల ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాల్యాద్రి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు సన్మానం

దర్శి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి క్రీడలకు ఎంపికై పలుచోట్ల పాల్గొన్న చందలూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులను మానవతా సంస్థ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ఎం.మురళీ విద్యార్థులకు శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మానవతా సంస్థ చైర్మన్ దేవతి ప్రసాద్, కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెలవు దినంగా ఓబన్న జయంతి

సీఎస్‌పురం(పామూరు) జనవరి 9 (ఆంధ్రజ్యోతి): వడ్డే ఓబన్న జయంతి అయిన ఈనెల 11ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించడం పట్ల టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎన్‌సీ మాలకొండయ్య, బత్తుల వెంకటాద్రి, కేవీ కొండయ్య, కె.వెంకటస్వామి, ఏ.రామకృష్ణమరాజు, బి .వెంకటరామయ్య, డి.తిరుపతయ్య, పి.నరసయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బీచ్ హ్యాండ్‌బాల్ పోటీల్లో తృతీయ స్థానం

ఒంగోలు విద్య, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం ఆర్కే బీచ్ ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి బీచ్ హ్యాండ్‌బాల్ పోటీల్లో ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి వి.అజిష్‌వలి తృతీయ స్థానంలో నిలిచారు. దీంతో ఆయన జాతీయ బీచ్‌హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక కళాశాలలో కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ క్రీడాకారుడు అజిష్‌వలిని అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా జిల్లాకు కళాశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవీకే.మూర్తి, డీన్ సీవీ సుబ్బారావు, ఆర్.వీరాంజనేయులు, రూప అక్కేష్, సీఎస్ఈ విభాగాధిపతి ఎస్. గిరిబాబు, ఫిజికల్ డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పొగాకు బ్యారన్ దగ్ధం

మర్రిపూడి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కెల్లంపల్లిలో గురువారం పొగాకు బ్యారన్ ప్రమాదవశాత్తు దగ్ధమైంది. ఆకు క్యూరింగ్ చేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మోతుకూరి శ్రీను, భైరపునేని ధనమ్మకు చెందిన పొగాకు బ్యారన్ కాలిపోవడంతో 1300 పొగాకు అల్లుడు కర్ర, టైర్లు కాలిపోయాయి. రూ.3 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. సమాచారం అందుకున్న దర్శి జాలయ్య ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బందితో గ్రామానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో స్వయం సహా యక స ంఘాల గ్రూపుల్లో నిరక్షరాస్యులైన మహిళలను ఉల్లాస్ ద్వారా ఆర్థిక, క్రియాత్మక అక్షరాస్యతను పెంపొదించేలా చర్యలు తీసుకోవాలని వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు పి.వెంకటేశ్వరరావు ఆదేశించారు. స్థా నిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో గురువారం వయోజన విద్యలో పనిచేసే అధికారులు, సిబ్బందితో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మా ట్లాడారు. ఉల్లాస్ కార్యక్రమం ఆన్‌లైన్ విధానంలో డిజిటల్, క్రియాత్మ అక్ష రాస్యతను నేర్పాలన్నారు. తద్వారా సైబర్ మోసాలకు గురికాకుండా కాపా డుకోవచ్చని తెలిపారు. డీఆర్‌డీఏ పీడీ రవికుమార్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే రుణాలు ఇవ్వడం మాత్రమే కాదని, అందరికీ విద్య కల్పించడమే ని జమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ప్రస్తుత ప రిస్థితులకు అనుగుణంగా ఫంక్షనల్, ఫైనాన్షియల్, డిజిటల్ లిటరి కార్య క్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాయన్నారు. డీఈవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మహిళలకు విద్యను అందించేందుకు సమన్వయంతో పని చేయాలని చెప్పారు.

మద్యం బాటిళ్ల పట్టివేత

పుల్లలచెరువు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం బాటిళ్లు తీసుకొచ్చి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సీహెచ్ శ్రీనివాసులు తెలిపారు. మండ లంలోని సిద్దెనపాలెంలో చంద్రయ్య అనే వ్యక్తి మద్యం విక్రయిస్తుండగా అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడి నుంచి 16 మద్యం సీసాలను సీజ్ చేసినట్లు తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

పండుగ రోజుల్లో తప్పని ప్రయాణ కష్టాలు



దొనకొండ రైల్వేస్టేషన్

- దొనకొండలో ఆగని ఎక్స్‌ప్రెస్ రైళ్లు
- నాలుగేళ్లుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఉన్నతాధికారులకు విన్నవించినా నేటికీ కానరాని స్పష్టత

దొనకొండ, జనవరి 9(ఆంధ్రజ్యోతి): దొనకొండ రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం పునరుద్ధ రించలేదు. దీంతో పండుగ సమయాల్లో పట్టణాల నుం చి స్వగ్రామాలకు చేరుకునేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. క్రిస్మస్, సంక్రాంతి, దసరా తదితర పండుగలకు వివిద పట్టణ ప్రాంతాల నుంచి ఈ ప్రాంతంలోని స్వగ్రామాలకు చేరుకునేందుకు, జీవ నోపాధి నిమిత్తం పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం లేక పడరాని పాట్లు పడుతున్నారు. రోడ్డు మార్గాన సహితం సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో ఎక్స్‌ప్రెస్‌లకు హాల్టింగ్ సౌకర్యం ఎప్పుడు కలుగుతుందోనని ఈప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్నారు.

కరోనాకు ముందు అన్నీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం ఉండేది. ఆతర్వాత రైళ్ల పునఃప్రారంభం నుంచి ఎక్స్‌ప్రెస్‌లకు దొనకొండలో హాల్టింగ్ సౌకర్యం ఎత్తేశా రు. దీంతో ఈప్రాంత ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. కరోనా తర్వాత అన్నీ ప్రాంతాల్లో యథావిధిగా రైళ్లకు స్టాపింగ్ ఇచ్చిన అధికారులు దొన కొండ రైల్వేస్టేషన్‌లో మాత్రం నేటికీ ఎక్స్‌ప్రెస్‌లకు హా ల్టింగ్ సౌకర్యం కల్పించలేదు. ఫలితంగా నాలుగేళ్లుగా ఈప్రాంత ప్రజలు రవాణా కష్టాలు ఎదుర్కొంటూనే ఉన్నారు. అప్పటి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గజానన్‌మాల్యా 2021 సెప్టెంబరు 13న దొనకొండ ప ర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఈవిషయమై స్పష్టత వస్తుందని ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూశారు. ఆరో జు ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారేగాని ఎ టువంటి స్పష్టమైన హామీ ఇవ్వలేదు. నెలలు గడిచినా ఎటువంటి స్పందన లేకపోవటంతో నాడు జీఎంకు విన తిపత్రాలు అందించిన పెద్దలు, ప్రజలు తీవ్ర నిరుత్సా హానికి గురయ్యారు. తదనంతరం ఈవిషయాన్ని స్థాని కులు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి దృష్టికి తీసుకె ళ్లారు. దొనకొండలో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించేలా తగిన చర్యలు చేపట్టాలని పలుమార్లు విన్న వించారు. దీనిపై స్పందించిన మాగుంట అప్పటి దక్షిణ మధ్య రైల్వే జనరల్‌మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ దొన కొండ పర్యటన ఖరారు కావటంతో ఆరోజు ఎంపీ స్వ యంగా దొనకొండ విచ్చేశారు. రైల్వే జీఎంను కలుసు కొని దొనకొండలోని రైల్వేపరమైన అనేక సమస్యలు ఆ యన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా దొనకొండలో ఎ క్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలంటూ వి జ్ఞప్తి చేశారు. ఎంపీ మాగుంట రైల్వే జీఎంను కలిసి నె లలు గడిచినా నేటికీ ఎటువంటి స్పందనలేదు. ఈక్ర మంలో గత సెప్టెంబరు 20న ఎంపీ మాగుంట ఢిల్లీలో రైల్వే బోర్డు చైర్‌పర్సన్ జయవర్మ సిన్హాను కలిసి దొన కొండలో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించా లంటూ వినతిపత్రం అందజేశారు. నేటికీ అతీగతిలేదు.

కాగా, అమృత్‌భారత్‌పథకంలో దొనకొండ రైల్వేస్టేషన్ ఎంపికకావటంతో దాదాపు రూ.17 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఏడాదిన్నర దాటుతున్నా రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయి.

దొనకొండలో ఆగని ఎక్స్‌ప్రెస్ రైళ్లు

మచిలీపట్నం-బెంగుళూరు-మచిలీపట్నం కొండవీడు ఎక్స్‌ప్రెస్, పూరి, యశ్వంత్‌పూర్-పూరి గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్, విజయవాడ-హుబ్లీ-విజయవాడ అమరావతి ఎక్స్‌ప్రెస్, హౌరా-వాస్కోడిగామా - హౌరా అమరావతి ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్-బెంగుళూరు-భువనేశ్వర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, విజయవాడ- ధర్మవరం ఎక్స్‌ప్రెస్ రైళ్లు.

ఆరు సంవత్సరాలలోపు విద్యార్థులందరికీ ఆధార్ నమోదు


తాళ్లూరు: చిన్నారులకు ఆధార్ నమోదు చేయుస్తున్న అంగన్‌వాడీలు

పామూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరు సంవత్సరాలలోపు విద్యార్థుల ందరికీ ఉచితంగా ఆదార్ నమోదు కార్యక్రమం ని ర్వహిస్తున్నట్లు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎంవీఎస్ పా ర్వతి తెలిపారు. మండలంలోని దాదిరెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటుచే శారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని తీసుకొనేందుకు ఆధార్ కార్డు తప్పనిసరి అని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను ఆధార్ నమోదు కేంద్రానికి తీసుకురావాలని చెప్పారు. దాదిరెడ్డిపల్లి, చిలంకూరు, సట్టుమడుగు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలను కేంద్రానికి తీసుకువచ్చారని తెలిపారు.

కార్యక్రమంలో ఎం.సరోజిని, పి.లక్ష్మీప్ర సన్న, కె.విజయకుమారి, కె.ఎలిజిబెత్, ఎన్‌వీకే ఫణికుమారి, షేక్ రజియాబేగం, ధనమ్మ, సంపూర్ణమ్మ, తదితరులు పా ల్గొన్నారు.

చిన్నారులకు ఆధార్ కార్డులను తక్షణమే తీయించాలి

తాళ్లూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): బంగారు బాల్యంలో భాగంగా చిన్నారులకు ఆధార్‌కార్డులను తక్ష ణమే తీయించాలని సీడీపీవో సీహెచ్ భారతి తెలిపారు. మండలంలోని వెలుగువారిపాలెం, తూర్పుగంగవరం, మన్నేపల్లి గ్రామాల్లో ప్రత్యేకంగా జరుగుతున్న ఆధార్ క్యాంపులను గురువారం ఆమె పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 86 మంది చిన్నారులకు ఆధార్ నమోదు చేసినట్లు తెలిపారు. చిన్నారులందరికీ తప్పనిసరిగా అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది ఆధార్ కార్డులు తీయించాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలి


నాగార్జునసాగర్ కుడి కాలువ ప్రాజెక్టు చైర్మన్ కాంతారావుకు వినతిపత్రం అందజేస్తున్న డీసీ చైర్మన్ కంచుమాటి శ్రీనివాసరావు

ముండ్లమూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోదేపల్లి మేజరుపై నిర్మించిన బ్రిడ్జిలు, కల్వర్టులు శిథిలావస్థలో ఉన్నాయని మోదేపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కంచుమాటి శీనివాసరావు పేర్కొన్నారు. మేజరు పరిధిలో అయోధ్యనగర్- ఈదర వెళ్లే ప్రధాన రహదారిలో కాలువపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరడంతో ప్రమాదాలు పొంచిఉన్నా యన్నారు.

అలాగే, 20వ మైలు వద్ద కూడా వంతెన ప్రమాద స్థితిలో ఉందన్నారు. ఇక్కడ కొత్త వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలని కోరారు. ఈమేరకు గురువారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్టు చైర్మన్ పులకూరి కాంతారావును శ్రీనివాసరావు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పలు చోట్ల కల్వర్టులు దెబ్బతిన్నాయన్నారు. చిల్ల చెట్లతో మైనర్ కాలువలు నిండిపోయాయన్నారు. దీంతో చివరి భూములకు నీరు అందడంలేదన్నారు. రామకృష్ణా పురం వద్ద మేజరు కాలువలో దట్టంగా చిల్లచెట్లు పెరిగిపోయాయన్నారు. ముండ్లమూరులో శిథిలావస్థకు చేరిన డీఈ కార్యాలయ స్థానంలో కొత్త భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. లస్కర్ల కొరత కూడా తీవ్రంగా ఉందని చెప్పారు.

వీటిపై ప్రాజెక్టు చైర్మన్ కాంతారావు సానుకూలంగా స్పందించినట్టు శ్రీనివాసరావు తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని కంచుమాటి తెలిపారు.

విద్యుత్ స్తంభం మార్చాలంటే ప్రమాదం జరగాలా..!

- అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం

కనిగిరి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఇబ్బంది గా మారిన స్తంభాన్ని తొలగించాలంటే పండుగ దాటా లని విద్యుత్‌శాఖాధికారులు తెలపడంతో ప్రజలు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని సాయిబాబా గు డి వీధిలో రోడ్డు అడ్డంగా విద్యుత్ పోల్ వేసి ప్రజలకు ఇబ్బంది తెచ్చిపెట్టిన ఆయా శాఖ వాచ్‌మన్ తీరు ప్ర జల్లో చర్చగా మారింది. గురువారం ఆంధ్రజ్యోతిలో 'నా శాఖ.. నా స్తంభం.. నావీధి.. నా ఇల్లు..!' శీర్షికన ప్రచు రితమైన కథనంపై అధికారులు స్పందించారు. స్తంభం అడ్డుగా ఉన్నమాట వాస్తవమేనని విద్యుత్ ఏఈ పవ న్‌కుమార్ పేర్కొంటూ దానిని తొలగిస్తామని తెలిపా రు. అయితే స్తంభాన్ని తొలగించాలన్నా, మార్చాలన్నా సిబ్బంది లేరని, పండుగ దాటాలని సమాధానం ఇవ్వ టం ఒకింత విస్మయాన్ని కల్గిస్తుంది. విద్యుత్‌శాఖలో డీఈ కార్యాలయంలో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న వెంకట స్వామి అనే ఉద్యోగి ఇంటి నిర్మాణంలో స్తంభం అడ్డుగా ఉందని ఆశాఖ అధికారులు అరగంటలో రాత్రికి రాత్రే నడిరోడ్డులోకి వేశారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదక రంగా మారినా విద్యుత్ స్తంభాన్ని తిరిగి యథాస్థానం లోకిగాని, తొలగించడానికి గాని పది రోజులు పడుతుం దనడంలో ఆంతర్యం ఏమిటో అర్థంకాని పరిస్థితి. దీని వెనుక మరో ఆసక్తికరమైన విషయంపై ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

విద్యుత్‌శాఖలో ట్రాన్స్‌ఫార్మర్, స్తంభాలు ఉన్నస్థానం లో నుంచి మార్పులు చేయాలంటే ఆయా శాఖలో పనిచేస్తున్న సాధారణ కాంట్రాక్టు కంప్యూటర్ ఉద్యోగి కీలకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈఈ నుంచి కిందస్థాయి లైన్‌మన్ వరకూ ప్రసన్నం చేసుకుని చక్రం తిప్పుతున్నాడని ఆశాఖలోనే గుసగుస లు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు వేసిన అక్రమ వెంచర్లలో విద్యుత్ స్తంభాలు, లైన్లు ఏర్పాటులో ఈ కంప్యూటర్ ఆపరేటర్ కీలకంగా మారి మంజూరు, అనుమ తులు ఇప్పించినట్లు తెలుస్తుంది. వాటి మంజూరుల్లో తనతో పాటు అధికారులకు పెద్ద మొత్తంలో మామూళ్ళు ముట్టాయని ఆరోపణలు వస్తు న్నాయి. ప్రస్తుతం కూడా అదే వైఖరి కొనసాగిస్తున్న ఈ ఉద్యోగి సాయిబాబా గుడి వీధిలో నడిరోడ్డులో స్తంభం మార్పు విషయంలో కూడా ప్రధానంగా వ్యవ హారం నడిపినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి స్తంభం తొల గించి ప్రజలు ప్రాణాలను రక్షించాలని పలువురు కోరు తున్నారు. ఆశాఖలో జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు


కనిగిరి: ఐకిడ్స్ స్కూల్‌లో వివిధ వేషధారణలతో భోగిమంటలు వేసి నృత్యం చేస్తున్న చిన్నారులు

పామూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ముందస్తు సంక్రాం తి వేడుకలు నిర్వహించారు. పామూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నర్రమారెళ్ల లోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి కోలాటం, హరిదాసుల వేషధారణలతో సాంస్కృతిక కా ర్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భోగి మంటలు వేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు ఎం.రామాస్వామి, షేక్ మహబూబ్‌బాషా, ఉపాధ్యాయులు టి.రమేష్, ఎస్వీ ప్రసాద్, వెంకటేశ్వర రావు, డి.నాగేశ్వరరావు, నీరజ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి

తాళ్లూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): అంతరించిపో తున్న సంప్రదాయాలు, సంస్కృతులను మరిచి పోకుం డా ప్రతి కుటుంబం సంక్రాంతిని సుఖసంతోషాలతో జరుపుకోవాలని జిల్లా క్షయ నివారణాధికారి సురేష్ బాబు అన్నారు. గురువారం తాళ్లూరులోని ఏబీసీ హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లోని కళా నైపుణ్యాన్ని గుర్తించేందుకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీ యమన్నారు. పీహెచ్‌సీ వైద్యురాలు షేక్ ఖాదర్‌మస్తాన్‌బీ మాట్లాడుతూ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను జరుపటం మంచిసంప్రదాయమన్నా రు. కార్యక్రమంలో పాఠశాల కర స్పాండెంట్ తూము శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వరరావు, డైరె క్టర్ కాలేసాబాబు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ కరిముల్లా, ఐ.వెంక టరెడ్డి, రంగవల్లులు వేసిన మహి ళలు పాల్గొన్నారు. విజేతలకు ప్రథ మ, ద్వితీయ, తృతీ య బహుమతులతోపాటు పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.

సంక్రాంతి పండుగ ప్రతి కుటుంబంలో వెలుగు

కనిగిరి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): సంకాంతి పండుగ ప్రతి కుటుంబంలో వెలుగులు నింపుతుందని హెచ్‌ఎం ముంతాజ్‌బేగం అన్నారు. మండలంలోని కొత్తఏరువారి పల్లి హైస్కూల్‌లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈసందర్భంగా భోగి పండుగ వి శిష్టతను ఆమె వివరించారు. అలాగే, పట్టణంలోని ఐకిడ్స్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ని ర్వహించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి అలరించారు. ప్రిన్సిపాల్ షరీఫ్ చిన్నారులకు సంక్రాంతి పండుగ గొప్పతనాన్ని వివరించారు. భోగి మంటలు వేసి విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్య క్రమంలో ఉపాధ్యాయినులు వరలక్ష్మి, జబీనా, కనకదుర్గ, సాబీరా, పూజిత, సుమాయ, కావ్య, సంధ్య, అఫ్రీన్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్ధం

సీఎస్‌పురం(పామూరు), జనవరి 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కె.అగ్రహారం ఎస్టీ కాలనీలో ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్ధమైంది. సవరం పోలయ్య భార్య హేసన్నమ్మ గురువారం ఇంట్లో వంట చేస్తుండగా నిప్పురవ్వలు ఎగిసిపడి పైకప్పునకు అంటుకున్నాయి.

ఈక్రమంలో మంటలు చెలరేగి పూరిల్లు దగ్ధమైంది. ఇంట్లోని సామానులు, బియ్యం, దుస్తులు, మోటార్‌బైక్‌తోపాటు రూ.30 వేల నగదు మంటలకు ఆహుతి అయ్యాయి. కట్టుబట్టలతో మిగిలిపోయామని బాధితులు తెలిపారు.

పోలయ్య వెలిగండ్ల మండలంలో జరిగిన చోరీ కేసులో దర్శి సబ్‌జైల్లో శిక్ష అను భవిస్తున్నాడని సీపీఐ మండల కార్యదర్శి ఎస్‌కే పెద్ద మస్తాన్ తెలిపారు. ఆరుగురు పిల్లలు ఉన్న కుటుంబాన్ని అధికారులు ఆదుకోవాలని ఆయన కోరారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం


క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసిక ఉల్లాసం, దేహ దారుఢ్యంతోపాటు యువకుల మధ్య మైత్రిభావం పెంచడానికి దోహదపడు తాయని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. గురు వారం స్థానిక కోడిగుడ్లపాడు గ్రామ సమీపంలోని ఎర్రమట్టి గ్రౌండ్‌లో సంక్రాంతి సందర్భంగా డాక్టర్ ఉగ్రన్న యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను టీడీపీ నాయకులు యారవ శ్రీనుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పువ్వాడి మాట్లాడుతూ క్రీడ ల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. క్రీడాస్ఫూర్తితో ఆడాలని సూచించా రు. తొలిరోజు పామూరుకు చెందిన ఎక్స్‌ప్రెస్ డెలివరి, జట్టు, సీఎస్‌పురంకు చెందిన ఫాంథార్స్ లెవన్ జట్లు తలపడినాయి,

అలాగే, మండలంలోని గుమ్మలంపాడు గ్రామంలో మాజీ జడ్పీటీసీ బొల్లా మాల్యాద్రి చౌదరి జ్ఞాపకార్థం నియోజకవర్గస్థాయిలో ఏర్పాటుచేసిన జీఎంపీ క్రికెట్ టోర్నమెంట్‌ను పువ్వాడి, యారవ ప్రారంభించారు. కార్యక్ర మంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఖాజారహంతుల్లా, సర్పంచ్ డి. కొండబాబు, పందిటి హరీష్, బి.మార్కు, మెంటా నరసింహారావు, డి.మా ల్యాద్రి, కావేరి రసూల్, జనసేన జిల్లా కార్యదర్శి వై.రహీముల్లా, సందాని బాషా తదితరులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు

పామూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండలంలోని పలు దేవాలయాల వద్ద నిర్వహకులు అన్ని ఏర్పాట్లుచేశారు. శుక్రవారం జరుగుతున్న ఈకార్యక్రమం సందర్భంగా పట్టణంలోని శ్రీమదన వేణుగోపాలస్వామి దేవస్థానంలో భక్తులు వైకుంఠ ద్వారా దర్శనం చేసుకొనేందుకు వీలుగా బారికేట్లు ఏర్పాటుచేశారు. భక్తుల దర్శనం అనంత రం స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను పామూరు మాడ వీధులలో గ్రామో త్సవం నిర్వహిస్తున్నట్లు ఈవో నరసింహాబాబు తెలిపారు.

కేంద్రమంత్రి రాజీనామా చేయాలి

తాళ్లూరు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్క ర్‌ను అవమానించిన కేంద్రమంత్రి అమిత్‌షా తన పదవికి రాజీనామా చే యాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆదేశానుసారం గురువారం తాళ్లూరు ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జైబాపూ జీ- జైభీమ్- జైసంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వెంక టకృష్ణారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను మం త్రివర్గం నుంచి తొలగించకుండా బీజేపీ ఆయనకు మద్దతుగా నిలవటం ప్రజలు క్షమించరన్నారు. అమిత్‌షా రాజీనామా చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ చేసిన తీర్మానపత్రాన్ని అంబేద్కర్ విగ్రహం పాదాల చెంత ఉంచారు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, పాలేసు, ప్రభు దాసు, నిరీక్షణ్‌కుమార్, నరేష్, ప్రసాద్, ప్రతాప్‌రెడ్డి, జనార్దన్, సెల్వం, ఇసా క్ బాబు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి క్రికెట్ పోటీలు

పీసీపల్లి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా మం డలంలోని పెదయిర్లపాడు రాయల్‌నగర్‌లో జనసేన ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్2 నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కమిటీ సభ్యుడు మాదాసు రమేష్‌బాబు తెలిపారు. పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు ఈనెల పదో తేదీ సాయంత్రంలోగా రూ.500 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ జట్టు పేరును నమోదు చేయించుకోవాలని కోరారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.30,116, ద్వితీయ బహుమతిగా రూ.20,116, తృతీయ బహుమతిగా రూ.10,116 ఇవ్వనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9182947126, 8978014131 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న ఈఈ శ్రీనివాసులు

తాళ్లూరు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్‌శాఖ దర్శి సబ్‌డివిజన్ ఈఈ పి.శ్రీనివాసులు తెలి పారు. తూర్పుగంగవరంలోని మణికంఠ యోగాలయంలో విద్యుత్ శాఖ ఆ ధ్వర్యంలో సూర్యఘర్ పథకంపై గురువారం ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఈసందర్భంగా ఈఈ మాట్లాడుతూ సబ్‌డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు 6729 వినియోగదారులు నమోదు చేసుకున్నారన్నారు. 58 పీఎం సూర్య ఘర్ కనెక్షన్లు ఏర్పాటుకున్నారన్నారు. 25 కనెక్షన్లకు రూ.78 వేల చొప్పున ఒక్కో యూనిట్‌కు సబ్సిడీని వారి ఖాతాల్లోకి జమచేసినట్టు చెప్పారు. ఒక కిలో వాట్ రూ.30 వేలు, రెండు కిలోవాట్లు రూ.60 వేలు, మూడు కిలోవాట్లు ఆపైన రూ.78 వేల సబ్సిడీ వస్తుందన్నారు. ఐదేళ్లలో పెట్టిన పెట్టుబడి వస్తుందని చెప్పారు. 25 ఏళ్లపాటు ఉచితంగా విద్యుత్ పొందవచ్చునని చెప్పారు. ఇంటికి సరిపోయినది వాడుకోగా మిగిలిన విద్యు త్‌ను గ్రిడ్‌కు ఇవ్వటం ద్వారా ఆదాయం పొందవచ్చునన్నారు. సొంత ఇళ్లు, విద్యుత్ కనెక్షన్ ఉన్న వారు పీఎం సూర్యఘర్ వెబ్‌సైట్‌లో సులభంగా రిజి స్ట్రేషన్ చేసుకోవచ్చునని చెప్పారు. విద్యుత్ సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రే షన్లు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈ వి.శ్రీనివాసరావు, యూ నియన్ బ్యాంక్ మేనేజర్ జాన్‌పీటర్, లైన్‌ఇన్‌స్పెక్టర్లు కాంతారావు, శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొని విద్యార్థి మృతి

మార్కాపురం రూరల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ముందు వెళుతున్న స్కూటీని టిప్పర్ లారీ వెనుక నుండి ఢీ కొని విద్యార్థి ఏడుమళ్ల రాధ (16) మృతిచెందగా స్కూటీ నడుపుతున్న మరో మహిళ ఈర్లపాటి సుబ్బల క్ష్మమ్మకు తీవ్రగాయాలయ్యాయి. ఈఘటన మండలంలోని జమ్మనపల్లి గ్రా మ సమీపంలో అట్టల ఫ్యాక్టరీ వద్ద రోడ్డుపై గురువారం రాత్రి చోటుచే సుకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మార్కాపురం పట్టణంలోని కోనేటివీధిలో నివాసం ఉంటున్న ఈర్లపాటి సుబ్బలక్ష్మమ్మ తన అక్క మను వరాలు ఏడుమళ్ల రాధతో కలిసి తన స్వగ్రామం మార్కాపురం మండలం కొత్తపల్లి గ్రామానికి గురువారం సాయంత్రం స్కూటీపై వెళ్లింది. తిరిగి రాత్రి మార్కాపురం వస్తున్నారు. మార్గమధ్యలో మార్కాపురం జమ్మనపల్లి రోడ్డులోని అట్టల ఫ్యాక్టరీ వద్ద వెనుక వైపు వస్తున్న టిప్పర్ లారీ స్కూటీని ఢీ కొట్టింది. దీంతో స్కూటీ వెనుక కూర్చున్న రాధ ఘటనాస్థలంలో మృతి చెందింది. స్కూటీ నడుపుతున్న సుబ్బలక్ష్మమ్మకు తీవ్రగాయాలయ్యాయి. మృతురాలు రాధ మండలంలోని రాయవరం గురుకుల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. సంక్రాంతి సెలవులు కావడంతో వారి అమ్మమ్మ దగ్గరికి మార్కాపురం వచ్చింది. సెలవులకు వచ్చిన మనవరాలు ప్రమాదంలో మృతిచెందడంతో అమ్మమ్మ రామలక్ష్మమ్మ, బంధువులు శోక సంద్రంలో మునిగి పోయారు. మృతురాలు రాధ స్వగ్రామం రాచర్ల మండ లంలోని మోడంవారిపల్లి గ్రామం. కాగా, తల్లి మృతి చెందడంతో అమ్మ మ్మ రామలక్ష్మమ్మ వద్దే చిన్నప్పటి నుంచి ఉంటోంది.

కాగా, స్కూటీని వెనుక నుంచి టిప్పర్ లారీ ఢీ కొట్టడంపై కుట్రకో ణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిసింది. స్కూటీ నడుపు తున్న సుబ్బలక్ష్మమ్మకు సమీప బంధువుకు చెందిన టిప్పర్ కావడంతో ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. వీరి రెండు కుటుంబాలకు గతంలో మనస్పర్థలున్నాయి. ఈనేపథ్యంలో ఘటన జరగడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టిప్పర్ నడిపిన వ్యక్తి పరారీలో ఉండగా, ఎవరు నడిపారన్నది స్పష్టత రావాల్సి ఉంది. ప్రమాదం జరిగిన స్థలాన్ని డీఎస్పీ నాగరాజు, సీఐ సుబ్బారావు, రూరల్ ఎస్ఐ అంకమ్మరావు పరిశీలించారు.






దక్షిణావృత శంఖు



విద్యుద్దీపాలంకరణలో ఉత్తర గాలిగోపురం



రుణాల.. మాఫీయా

డీసీసీబీని కొల్లగొట్టిన భోక్తలు

- 17 సహకార సంఘాల్లో అక్రమాలు
- రూ.220 కోట్లు మింగేసిన అక్రమార్కులు
- ప్రత్తిపాడు పరిధిలో 11 మంది రైతుల అరెస్టు
- 21 మంది మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లకు కష్టకాలం

గుంటూరు సిటీ, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): రైతుల కోసం.. వారి సేవలో ఉండాల్సిన గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(జీడీసీసీబీ)ను అక్రమార్కులు కొల్లగొట్టేశారు. అక్రమార్కులు మాఫియాగా మారి నకిలీ రైతుల పేరుతో రూ.కోట్లలో రుణాలను పొందగా.. వారికి అధికారులు సహకరించారు. గతంలోనూ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేసిన రుణమాఫీ పథకంలో కూడా అక్రమాలు చోటు చేసుకున్నాయి. గత ఐదేళ్లు యథేచ్ఛగా చెలరేగిన అక్రమార్కులకు కష్టకాలం మొదలైంది. విభజిత గుంటూరు జిల్లాలోనే డీసీసీ బ్యాంకుకు చెందిన సుమారు రూ.220 కోట్లు కొందరు నేతలు, ఉద్యోగులు, నకిలీ రైతుల పేర్లతో పక్కదారి పట్టించిన విషయం విదితమే. జిల్లాలోని 17 సహకార సంఘాల్లో అక్రమాలు చోటుచేసు కోగా 184 మంది రైతులు, 21 మంది డీసీసీబీ మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు ఉన్నట్లు సహకార శాఖ తేల్చింది. ప్రత్తిపాడు బ్రాంచ్‌లో అక్రమాలకు పాల్పడిన 11 మంది నకిలీ రైతులను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ పాసు పుస్త కాలు, ఆధార్ కార్డులు, ఇతర పత్రాలు సృష్టించి రూ.5 కోట్ల వరకు కొల్లగొట్టి నట్లు పోలీసులు తేల్చారు. డీసీసీబీ అక్రమాలపై 18 కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. క్షేత్రస్థాయిలో కనీస పరిశీలన లేకుండానే రుణాలు మంజూరుతో అక్రమాలకు తెరలేచింది. డీసీసీబీ పాలకవర్గంలో కీలక పాత్ర పోషించిన నేతలు, సీఈవో, మేనేజర్లు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కార్యదర్శులు, తహసీల్దార్లు, వీఆర్వోలు ఈ అక్రమాల్లో భాగస్వాములుగా ఉన్నారని

(మిగతా 4వ పేజీలో)

డీసీసీబీ అక్రమాలపై సెక్షన్ 51 విచారణ

గుంటూరు సిటీ: గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అక్రమాలపై సెక్షన్ 51 విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా అదనపు రిజిస్ట్రార్ ఎన్‌వీఆర్ ఆనందబాబును నియమిస్తూ రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ బాబు గురువారం ఉత్తర్వులు జారీచేశారు. బ్యాంకు వ్యవహారాలపై ఫిర్యాదులు, నిధులు దుర్వినియోగం, రుణాల మంజూరులో మోసపూరిత కార్యకలాపాలపై విచారణకు ఆదేశించారు. పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, శ్రీహరినాయుడి అనే వ్యక్తి ఫిర్యాదులతో విచారణకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. శ్రీహరినాయుడు పేర్కొన్న ఆరోపణలు చాలావరకు నిజమని తేలిందని వెల్లడించారు. అక్రమాలను దాచడంలో సీఈవో పాత్రపై కూడా ఉత్తర్వుల్లో ప్రస్తావించారు. అక్రమాలపై 2023 మార్చి 31న నాబార్డు అధికారుల నివేదికలో పేర్కొన్న అంశాలను కూడా ఈ ఉత్తర్వుల్లో ఉటంకించారు.

గుంటూరు: గతంలో ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో చోటుచేసుకున్న అక్రమాలపై ఎట్టకేలకు పోలీసులు స్పందించారు. నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు సృష్టించి రూ.5 కోట్ల రుణాలు స్వాహా చేసిన ఘటనపై గత ఏడాది సెప్టెంబరు 18న ప్రత్తిపాడు పోలీసులు కేసు నమోదు చేయగా గురువారం 11 మందిని అరెస్టు చేసినట్లు ఎస్పీ సతీష్‌కుమార్

నకిలీ పాస్ పుస్తకాలతో..

రూ.5 కోట్లు స్వాహా

1 నిందితుల్లో విశ్రాంత తహసీల్దారు, బ్యాంకు మేనేజర్

తెలిపారు. అరెస్టు అయిన వారిలో డీసీసీబీ ప్రత్తిపాడు బ్రాంచ్ మేనేజర్ బొల్లినేడి రవికుమార్, గతంలో చిలకలూరిపేట మండలం కావూరు సొసైటీ కార్యదర్శిగా పనిచేసిన సోమేపల్లి నాగరాజు, వినుకొండలోని ఓ డిగ్రీ కళాశాల పీఆర్వో బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన తిరువీధి యోగయ్య, శావల్యాపురం మండలం కనమర్లపూడికి చెందిన ముంద్రు సీతారామాంజనేయులు అలియాస్ ఆంజనేయులు, వినుకొండలోని

(మిగతా 4వ పేజీలో)



సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్

నేడు గుంటూరుకు చంద్రబాబు

1 సీఎం పర్యటనకు పటిష్ఠ బందోబస్తు

గుంటూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం గుంటూరుకు రానున్నారు. స్థానిక స్తంభాలగరువులోని చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో మూడు రోజులు జరిగే నరెడ్కో ప్రాపర్టీ షో శుక్రవారం ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్పీ సతీష్‌కుమార్, నగరపాలకసంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి కలెక్టర్ గురువారం ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం పర్యటన దృష్ట్యా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. రింగ్ రోడ్డులోని శ్రీకన్వెన్షన్ వద్ద హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు, ఏఎస్పీ సుప్రజ, వెస్ట్ డీఎస్పీ మెహర్‌జయరాం ప్రసాద్, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీనివాసమూర్తి, ఈఈ విశ్వనాథరెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరెడ్డి, జీఎంసీ అదనపు కమిషనర్ ఓబులేశు, సిటీ ప్లానర్ రాంబాబు, ఎస్‌డీ నాగమల్లేశ్వరరావు, సీఎంవోహెచ్ డాక్టర్ అమృత, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, నగేష్ , నరెడ్కో ప్రాపర్టీ షో చైర్మన్ గద్దె తిరుపతిరావు, ప్రెసిడెంట్ నాగవంశి తదితరులు పాల్గొన్నారు.

నేడు మంగళగిరి నృసింహుని

ఉత్తర ద్వార దర్శనం

- దక్షిణావృత శంఖుతో భక్తులకు తీర్థప్రసాదాలు
- అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

మంగళగిరి సిటీ, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): మంగళాద్రి శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం జరుగనున్న ముక్కోటి ఉత్సవాలకు అధికారగణం అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గురువారం రాత్రి స్వామివారిని జగన్మోహినిగా అలంకరించడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం వేకువజామున మూడున్నర గంటల ప్రాంతంలో శ్రీ స్వామివారు, అమ్మవార్ల ఉత్సవరులను బంగారు గరుడ వాహనంపై ఉత్తర ద్వారంలోకి తీసుకువచ్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. అయితే బంగారు దక్షిణావృత శంకు తీర్థాన్ని మాత్రం ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి ఆలయ ముఖమండపంలోనే ఇస్తారు. ఇందుకోసం భక్తులు విధిగా ఆలయంలోనికి వెళ్లి మూల విరాట్‌ను దర్శించుకుని శంఖుతీర్థాన్ని స్వీకరించాల్సి ఉంటుంది. ఈ కారణంగా ఆలయంలోనికి వెళ్లేందుకు నాలుగు ప్రధాన క్యూలైన్లను ఏర్పాటుచేశారు. ఆలయానికి ఉత్తరంగా వున్న కల్యాణోత్సవ గ్రౌండు నుంచి ఉచిత క్యూలైన్‌తో పాటు దక్షిణం వైపు నుంచి తూర్పు రాజగోపురం గుండా రూ. వంద, రూ.200 టిక్కెట్లు, ప్రోటోకాల్ దర్శనం కోసం ప్రత్యేకంగా క్యూలైన్లు నిర్మిం చారు. ఉత్తర ద్వారం వద్ద సాధారణ ఉచిత క్యూలైన్‌తో పాటు రూ.వంద, శీఘ్ర దర్శ నం(రూ.200) క్యూలైన్లను ఏర్పాటు చేశారు. బంగారు దక్షిణావృత శంఖుతీర్థాన్ని శుక్రవారం వేకువజాము మూడున్నర గంటల నుంచి రాత్రి ఆలయ ద్వార బంధనం చేసే వేళ వరకు అంటే రాత్రి పది గం టల వరకు ఇవ్వనున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపురెడ్డి రామకోటిరెడ్డి తెలియజేశారు. శంఖు తీర్థం కోసం దూరప్రాంతాల నుంచి కూడ భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నందున భక్తుల సౌకర్యార్థం శంకుతీర్థ ప్రసాద సమయాన్ని పెంచడంతోపాటు మర్నాడు శనివారం కూడా శంఖు తీర్థ ప్రసాదాలను అందజేయనున్నట్టు ఆయన వివరించారు.

గుట్కా బస్తాలను తగులబెట్టిన అధికారులు

వాటి విలువ రూ.7.50 లక్షలు


గుట్కా బస్తాలను దహనం చేస్తున్న తహసీల్దార్ గోపీకృష్ణ, సీఐ శ్రీనివాసరావు

చీరాలటౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : చీరాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో 2020లో భారీ మొత్తంలో గుట్కా బస్తాలను అప్పటి పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. ఈక్రమంలో అవి అప్పటి నుంచి స్టేషన్‌లోనే మగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో కోర్టు నుంచి అందిన ఆదేశాల మేరకు సీఐ శ్రీనివాసరావు, తహసీల్దార్ గోపీకృష్ణ సమక్షంలో గురువారం మంటల్లో వేసి తగులబెట్టారు. 50 బస్తాల ఈ గుట్కాల విలువ సుమారు రూ.7.50లక్షలు ఉంటుందని సీఐ తెలిపారు. ఎస్సై రాజ్యలక్ష్మి, పోలీస్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనల మేరకు నిర్వహణ సాగాలి

ఈపూరుపాలెం ఎస్సై చంద్రశేఖర్


నోటీసులు ఇస్తున్న ఎస్సై చంద్రశేఖర్

ఈపూరుపాలెం(చీరాలటౌన్), జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలను అనుసరించి మాత్రమే రిసార్ట్స్ నిర్వహణ జరగాలని భిన్నంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఈపూరుపాలెం ఎస్సై అంబటి చంద్రశేఖర్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం స్టేషన్ పరిధిలోని సముద్ర తీరంలోని రిసార్ట్‌లను పరిశీలించారు. ఆయా నిర్వాహకులకు ముందస్తు నోటీసులు జారీ చేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పర్యాటకుల ప్రభావం అధికంగా ఉండనున్నట్లు చెప్పారు. ఈక్రమంలో మద్యం అక్రమ అమ్మకం, పేకాట వంటి వాటిని అనుమతించరాదని హెచ్చరించారు. ఎస్సై వెంట స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

తిరుపతి ఘటనపై ఎమ్మెల్యే ఏలూరి దిగ్ర్భాంతి

పర్చూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : తిరుపతి తొక్కిసలాట ఘటనపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. అరుగురు యాత్రికులు మృతి చెందడంపట్ల ఎమ్మెల్యే ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

13న మండల స్థాయి ముగ్గుల పోటీలు

పర్చూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : సంక్రాతి పండగ సందర్భంగా శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 13 నాగులపాలెంలో మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ ప్రతినిధులు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మెదటి బహుమతిగా రూ.15,116, ద్వితీయ బహుమతిగా రూ.10,116 మూడో బహుమతిగా రూ.5,116 అందజేస్తామని, పోటీల్లో పాల్గొనే వారు ఎంట్రీ ఫీజు రూ. 200 చెల్లించి 11వ తేదీలోపు పేర్లను నమోదు చేయించుకోవాలని కోరారు. వివరాలకు 7673939867, 9928550440 నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

జూడో పోటీలో విద్యార్థినికి రజతం


నజ్మాను అభినందిస్తున్న ఎంఈవో గోపి

యద్దనపూడి (మార్టూరు) జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : యద్దనపూడి జడ్‌పి హైస్కూల్లో 7వతరగతి చదువుతున్న షేక్ నజ్మా సబ్ జూనియర్స్ విభాగంలో నాగార్జున యూనివర్సిటీలో జరిగిన రాష్ట్ర జూడో టోర్నమెంట్ పోటీలలో తృతీయ బహుమతిగా రజత పతకాన్ని సాధించినట్లు హెచ్ఎం దేవేంద్రరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా నజ్మాను ఎంఈవో గోపి అభినందించారు.

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌పై కేసు

మద్దిపాడు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): విద్యార్థినులను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌పై మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుల వివరాల ప్రకారం, మద్దిపాడు మండలం వెంకటరాజుపాలెం పరిధిలో ఉన్న ఓ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విద్యార్థినులను లైంగికంగా వేధిస్తున్నాడు. దీంతో విద్యార్థినులు గురువారం మద్దిపాడు పోలీసులకు ఫిర్యాదుచేశారు.

క్షణికావేశంలో..



చీరాలటౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : జీవితం క్షణభంగురం.. మంచైనా, చెడైనా ఆ క్షణకాలంలోనే జరిగిపోతుంటుంది. ఏదో జరిగిపోయిందన్న బాధలో క్షణికావేశంలో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో చీరాల పరిధిలో ఆత్మహత్యలు గణనీయంగా పెరిగిపోతుండడం అందర్నీ కలచివేస్తోంది. ఆర్థిక, ఆరోగ్య, కుటుంబ కలహాలతో మనుషులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ఆ సమయంలో వారికి సరైన ఓదార్పు ఇచ్చే వారు కరువవడంతో క్షణికావేశంలో బతుకులను బలిపెడుతున్నారు. ఫలితంగా కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్నారు. చిన్న


పాలపర్తి నాగేంద్రం, ఈదర శివ(ఫైల్)

పాటి వివాదాలకు కూడా కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుండడం గమనార్హం. ఒత్తిడి సమయంలో కొంచమైనా ఆలోచన చేసి విముక్తి పొందాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తొందరపాటుతో ప్రాణాలు కోల్పోతున్నారు

మారీడు శ్రీనివాసరావు, వన్‌టౌన్ సీఐ



మనం మనుషులం కావడంతో సమస్యలు సాధారణంగా ఉంటాయి. ఈక్రమంలో ఆత్మీయుల నుంచి మంచి సలహా పొందాలి. లేదా కుటుంబ సభ్యులతో చర్చించి పరిష్కారం పొందాలి. అంతేగానీ క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకొని విలువైన నిండు జీవితాలను కోల్పోతుండడం బాధాకరం.. అవివేకం. ఇలాంటి నిర్ణయాలను విరమించుకోవాలి.

ఉజిలీపేటలో..

ఉజిలీపేటలో బుధవారంరాత్రి ఓ మహిళ బలవన్మరణం చెందింది. పాలపర్తి నాగేంద్రమ్మ(42) నాగేశ్వరరావు దంపతులు. వీరికి ఈశ్వరిదుర్గ, చిన్నమ్మాయి ఇద్దరు కుమార్తెలు. భర్త కుటుంబ బాధ్యతలను విస్మరిస్తుండడంతో నాగేంద్రమ్మ ఇళ్లల్లో పాచి పని చేస్తూ కష్టపడి పెద్ద అమ్మాయిని బీటెక్ మొదటి సంవత్సరం, చిన్న అమ్మాయిని 9వ తరగతి చదివిస్తోంది. సుమారు 20 రోజుల కిందట పెద్ద అమ్మాయి తల్లికి తెలియకుండా మరోవ్యక్తిని ప్రేమ వివాహమాడింది. దీంతో కుటుంబంలో వివాదాలు పెరిగాయి. మనస్తాపం చెందిన నాగేంద్రమ్మ ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

కొత్తపాలెంలో..

చీరాల వన్ టౌన్ స్టేషన్ పరిధిలోని కొత్తపాలెంలో మరో వ్యక్తి బలవన్మరణం చెందాడు. గ్రామానికి చెందిన ఈదర శివ(45) బేల్దారి మేస్త్రీ. ఇతనికి భార్య ఏసుకుమారి, డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న జయపాల్ సంతానం. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఈనెల 2వ తేదీన హైదరాబాద్‌లో పనులకు వెళ్లాడు. అక్కడ సక్రమంగా లేకపోవడంతో బుధవారం ఉదయం తిరిగి వచ్చేశాడు. రాత్రి సమయంలో ఇంటి ప్రాంగణంలో ఉరికి పాల్పడి బలవన్మరణం చెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహానికి గురువారం పోస్టుమార్టం నిర్వహించి అప్పగించారు.


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చుక్కా కృష్ణ

పట్టణంలో..

చీరాల హరిప్రసాద్‌నగర్‌కు చెందిన చుక్కా కృష్ణ కాలుకు నాలుగు రోజుల క్రితం గాయమైంది. దీంతో పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. అయినా ఫలితం లేకపోగా ప్రమాదకరంగా మారడంతో మనస్తాపంతో ఆసుపత్రిలోనే ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. దీంతో తాడు తెగడంతో అప్పటికప్పుడు ప్రాణాపాయం తప్పినా ఆరోగ్యపరిస్థితి ఇబ్బందికరంగా మారింది. దీంతో బంధువులు మరో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

కొండమంజులూరు విద్యార్థుల ప్రతిభ

ఆరుగురికి ఉపకారవేతనాలు

పంగులూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : దీనదయాల్ స్పర్శ యోజన పోటీ పరీక్షలో ఉపకార వేతనం పొందేందుకు కొండమంజులూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు అర్హత సాధించారు. భారత తపాల శాఖ ఈ పోటీ పరీక్ష నిర్వహించింది. ఈ పోటీ పరీక్షలో రాష్ట్ర వ్యాపితంగా 40 మంది విద్యార్థులు ఉపకార వేతనం పొందేందుకు అర్హత సాధించగా అందులో కొండమంజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరుగురు ఉన్నట్లు పాఠశాల హెచ్ఎం ఐ.అణిత తెలిపారు. తమ పాఠశాలకు చెందిన చేతరాజుపల్లి పవన్‌గోపీకృష్ణ, గుడిపాటి పూజలోహిత, అమర అలేఖ్య, సంపగుల ప్రదీప్తి, చొప్పరపు లాస్య, ఎండ్లూరి వర్షశ్రీ ప్రతిభచాటి ప్రభుత్వం నుంచి 6వేల ఉపకార వేతనం పొందనున్నారని తెలిపారు. ఎంపికయిన విద్యార్థులను అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను జిల్లా విద్యాధికారి పురుషోత్తం, ఉప విద్యాధికారి శ్రీనివాసరావు, ఎంఈవోలు నాగభూషణం, వీరాంజనేయులు, ఎస్ఎంసీ ఛైర్మన్ గోలి సంధ్యారాణి, సహదేవుడు, నాగేశ్వరరావు, నరసింహారావు అభినందించారు.


ఉపకార వేతన అర్హత సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మొక్కుబడిగా సాగిన కేంద్ర బృందం పర్యటన

చేనేతరంగ ప్రతినిధులకు అందని సమాచారం

చీరాల, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : దేశ స్థాయిలో ఒకే జిల్లా, ఒకే ఉత్పత్తి నినాదంతో స్థానిక స్థితిగతులను పరిశీలించేందుకు గురువారం చీరాల వచ్చిన కేంద్ర బృందం పర్యటన మొక్కుబడిగా సాగింది. కేంద్ర బృంద సభ్యుల ఇష్‌దీప్, డాక్టర్ దివ్య ఇతర అధికారులతో కలసి షెడ్యూల్ ప్రకారం నిర్దేశిత ప్రాంతాలను సందర్శించేందుకు ఏర్పడిన అవాంతరాలతో జాండ్రపేటలో పలు మగ్గాలను పరిశీలించారు. ఆ మగ్గాలపై తయారయ్యే వస్త్ర వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక చేనేత రంగ ప్రతినిధులకు తగిన సమాచారం లేకపోవడంతో వారు ఎప్పుడు వచ్చి, ఎప్పుడు వెళ్లారో కూడా తెలీలేదని పలువురు చేనేత రంగ ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హ్యాండ్లూమ్ జేడీ కన్నబాబు, డీడీ నాగేశ్వరరావు, ఆర్‌డీడీ భీమయ్య, ఏడీలు వనజ, నాగమల్లీశ్వరరావు, పలువురు చేనేత రంగ ప్రతినిధులు పాల్గొన్నారు.


మగ్గాలను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

'రుణాల.. మాఫీ'యా

(5వ పేజీ తరువాయి)

వీరంతా కలిసి బ్యాంకు సొమ్మును పక్కదారి పట్టించారని విచారణలో వెలుగుచూసింది. నకిలీ సభ్యుల పేర్ల పై ఆస్తుల బదిలీ ప్రక్రియకు వీరు సహకరించినట్లు అధికారుల విచారణలో వెలుగుచూసింది. పల్నాడు ప్రాంతంలో ఇలాంటివి ఎక్కువగా జరిగినట్లు గుర్తించారు. రుణాలు పొందేందుకు నకిలీ ఈసీలు సృష్టించారని పి దుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ నివేదిక ఇచ్చారు. మార్టిగేజ్‌లో కూడా అక్రమా లు జరిగినట్లు సబ్ రిజిస్ట్రార్ విచారణలో తేలింది. పల్నాడు, గుంటూరు జిల్లాలకు చెందిన కొందరు నేతలు జీడీసీసీని అడ్డగోలుగా కొల్లగొట్టినట్లు అధికారులు నివేదికల్లో పేర్కొన్నారు. నల్లపాడు బ్రాంచ్‌లో రూ.70 కోట్ల వర కు రుణాలు మంజూరు కాగా అందులో రూ.53 కోట్లు ఒకే ఒక్క కోల్డ్ స్టోరేజ్‌కి ప్లెడ్జ్ రుణాలు కింద మంజూరు చేశారంటే ఏ స్థాయిలో అక్రమాలు జరిగాయో అర్థం చేసుకోవ చ్చు. నల్లపాడు బ్రాంచ్ అక్రమాలపై విచారణ జరుగుతుండగా గతంలోనే సహకార శాఖ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అక్రమాలకు పాల్పడిన వారిని కూడా త్వరలోనే అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

2022లోనే వెలుగు చూసిన అక్రమాలు

జీడీసీసీలో జరిగిన అక్రమాలపై సహకార కమిషనర్‌కు 2022 అక్టోబరు 6న జిల్లా సహకార అధికారి వీరాచారి నివేదిక అందజేశారు. బినామీ పేర్లతో కొట్టేసిన సొమ్మును వాటాలు వేసుకుని పంచుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మొత్తం సొమ్ములో అగ్రభాగం అప్పటి నేతల జేబుల్లోకి వెళ్లగా, మిగిలిన మొత్తంలో స్థాయిని బట్టి పంపకాలు జరిగిందని సమాచారం. ఈ క్రమంలో అప్పటి జేసీ విచారణ జరిపించాలని ప్రభుత్వానికి లేఖ రాస్తూ సీబీడీ విచారణ జరిపించాలని కూడా పేర్కొన్నారు. అయితే నాటి ప్రభుత్వ పెద్దలు ఆ లేఖను కూడా తుంగలో తొక్కేలా బ్యాంకు అధికారులు, సిబ్బంది పావులు కదిపారు. ఎన్ని అక్రమాలకు పాల్పడితే అంత పెద్ద పోస్టులో కూర్చోపెట్టి వారితో మరిన్ని తప్పుడు పనులు చేయించారు. గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లో ప్రస్తుతం అత్యంత కీలకమైన స్థానంలో ఉన్న చాలామంది అధికారులు కేసుల్లో ఉన్నవారే కావటం గమనార్హం. పైగా అప్పట్లో అక్రమార్కులను వదిలి పెట్టి ఆ అక్రమాలను వెలుగులోకి తెచ్చిన అధికారులను అప్పట్లో కొందరు వైసీపీ ముఖ్య నేతలు ఇబ్బందులు పెట్టారు. ఆ తర్వాత కూడా నల్లపాడు, రెడ్డిపాలెం, పల్నాడు జిల్లాలోని పలు బ్రాంచిల్లో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయి. గత ప్రభుత్వంలో సీనియర్ నేతలు కన్నా లక్ష్మీనారాయణ, ధూళిపాళ్ల నరేంద్ర జీడీసీసీ అక్రమాలపై విచారణ జరిపించాలని పోరాటం కూడా చేశారు.

మొండి బకాయిలు అవేనా?

జీడీసీసీ బ్యాంకుకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో సుమారు రూ.425 కోట్ల వరకు వసూలు కానీ మొండిబకాయిలు ఉన్నట్లు ఆడిట్ నివేదికలు చె బుతున్నాయి. ఇవన్నీ నేతల జేబుల్లోకి వెళ్లినవే అని సహకార శాఖ అభియో గం. అసలు రుణాలు పొందిన వ్యక్తు లు ఎవరో కూడా అధికారులకి తెలియ దు. ఇటువంటి వాటిపై లోతైన విచారణ జరిగితే బొక్కలు వెలుగులోకి రారు.

నకిలీ పాస్ పుస్తకాలతో రూ.5 కోట్లు స్వాహా

(5వ పేజీ తరువాయి)

పాటిమీదిబజారుకు చెందిన సుంకర వెంకటేశ్వర్లు, తురుమెళ్ళ వెంకటసందీప్‌కుమార్ అలియాస్ సందీప్, హనుమాన్‌నగర్ ఐదో లైనుకు చెందిన బత్తుల లక్ష్మీనారాయణ, నడిగడ్డ గ్రామానికి చెందిన నెమలిపురి శ్రీనివాసరావు, నూజెండ్ల మండలం మొలకలూరు గ్రామానికి చెందిన మానం నాగేశ్వరరావు, గుంటూరు ఆర్టీసీకాలనీ ఒకటో లైన్‌కి చెందిన ఆవుల తిరుపతిరెడ్డి అలియాస్ నానిరెడ్డి, ప్రస్తుతం నరసరావుపేటలో ఉంటున్న నాటి మాచవరం విశ్రాంత తహసీల్దారు గడినపూడి లెవిలను అరెస్టు చేశారు. నిందితులను మీడియా ఎదుట హాజరు పరిచి ఎస్పీ సతీష్‌కుమార్ వివరాలు తెలిపారు. నకిలీ పాస్ పుస్తకాలతో సొసైటీల్లో రుణాలు తీసుకునేందుకు ఈ ముఠా ప్రణాళిక రూపొందించి అమలు చేసింది. ప్రభుత్వం రుణమాఫీ ప్రకటిస్తే ఆయా రుణాలు చెల్లించే పని ఉండదని, బ్యాంకులు కూడా పట్టించుకోవని ఈ ముఠా రెండు రకాలైన నేరాలకు పాల్పడిందని ఎస్పీ తెలిపారు. నమోదైన కేసులో సుమారు 30 మంది నిందితులు కలిసి


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

నకిలీ రైతులను ఎంపిక చేసుకుని బ్యాంకులో వారి పేరు మీద రుణాలు తీసుకున్నారని తేలిందని, అయితే వీరిలో 11 మంది నిందితులను గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు.

ఆంధ్రజ్యోతి కథనాలు ఆధారంగా..

ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పశ్చిమ వీరాయపాలెం గ్రామానికి చెందిన ఉన్నగిరి లింగేశ్వరరావు పేరు మీద చిన్నకొండ్రుపాడు సొసైటీలో రూ.6 లక్షల రుణానికి సంబంధించి గత ఏడాది సెప్టెంబరు 18న ప్రతిపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. 2022 ఫిబ్రవరి 23, 24 తేదీల్లో 'ఆంధ్రజ్యోతి జిల్లా ఎడిషన్లో జీడీసీసీలో నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలు పెట్టి రూ.5 కోట్ల స్వాహా' అనే శీర్షికన వరుసగా వార్తా కథనాలు వెలువడగా వాటిని ఆధారంగా చేసుకుని సీఐ శ్రీనివాసరావు ఈ కేసును దర్యాప్తు చేశారు. నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలు, 1బీ, అడంగల్, ఆధార్, పాన్ కార్డులతో వెబ్‌లాండ్ ఎక్కించి రుణాలు తీసుకున్న తర్వాత ఆ వివరాలను వెబ్‌సైట్ నుంచి తొలగించేవారని తమ విచారణలో తేలినట్లు ఎస్పీ తెలిపారు. సీతారామాంజనేయులు నకిలీ పాస్ పుస్తకాలను తయారు చేస్తుండగా, ఆవుల తిరుపతిరెడ్డి ఆధార్ కార్డులో అడ్రస్‌లను మార్చి పాన్ కార్డులను తయారు చేసేవాడన్నారు. నకిలీ రైతులను తిరువీధుల. యోగయ్య, తురుమెల్ల వెంకట సందీప్‌లు సమకూర్చగా వీరికి బొల్లినేడి. రవికుమార్, అప్పటి జీడీసీసీ ప్రత్తిపాడు బ్రాంచ్ మేనేజర్, అప్పటి మాచవరం తహసీల్దారు లేవీ సహకరించేవారన్నారు. కర్రి రవిచంద్రబాబు, ఉన్నగిరి లింగేశ్వరరావు, పండిత నాగరాజు, బత్తిపళంకి వీరయ్య, సరిపల్లి అప్పరాజు, నారు వెంకటరెడ్డిలను నకిలీ రైతులుగా చూపించి రుణాలు తీసుకున్నారు. 54 రుణాల మంజూరు సంబంధించి సుమారు రూ.5 కోట్ల కుంభకోణం జరిగినట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు అనంతరం మిగిలిన నిందితులను కూడా అరెస్టు చేస్తామన్నారు. 11 మందిని అరెస్టు చేసిన సౌత్ డీఎస్పీ మల్లికార్జునరావు, ప్రతిపాడు సీఐ శ్రీనివాసరావు, పెదనందిపాడు, కాకుమాను ఎస్ఐలు మధుపవన్, ఏకనాథ్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

బీజేపీ మండల శాఖ అధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవం

అద్దంకి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలోని మూడు మండలాలకు బీజేపీ మండల శాఖల అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం బంగ్లా రోడ్డులోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారిగా స్వరూపరాణి, సహ ఎన్నికల అధికారిగా రాంపల్లి జగన్నాథశాస్త్రి వ్యవహరించారు. అద్దంకి రూరల్ మండల శాఖ అధ్యక్షుడిగా ఈదా శ్రీనివాసరెడ్డి, కొరిశపాడు మండల శాఖ అధ్యక్షుడిగా గుడిమెట్ల అశోక్‌బాబు, జె.పంగులూరు శాఖ అధ్యక్షుడుగా నార్నె రత్తయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ రామకృష్ణ, రాష్ట్ర ఆర్టిజన్ సెల్ కన్వీనర్‌గా కొండముది బంగారుబాబు, కిసాన్‌మోర్చా జోనల్ ఇంచార్జి పరుచూరి శ్రీనివాసరావు, జాగర్లమూడి యలమందరావు, భావనారాయణ, సుబ్రహ్మణ్యం, కొల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అవీఇవీ

కేఆర్‌కేలో విద్యార్థులకు వెబ్‌నార్



వెబ్‌నార్ కార్యక్రమంలో అధ్యాపకులు

అద్దంకిటౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం వృక్ష, జంతు శాస్త్రం విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు వృక్ష గణితామృతం అనే అంశంపై దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని డిగ్రీ విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా జాతీయ స్థాయి వెబ్‌నార్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా 775 మంది విద్యార్థులు పాల్గొన్నారని అధ్యాపకులు డి.రాజశేఖర్ తెలిపారు. అందులో 46 మంది విద్యార్థులు పరిశోధనా పత్రాలను సమర్పించారని, 20 మంది మౌఖిక ప్రదర్శన కనబరిచారని తెలిపారు. వారిలో ముగ్గురు విజేతలుగా నిలిచారన్నారు. కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాల విద్యార్థులు డీ నిఖిల్, ఇ.లక్ష్మీనరసింహలు మొదటి బహుమతి రూ.2వేలు, సర్టిఫికెట్‌ను పొందారన్నారు. ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.1500, రూ.1000 అతిథి కళాశాల కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్రం ద్వితీయ సంవత్సరం చదువుతున్న సంయుక్త, అనూష, సంధ్య పొందారన్నారు. కార్యక్రమాన్ని అధ్యాపకులు రామకృష్ణతో పాటు డాక్టర్ సీహెచ్ సురేష్‌కుమార్, డాక్టర్ ఎస్‌కే మస్తాన్‌వలి, కొండయ్య శర్మ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మోహనరావు, ఇతర విభాగాల అధ్యాపకులు వారిని అభినందించారు.

నేటి నుంచి ఒంగోలు జాతి గిత్తల ప్రదర్శన

పర్చూరు. జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండగ సందర్భంగా ఈ నెల 10వ తేదీ నుంచి అన్నంబొట్లవారిపాలెం ఒంగోలు జాతి గిత్తల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కొనకంచి సుబ్బారావు తెలిపారు. దివంగత గోరంట్ల రత్తయ్యచౌదరి ప్రాంగణంలో నిర్వహించే జాతీయ స్థాయి ఒంగోలు జాతి గిత్తల బల ప్రదర్శన పోటీలు 16వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. 10న 4 పళ్ల విభాగంలో, 11న 6 పళ్ల విభాగంలో, 12న న్యూకేటగిరీ విభాగంలో, 13న సబ్‌జూనియర్స్ విభాగంలో, 14న జూనియర్స్ విభాగంలో, 15న సీనియర్స్ విభాగంలో, 16న పోలు రాదా విభాగంలో పోటీలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు జాతి పశుపోషకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు

ముక్కోటి ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు


విద్యుత్ దీపాలతో అలంకరించిన రంగనాయక స్వామి దేవాలయం

అద్దంకి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని కాకానిపాలెంలో రంగనాయక స్వామి దేవాలయంలో శుక్రవారం జరిగే ముక్కోటి ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వైకుంఠ ఏకాదశిని కాకానిపాలెంలో వైభవంగా నిర్వహిస్తారు. వేకువ జాము నుంచే భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు అవకాశం కల్పిస్తారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. మిగిలిన ఆలయాల్లో కూడా శుక్రవారం ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేశారు.

జడ్పీ హైస్కూల్‌కు ఎన్‌సీసీ యూనిట్ మంజూరు

మార్టూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మార్టూరు లోని మద్ది సత్యనారాయణ జడ్పీ ఉన్నత పాఠశాలకు ఎన్‌సీసీ యూనిట్ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్) మంజూరయినట్లు ప్రధానోపాధ్యాయులు రూత్‌మెర్సీజాయ్ గురువారం ప్రకటనలో తెలిపారు. చీరాల 23 (ఎ) బెటాలియన్ వారి ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థుల సామర్థ్యం కలిగిన ఎన్‌సీసీ యూనిట్ మంజూరైనట్లు ఆమె తెలిపారు. ఎన్‌సీసీ విద్యార్థులకు కేర్ టేకర్‌గా సోషల్ ఉపాధ్యాయులు ఏ శ్రీనివాసరావు వ్యవహరిస్తారు. 2025-26 విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులు ఎన్‌సీసీలో చేరవచ్చని తెలిపారు. అందుకు సహకరించిన చీరాల కమాండింగ్ ఆఫీసర్ సునీల్ గౌతమ్‌ను హైస్కూలు వ్యాయామ ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, కేర్‌టేకర్ శ్రీనివాసరావు చీరాల కార్యాలయంలో కలిసి అభినందించారు.

ట్రాలీ ఆటో ఢీకొని మోటార్ సైకిలిస్ట్ మృతి

అద్దంకి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : ట్రాలీ ఆటో ఢీకొని మోటార్‌సైకిలిస్ట్ గోపనబోయిన బాలకృష్ణ (42) మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని వేలమూరిపాడుకు చెందిన బాలకృష్ణ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. గురువారం రాత్రి అద్దంకి నుంచి వేలమూరిపాడుకు మోటార్‌సైకిల్‌పై వెళ్తుండగా మార్కెట్ యార్డు సమీపంలో వెనుక నుంచి వచ్చిన ట్రాలీ ఆటో ఢీ కొట్టింది. తీవ్ర గాయాలైన బాలకృష్ణను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.

ప్రపంచ ఖోఖో పోటీలకు శివారెడ్డి

పంగులూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : పంగులూరుకు చెందిన పి.శివారెడ్డి భారత ఖోఖో జట్టుకు ఎంపికయ్యారు. ఈనెల 13 నుంచి 19 వరకు ఢిల్లీలో జరుగనున్న ప్రపంచ ఖోఖో పోటీలలో పాల్గొనే భారత పురుషుల జట్టులో శివారెడ్డి ఆడనున్నారు. శివారెడ్డి పంగులూరులోని ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో శిక్షణ పొంది రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని అనేక పతకాలు సాధించాడు. మన రాష్ట్రం నుంచి ఉమ్మడి ప్రకాశం జిల్లా పంగులూరుకు చెందిన శివారెడ్డి భారత జట్టుకు ఎంపిక కావడం పట్ల ఖోఖో అసోషియేషన్ చైర్మన్ డాక్టర్ గరటయ్య, కార్యదర్శి సీతారామిరెడ్డి, ఆంధ్రా అసోషియేషన్ అధ్యక్షుడు టీఎస్ఆర్‌కే ప్రసాద్, జిల్లా అసోషియేషన్ అధ్యక్షకార్యదర్శులు కుర్రా భాస్కరరావు, కాశీ విశ్వనాథరెడ్డి అభినందించారు.



టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాథ్ తదితరులను ఆహ్వానిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

వనరుల ఉపయోగంతోనే అభివృద్ధి

డాక్టర్ మహేంద్రనాథ్

వేటపాలెం (చీరాల), జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని అభివృద్ధిలో ముందుందామని టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాథ్ అన్నారు. మండల పరిధి లోని పందిళ్లపల్లి జడ్పీ హైస్కూల్‌ను గురువారం ఆయన కూటమి నాయకులతో కలసి సందర్శించారు. ప్రధానంగా సుమారు రూ.2కోట్ల వ్యయంతో నిర్మించిన క్రీడా వికాస కేంద్రం ప్రారంభానికి ముందే మరమ్మతులకు గురి కావడం పట్ల మహేంద్రనాథ్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. నెల రోజుల వ్యవధిలో సదరు ఇండోర్ స్టేడియంకు అవసరమైన మరమ్మతులు చేయించి ప్రారంభించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డాక్టర్ మహేంద్రనాథ్ మాట్లాడుతూ అవసరమైన అదనపు తరగతి గదులు, ఆర్వో ప్లాంట్‌కు మరమ్మతులు చేయించి విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. చీరాల డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఏ.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులతో ఉపాధ్యాయులు మెలగాల్సిన తీరును వివరించారు. మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో ప్రథమ స్థానం సాధించిన 7వ తరగతి విద్యార్థి పృథ్వీ షణ్ముఖేశ్వర్ రూ.2వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన 8వ తరగతి విద్యార్థి సాయి విఘ్నేష్ రూ.1 వెయ్యి నగదు బహుమతులు, సర్టిఫికెట్లును డాక్టర్ మహేంద్రనాథ్ చేతుల మీదుగా అందజేశారు. ముందుగా ఎన్‌సీసీ క్యాడెట్లు అతిథులను సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ ప్రతినిధులు, పలువురు పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి



సీసీ రోడ్డ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

చీరాల, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని కావూరివారి పాలెం పంచాయతీ పాలిపోయినవారి పాలెంలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం టీడీపీ నాయకులు పరిశీలించారు. ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తమ గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి అంతర్గత రోడ్లు నిర్మాణంకు గాను ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10.50లక్షలు మంజూరు చేయించారని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్యే కొండయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. అలానే నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నిర్మాణదారులకు చెప్పారు. కార్యక్రమంలో పలువురు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనర్ కాలువ అభివృద్ధికి శ్రీకారం

- మంత్రి గొట్టిపాటి ఆదేశం
- సొంత నిధులతో పనులు చేపట్టిన నీటి సంఘం వైస్ చైర్మన్ సుబ్బారావు



ఉప్పుమాగులూరులో మైనర్ కాలువను అభివృద్ధి చేయిస్తున్న సుబ్బారావు

బల్లికురవ. జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామంలో పంటలు సాగు చేసిన రైతులు సాగు నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని నీటి సంఘం డీసీ వైస్ చైర్మన్ కక్కెర సుబ్బారావు దృష్టికి రైతులు తీసుకు వెళ్లారు. ఆ విషయాన్ని అయన మంత్రి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లి ఆయన ఆదేశాలతో గురువారం సుబ్బారావు సొంత నిధులు వెచ్చించి పసుమర్రు మేజర్ కాలువ నుంచి వెళ్లే ఉప్పుమాగులూరు మైనర్ కాలువ అభివృద్ధి పనులను ప్రారంభించారు. రైతులు మిర్చి, పొగాకు, వరి పంటలు సాగు చేయగా మేజర్ ద్వారా వచ్చే నీరు కాలువలో చిల్ల కంప ఉండడంతో ముందుకు కదలడం లేదు. దీంతో డీసీ వైస్ చైర్మన్ సహకారాంతో మైనర్ కాలువలో ఉన్న పూడిక పనులు శరవేగంగా చేపడుతున్నారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో రైతులు, మరియు టీడీపీ నేతలు దేవినేని నరేంద్ర, అమరనేని వినోద్ పాల్గొన్నారు.

యానాదుల సమస్యలపై సమగ్ర నివేదిక

తహసీల్దార్ పార్వతి



కోటేశ్వరరావు కాలనీలో వివరాలు సేకరిస్తున్న తహసీల్దార్ పార్వతి, అధికారులు

వేటపాలెం (చీరాల), జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : జంగిలి కోటేశ్వరరావు కాలనీలో ఎస్టీ యానాదుల సమస్యల పరిష్కారంపై సమగ్ర నివేదికను తయారు చేసేందుకు తహసీల్దార్ పార్వతి, రెవెన్యూ బృందం గురువారం ఆ కాలనీలో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలోని ఇళ్ల శిథిలావస్థకు చేరాయని, వాటిని పునఃనిర్మించాలి, అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణం పూర్తి చేయాలని, ఒక్కో ఇంటిలో రెండు, మూడు కుటుంబాలు ఉంటున్నాయని, అలాంటి వారికి నివేశన స్థలాలు, నూతన గృహ నిర్మాణాలు మంజూరు చేయాలని కోరుతూ దళిత బహుజన రీసోర్స్ సెంటర్ అధ్యక్షుడు దార కోటేశ్వరరావు తదితరులు అర్జీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ల ఆదేశాల మేరకు తహసీల్దార్ పార్వతి, 9 మంది వీర్వోలు, వీఎస్‌లు టీంలుగా కాలనీలో అన్ని కుటుంబాల వారితో మాట్లాడి సమాచారం సేకరించారు. సమగ్ర నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని పార్వతి తెలిపారు.

విద్యార్థినులకు నగదు ప్రోత్సాహకం



బాలికలకు నగదు ప్రోత్సాహన్ని అందజేస్తున్న ఏపీజీబీ మేనేజర్ వెంకటేశ్వర్లు

అద్దంకి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : విద్యాభివృద్ధికి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రోత్సాహన్ని అందిస్తోందని బ్యాంక్ అద్దంకి శాఖ చీఫ్ మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు. అద్దంకిలోని ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 6, 7, 8 తరగతులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులు జి.తేజశ్వని, అంకం జేస్సీ గ్రేస్, కొలకలూరి ఏంజిల్ జాయ్స్‌కు గురువారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అద్దంకి శాఖ ద్వారా ప్రగతి విద్యాజ్యోతి స్కాలర్‌షిప్ ద్వారా ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున ప్రోత్సాహక నగదును ఆయన అందజేశారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయులు ఫాతిమా



ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న ఐక్య వేదిక సభ్యులు

అద్దంకిటౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : భారతదేశ మొట్టమొదటి ముస్లిం ఉపాధ్యాయిని ఫాతిమా షేక్ ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయురాలని హెచ్‌ఎం డోలా సువర్ణ పద్మావతి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, అండ్ మైనార్టీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయిని ఫాతిమా షేక్ 194వ జయంతి కార్యక్రమం హెచ్‌ఎం సువర్ణ పద్మావతి అధ్యక్షతన జరిగింది. ముందుగా ఫాతిమా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ ఆ రోజులలో మహిళలకు విద్య నేర్పుతున్నానే కారణంతో జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలేను వెలేసినప్పుడు వారికి ఫాతిమా, సోదరుడు ఉస్మాన్ ఆశ్రయం కల్పించారన్నారు. వారివద్ద విద్య నేర్చుకున్న ఫాతిమ ఆ క్రమంలోనే జ్యోతిరావ్ పూలే దగ్గర విద్య నేర్చుకొని సావిత్రిబాయితో పాటు మొదటి ముస్లీం మహిళ ఉపాధ్యాయురాలుగా అనేక మందికి విద్య నేర్పించి అనేక సేవా, ఉద్యమ కార్యక్రమాలల్లో పాల్గొన్న ఆదర్శ ప్రాయురాలు ఫాతిమా అన్నారు. ఆ మె జయంతి జరుపుకోవడం అందరి బాధ్యత అన్నారు. అనంతరం 9 మంది మహిళ ఉపాధ్యాయులను ఐ క్య వేదిక సభ్యులు శాలువలతో సత్కరించి సన్మానించారు.

కార్యక్రమంలో విద్వాన్ జ్యోతి చంద్ర మౌళి, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ తాళ్ళూరి బాబూరావు, ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు



ఉపాధి సిబ్బందిని హెచ్చరిస్తున్న ఎంపీడీవో కుసుమకుమారి

బల్లికురవ, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : గ్రామాలలో జరిగే ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎంపీడీవో కె.కుసుమకుమారి హెచ్చరించారు. గురువారం ఉపాధి పథకం సిబ్బందితో ఎంపీడీవో మాట్లాడారు. గ్రామాలలో పనులకు రాని వారికి బోగస్ మస్టర్లు వేసి క్షేత్ర సహాయకుల వద్ద నగదు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని ఎక్కడైనా ఇలాంటివి బయటపడితే శాఖ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి సిబ్బంది టీఏ మధ్య ఘర్షణ జరిగిందని వచ్చిన ఫిర్యాదుపై ఎంపీడీవో విచారణ జరిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి విధుల నుంచి తప్పిస్తామన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి ఏపీవీ రమాదేవి పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా మహాలక్ష్మి అమ్మవారి కొలుపు



చందలూరులో మహాలక్ష్మి అమ్మవారి కొలుపు ఉత్సవంలో భాగంగా శక్తి స్థలం వద్ద పూజలు చేస్తున్న వేద పండితులు

పంగులూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందలూరు గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి కొలుపు మహోత్సవ పూజా కార్యక్రమాలు రెండవ రోజు గురువారం రాత్రి వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారు కొలువు దీరిన పీఠం వద్ద నుంచి గ్రామ బండారి, పసుపు కుంకుమలన తోడ్కొని మేళతాళాలతో శక్తి స్థలానికి చేరుకుని పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచన, శక్తి ఆవాహన, ధ్యానం, మూలమంత్ర అనుష్ఠానం, మంత్ర పుష్పం, హారతి, ప్రసాద వినియోగాన్ని గావించారు. పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ముత్తయిదువలకు పంచ మాంగళ్యాలను పంపిణీ చేశారు. బ్రహ్మశ్రీ వేదమూర్తివర్యులు చల్లా సత్యనారాయణ శాస్త్రి, యజ్ఞావద్దుల పద్మనాభ శర్మ, వారణాసి సత్యగణేష్ తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు శక్తి కొలుపు జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. వందల సంఖ్యలో మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్న రోటరీ గవర్నర్, క్లబ్ ప్రతినిధులు

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

పంగులూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముప్పవరం గ్రామంలోని ఎయిడెడ్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్‌చౌదరి సైకిళ్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు వారి ఆధ్వర్యంలో ఐదుగురు పాఠశాల బాలికలకు గురువారం సైకిళ్లను అందచేజేసిన అనంతరం పంగులూరులో వెంకటేశ్వరస్వామి పాదాల వద్ద భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలను రోటరీ గవర్నర్ శరత్‌చౌదరి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ పంగులూరు అధ్యక్షుడు షేక్ కాలేషావలి, కార్యదర్శి డాక్టర్ వీరనారాయణ, క్యాంప్ ఇన్‌చార్జి వీరరాఘవయ్య, గవర్నర్ అసిస్టెంట్ సింగారావు, రాయిణి రామారావు, గరిమిడి జగన్మోనరావు, హెచ్‌ఎం ప్రసాద్, రాయిణి సుబ్బారావు, గుర్రం ఆంజనేయులు, మార్టూరు, పంగులూరు క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నైపుణ్య శిక్షణకు ఆహ్వానం

చీరాల, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ పరిధిలో వివిధ రకాల గృహ సేవలకు సంబంధించి పనిచేసేవారికి వారి, వారి విభాగాల్లో శిక్షణ ఇచ్చి జీవనోపాధి కలించనున్న నేపథ్యంలో ఆసక్తి గలవారు తమ పేర్లను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా విభాగంలో నమోదు చేసుకోవాలని కమిషనర్ అబ్దుల్ రషీద్ గురువారం తెలిపారు. గృహ సేవలకు సంబంధించి ప్లంబర్లు, కార్పెంటర్‌లు, ఏసీ, గీజర్, టీవీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషీన్ తదితరాల రిపేర్లు, బ్యూటీషియన్ (మహిళల, పురుషులు) అందించేవారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడంతో పాటు సర్టిఫికెట్ ఇచ్చి, జీవనోపాధి కూడా కల్పిస్తారని తెలిపారు. అర్హత గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేరు నమోదుకు వచ్చేవారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, పాన్ కార్డు జిరాక్స్‌లు తీసుకురావాలన్నారు. ఇతర వివరాలకు 7901610251, 7901610245. 7901610228 నెంబర్‌లలో సంప్రదించాలని సూచించారు.

సేవా కార్యక్రమాల్లో రోటరీది కీలక భూమిక

క్లబ్ గవర్నర్ శరత్ చౌదరి

పంగులూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ వ్యాప్తంగా సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ కీలక భూమిక పోషిస్తున్నదని 3150 గవర్నర్ శరత్‌చౌదరి అన్నారు. స్థానిక రోటరీ భవన్‌లో గురువారం క్లబ్ గవర్నర్ శరత్‌చౌదరి విలేకరులతో మాట్లాడారు. పంగులూరు రోటరీ క్లబ్ నిర్వహిస్తున్న ప్రాజెక్టులను గవర్నర్ అభినందించారు. వసతుల కల్పనలో భాగంగా పాఠశాల విద్యార్థులకు బెంచీలను సమకూర్చడం, సచ్ఛమైన తాగునీరు అందించడంతో పాటు విద్యార్థులకు సైకిళ్లను సమకూర్చడం, పేదల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహించి చికిత్సలు చేయించడం, మహిళల స్వయం ఉపాధి కోసం కుట్టుమిషన్లు పంపిణీలాంటి కార్యక్రమాలు పంగులూరు క్లబ్ నిర్వహించిదని తెలిపారు. కాళ్లు, చేతులు లేనివారికి కృత్రిమ అవయవాలు సమకూర్చే కార్యక్రమం ఈ నెల 11, 12 తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు శరత్‌చౌదరి తెలిపారు. సమావేశంలో రోటరీ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు షేక్ కాలేషావలి, డాక్టర్ బత్తుల వీరనారాయణ, క్యాంప్ ఇన్‌చార్జి వీరరాఘవయ్య, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

500 లీటర్లు బెల్లం ఊట ధ్వంసం

చీరాలటౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : చీరాల రామనగర్ పరిధిలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా సారా తయారీకు ఉపయోగించే 500 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని సీఐ నాగేశ్వరరావు తెలిపారు.

ఇనుప రాడ్డుతో దాడి

- పాతకక్షల నేపథ్యంలో ఘటన
- కేసు నమోదు

ఈపూరుపాలెం(చీరాలటౌన్), జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : పాత కక్షల నేపథ్యంలో వ్యక్తి మరికొందరు ఇనుప రాడ్డుతో దాడిచేసిన ఘటనపై ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. మండల పరిధిలోని వాడరేవు గ్రామానికి చెందిన పిక్కి కొర్లయ్యకు అదే గ్రామానికి చెందిన చేపల మహేందర్‌కు పాత కక్షలు ఉన్నాయి. ఈక్రమంలో బుధవారం గ్రామంలోని ఓ కూల్‌డ్రింక్ షాపు వద్ద కొర్లయ్య డ్రింక్ తాగుతుండగా ఉద్దేశ్య పూర్వకంగా వచ్చిన మహేందర్, గరికిని యాకోబు, నవీన్, పారా చిట్టి ఇనుప రాడ్డుతో తలపై దాడి చేశారు. దీంతో రక్త గాయాలతో చీరాల ఏరియా వైద్యశాలలో బాధితుడు చికిత్స పొందగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

మార్టూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : ముందస్తుగా సంక్రాంతి పండుగ వేడుకలను గురువారం మార్టూరులో శ్రీహర్షిణి విద్యా సంస్థలో, రాయల్ స్కూల్లో ఉపాధ్యాయినులు, విద్యార్థినులు ఉల్లాసంగా నిర్వహించారు. రాయల్ స్కూల్లో స్కూలు ఆవరణ అంతా ప్రత్యేకంగా ముగ్గులతో తీర్చిదిద్దారు. శ్రీహర్షిణి విద్యాసంస్థలో చిన్నారులపై తల్లిదండ్రులు భోగి పండ్లు పోశారు. రకరకాల ముగ్గులు వేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులను పంచిపెట్టారు. యద్దనపూడి మండలం యనమదల ప్రాథమికోన్నత పాఠశాలలో సంప్రదాయ దుస్తులతో చిన్నారులను ఉపాధ్యాయినులు అందంగా అలంకరించారు. హరిదాసులు వేషం, వేంకటేశ్వర స్వామి వేషధారణలో విద్యార్థుఉల ఆకట్టుకున్నారు. హెచ్‌ఎం లక్ష్మీ భవాని ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.


విద్యార్థులకు ముగ్గులు, క్రికెట్ పోటీలు

చినగంజాం : పెదగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గులు, క్రికెట్ పోటీలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి హెచ్‌ఎం డి.నారాయణరెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని అన్నారు. పాఠశాలలోని బాలికలకు రంగవల్లులు, బాలురుకు క్రికెట్ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఆసోది సుదర్శనరెడ్డి, పీడీ ఎం.అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు ఎన్.రమణమూర్తి, ఎన్.శ్రీరమణ, జి.హవీలదేవి, డి.ఆశాలత, బి.నాగేశ్వరరావు, ఎ.వీరాచారి, బి.చెంచురెడ్డి, కే.నాగరాజు, ఎసుబ్బరాజు, షేక్.సుభానిబాషా, ఎం.రవిచంద్రరామ్, టి.వినయ్‌కుమార్, డి.సుబ్బారావు, రికార్డు అసిస్టెంట్ కుమార్ పాల్గొన్నారు.

ఇంకొల్లు : ఎంఆర్ఆర్ ప్రకాశం హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు. చిన్నారులపై భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చిలుకూరి శ్రీధరరావు, శివప్రసాద్, ప్రిన్సిపాల్ అంకబాబు, ఆస్సీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శ్రీహర్షిణిలో చిన్నారులపై భోగి పండ్లు పోస్తున్న ఉపాధ్యాయినులు



సూక్ష్మ సేద్యానికి సబ్సిడీలు

'ఆంధ్రజ్యోతి'తో ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు

వివరాలు 4

విద్యాలయాల్లో ఆకట్టుకున్న ముందస్తు వేడుకలు

సంక్రాంతి సంబరం

తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా వస్త్రధారణ.. కనుమరుగవుతున్న హరిదాసుల వేషధారణ.. చూడముచ్చటైన ముగ్గుల మధ్య గొబ్బెమ్మలు.. బొమ్మల కొలువు.. భోగి మంటలు.. పొంగళ్లు పొంగించడం.. అందంగా తీర్చిదిద్దిన పశువులకు పూజలు అబ్బో సంక్రాంతి ముందే వచ్చిందా అన్న రీతిలో జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ముందస్తు పండగ సంబరాలు అంబరాన్ని తాకాయి. శుక్రవారం నుంచి ఈ నెల 19వ తేదీ వరకు విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు ప్రకటించగా, ముందు రోజు గురువారం ఈ వేడుకలు జరిగాయి. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు పట్టువస్త్రాలు ధరించడంతో నూతన శోభ సంతరించుకుంది. పల్లెవాసుల జీవన విధానం, వ్యవసాయ పనిముట్లు, రచ్చబండ, పొంగళ్లు, కోడిపందేల తదితర కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే చిన్నారులకు భోగిపండ్లు పోసి భోగి పండుగ విశిష్టతను తెలియచేయడంతోపాటు పాటలు, నృత్యాలతో సంక్రాంతి గొప్పతనాన్ని అర్థమయ్యే రీతిలో ప్రదర్శనలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు రంగవల్లులు, నృత్యాలు, గాలిపటాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు.

- ఆంధ్రజ్యోతి బృందం



సంగం : ఉన్నత పాఠశాలలో భోగి మంట చుట్టూ పండరి భజన వేస్తున్న విద్యార్థులు



సోది చెబుతానమ్మ సోది : కందుకూరులోని టీఆర్ఆర్ ప్రభుత్వ కాలేజీలో ఓ విద్యార్థి వేషధారణ



నెల్లూరు : గుడిసె సెట్టింగ్ మధ్య పండుగ సంబరం

నేటి నుంచి సెలవులు

నెల్లూరు (విద్య) : జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు శుక్రవారం నుంచి 19వ తేదీ వరకు సెలవులు ప్రకటించినట్లు డీఈవో డాక్టర్ ఆర్.బాలాజీరావు ఒక ప్రకటనలో తెలిపారు. పండుగ అనంతరం ఈ నెల 20వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ముగిసిన 'పోలీసు' పరీక్షలు

- 4,692 మందికి 3,334 మంది హాజరు
- చివరి రోజు ఐజీ పరిశీలన

4



నెల్లూరు : రంగనాథస్వామి సన్నిధిలో సిద్ధమైన ఉత్తర ద్వారం

నేడు ముక్కోటి ఏకాదశి

వైష్ణవాలయాల్లో భారీ ఏర్పాట్లు

వేకువ నుంచే వైకుంఠనాథుడి దర్శనం

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) పర్వదినం కోసం జిల్లాలోని ప్రముఖ వైష్ణవాలయాల్లో భారీ ఏర్పాట్లు చేశారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించేలా పాలక మండళ్లు ఏర్పాట్లు చేశాయి. ప్రత్యేక క్యూలైన్లు, భక్తులకు ఉచిత ప్రసాదాలు, తాగునీరు అందించేలా సర్వం సిద్ధం చేశారు. పోలీసులు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. నెల్లూరులోని తల్పగిరి రంగనాథస్వామి, మూలాపేట వేణు గోపాలస్వామి, వేదగిరి లక్ష్మీ నృసింహ స్వామి ఆలయాల్లో, శబరి శ్రీరామ క్షేత్రం, బాలాజీనగర్ సీతారామ మందిరంలో ఉత్తర ద్వార దర్శనం కోసం ప్రత్యేక సెట్టింగ్‌తో ఏర్పాట్లు చేశారు.



రంగనాథస్వామి ఆలయం ముందు చలువ పందిళ్లు

వీఎస్‌యూ పరీక్షల విభాగం తీరిది!

ఫలితాల విడుదలలో గందరగోళం ● విద్యార్థుల గగ్గోలు

అంతా పాస్.. అయ్యో తుస్!


విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పరీక్షల విభాగంలో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి, సర్టిఫికెట్ల జారీ తదితర అంశాల్లో రోజుకో వివాదం రేగుతోంది. వర్సిటీ ఉన్నతాధికారులు మాత్రం అసలేం జరగనట్లుగా నిమ్మకుండి పోతుండటం విమర్శలకు తావిస్తోంది. చదువు పూర్తయిన విద్యార్థులు, తల్లిదండ్రులు నిత్యం యూనివర్సిటీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ సర్టిఫికెట్లు అందక అధికారులతో, సిబ్బందితో వాదనలకు దిగడం నిత్యకృత్యంగా మారిపోతోంది.

నెల్లూరు (విద్య), జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయాన్ని వివాదాలు వెంటాడుతూనే ఉన్నాయి. తాజాగా పరీక్షల విభాగం తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటోంది. డిగ్రీ, పీజీ ఏదైనా అకడమిక్ క్యాలెండర్ ప్రకారం పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడించాలి. ప్రధానంగా న్యాక్ వంటి గుర్తింపు కలిగిన వర్సిటీ పరీక్షలు నిర్వహించిన నెలరోజుల్లోపే ఫలితాలను ప్రకటించాల్సి ఉంటుంది. పరీక్షల నిర్వహణకు సంబంధించి టైం టేబుల్ వెల్లడి, ఫలితాల ప్రకటన, రీవాల్యూయేషన్ వంటి అంశాల వరకు ప్రతి దానిలో కూడా తీవ్రం జాప్యం చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అనుభవం లేని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు పనిచేయడంతో నిత్యం ఈ విభాగం వివాదాలకు నిలయంగా మారిందని అధ్యాపకులే చెబుతుండటం గమనార్హం. వర్సిటీ ఉపకులపతి (వీసీ)తో ఇటీవల జరిగిన సమావేశాల్లో సైతం ఈ అంశాలను ప్రస్తావించినట్లు తెలిసింది. పరీక్షల నియంత్రణాధికారి, పీజీ విభాగపు అదనపు పరీక్షల నియంత్రణాధికారి చర్యలతో తాము ఇబ్బందులు పడుతున్నామని, విద్యార్థులకు సమాధానం కూడా చెప్పలేకపోతున్నామని వీసీ దృష్టికి తీసుకెళ్లినట్లు పలు కళాశాలల కరస్పాండెంట్లు తెలిపారు. వర్సిటీ కళాశాలలో సైతం గతేడాది ప్రవేశాలు జరిపిన 4వ సంవత్సరం యూజీ హానర్స్ విత్ రీసెర్చ్ ఫలితాల కోర్సు పూర్తి చేసి 9 నెలలు గడుస్తున్నా ఫలితాలు విడుదల చేయలేదు.



● అక్రమాలకు అడ్డాగా...

వర్సిటీలోని పరీక్షల విభాగం అక్రమాలకు అడ్డాగా మారిపోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పరీక్షల్లో పాస్ చేయిస్తామని చెప్పి వసూళ్లకు పాల్పడే దళారులు, పరీక్షల్లో ఒకరికి బదులు మరొకరితో రాయిస్తున్న ఉదంతాలు ఇటీవల అధికమయ్యాయి. తాజాగా ఎంపీఈడీ పరీక్షల్లో నలుగురు వ్యక్తులు వేరొకరి బదులు పరీక్ష రాస్తూ పట్టు బడటంతో అందరూ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అయితే వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిన అధికారులు మాత్రం అంతర్గత కమిటీ వేసుకుని క్రిమినల్ చర్యలకు పాల్పడిన వారిని సాధారణ విద్యార్థుల మాదిరిగానే డీబార్ చేయడం విమర్శలకు తావిస్తోంది. ఈ ఘటనలో పెద్దఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగాయన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా గతంలో ప్లేగియారిజం చేసి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడి యూనివర్సిటీలో ఉద్యోగం పొందిన ఓ అధ్యాపకుడికి వర్సిటీ వ్యవహారాల్లో ఎలాంటి బాధ్యతలు అప్పగించకూడదు. అయితే అధికారులు మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా పరీక్షలకు సంబంధించిన ఫీజులను నిర్ణయించే కమిటీ, మాల్ ప్రాక్టీస్‌లను గుర్తించే కమిటీల్లో బాధ్యతలు అప్పగించడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో వర్సిటీ అధికారులకే తెలియాలి.



తొలుత పాస్ అయినట్లు వచ్చిన ఫలితాలు | తర్వాత ఫెయిల్ అయినట్లు వచ్చిన ఫలితాలు

● గందరగోళంగా ఫలితాలు..

ఎంబీఏ, ఎంసీఏ, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, బీపీఈడీ, ఎంపీఈడీ మొదటి సెమిస్టర్ రీవాల్యూయేషన్ ఫలితాలను డిసెంబర్ రెండో వారంలో విడుదల చేశారు. ఈ సమయంలో ఆయా విద్యార్థులు మూడో సెమిస్టర్ పరీక్షలు రాస్తుండటం విశేషం. మొదటి సెమిస్టర్‌లో ఫెయిల్ అయిన వారికి డిసెంబరు చివరివారం వరకు ఫీజులు కట్టుకునే అవకాశం ఉంటుంది. అయితే అనేకమంది రీవాల్యూయేషన్‌లో ఫలితాలు చూసుకుని తాము పాస్ అయిపోయామని ఫీజులు కూడా కట్టలేదు. కొన్నిరోజుల తరువాత సెమిస్టర్ ఫీజు కట్టే చివరి తేదీన వర్సిటీ అధికారులు మరోసారి మొదటి సెమిస్టర్ రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసి అనేకమందిని ఫెయిల్ చేశారు. దీంతో ఇప్పుడు పరీక్షకు ఫీజు కట్టుకునే అవకాశం లేక విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరికొంతమంది విద్యార్థులకు

- మిగతా 4లో..

చెన్నకేశవా నీకు దిక్కెవరు?

పరాధీనమవుతున్న ఆలయాల భూములు

వైసీపీ నేతల అక్రమ కట్టడాలు

ఆక్రమణలపై ప్రశ్నించిన వారిపై దాడులు

మేల్కొకుంటే విలువైన మాన్యం పరులపాలు

విరూపాక్ష.. ఏది నీకు రక్ష!?

ముత్తుకూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : కోట్ల రూపాయల ఆస్తులున్న విరూపాక్ష స్వామి దేవాలయ భూములకు రక్షణ కరువైంది. కొలిచిన వారిని కరుణించే చెన్నకేశవ స్వామికి చెందిన భూములూ ఆక్రమణకు గురవుతున్నా కాపాడే దిక్కెవరో తెలియని దైన్యస్థితి మండలంలోని ఈపూరులో నెలకొన్నది. చెన్నకేశవ స్వామి ఆలయానికి 150 ఎకరాల మెట్ట, 17 ఎకరాల మాగాణి భూములు ఉండగా, విరూపాక్ష స్వామి ఆలయానికి 174 ఎకరాల మెట్ట, 8 ఎకరాల మాగాణి భూములు ఉన్నాయి. రూ.కోట్ల విలువచేసే భూములున్నా ఈ ఆలయాలకు నిత్యధూప దీప నైవేద్యం కరువైంది. గత వైసీపీ పాలనలో కాదేది ఆక్రమణలకు అనర్హం అన్నట్టుగా ఆ పార్టీ నాయకులే దేవుడి భూములనే యథేచ్ఛగా ఆక్రమించుకున్నారు. ఐదేళ్లలో తమను అడిగేవారు లేరంటూ అక్రమంగా విరూపాక్ష స్వామి, చెన్నకేశవ స్వామి దేవస్థానాలకు చెందిన భూములను ఆక్రమించి పశువుల పాకలు, గడ్డివాములతోపాటు ఏకంగా అక్రమ కట్టడాలే నిర్మించేశారు. ఇదేమని అడిగిన వారిని అధికార బలంతో భయపెట్టి బెదిరించారు. ఈపూరులో రోడ్డు వెంబడి సర్వే నెంబరు 605లో విరూపాక్ష స్వామి, చెన్నకేశవస్వామి దేవస్థానాలకు 14, 15 ఎకరాల విలువైన భూములు ఉన్నాయి. గతంలో ఈ భూములను ఇతర భూములతో కలిపి దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో వేలం పాట నిర్వహించి సాగు చేసుకునేందుకు అప్పగించేవారు. వేలంలో ఈ భూములు దక్కించుకున్న వారు పశువులు మేపుకునేందుకు, సాగు చేసుకునేందుకు మాత్రమే వాడుకుంటూ దేవదాయ శాఖకు వేలం మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. భూముల స్వరూపాన్ని మార్చేందుకు, నిర్మాణాలు చేపట్టకూడదు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీ నేతల కన్ను విలువైన ఈ దేవదాయ శాఖ భూములపై పడ్డాయి. ఈపూరు గ్రామంలో ప్రధాన కూడలిలో రోడ్డు వైపు ఉన్న భూములను ఆక్రమించేందుకు సిద్ధమయ్యారు. తొలుత గడ్డివాములు, పశువుల పాకలతో మొదలైన ఆక్రమణలు, క్రమేపీ తాత్కాలిక అంగళ్ల ఏర్పాటుకు పాకాయి. ఎవరు అడగరు అన్న ధైర్యంతో కొద్దిరోజుల తర్వాత ఏకంగా కట్టడాలు నిర్మించి ఇళ్లు వేసుకున్నారు. అప్పటి నుంచి ఈ భూములు ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. ప్రస్తుతం ఏకంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోవడంతో పాటు ఇంటి పన్నులు చెల్లింపులకూ సిద్ధమయ్యారు. ఇప్పటికైనా దేవదాయ శాఖ అధికారులు మేల్కొని ఆక్రమణలను తొలగించేందుకు కఠిన చర్యలు తీసుకోకపోతే రూ.కోట్ల విలువ చేసే దేవదాయ భూములు ఆక్రమణ దారుల చేతుల్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉంది.



ఆలయాల స్థలంలో వెలసిన దుకాణాలు



కోట్ల విలువైన భూములు ఆక్రమించేశారు



ఈపూరులో రోడ్డు వెంబడి రూ.కోట్లు విలువైన దేవాలయ భూములను ఆఆక్రమించేశారు. పశువులను మేపుకునేందుకు షెడ్లు వేసుకుంటామన్న సాకుతో అక్రమ కట్టడాలు చేపట్టారు. వీటిని అధికారులు వెంటనే తొలగించాలి. లేని పక్షంలో విలువైన దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతాయి.

- ఉడతా వెంకయ్య, ఈపూరు

చర్యలు తప్పవు

నిబంధనలను అతిక్రమించి ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవు. పశువుల కోసం వేసిన షెడ్లను వేలం వ్యవధి పూర్తిగానే తొలగించాల్సి ఉంటుంది. వేలంలో దక్కించుకున్న భూములను నిబంధనల మేరకే ఉపయోగించుకోవాలి. అక్రమ కట్టడాలు ఉంటే వెంటనే తొలగిస్తాం. దేవదాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

- భాస్కర్, ఈవో



గడ్డివాముల పేరుతో ఆక్రమణల పర్వం


అధికారులు స్పందించాలి



విలువైన దేవుడి భూములను ఆక్రమించేస్తున్నా పట్టించుకునే దిక్కెవరు?. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు విరూపాక్ష, చెన్నకేశవ స్వామి ఆలయాల భూములను ఆక్రమించుకున్నారు. శాశ్వత కట్టడాలతో ఈ భూములు సొంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికారులు తక్షణం స్పందించి అడ్డుకోవాలి.

- నజీర్, ఈపూరు

వలేటివారిపాలెంలో నిత్యం వెలుగులే..!



వలేటివారి పాలెంలో నెలల తరబడి వెలుగుతున్న వీధిలైటు



తహసీల్దార్ కార్యాలయం భవనంపై వెలుగుతున్న ఎల్ఈడీ లైటు

ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభానికి ఉన్న వీధిలైటు రాత్రిపగళు వెలుగుతూనే ఉంది. అంతే గాకుండా తహసీల్దార్ కార్యాల యం భవనం పైన, రైతుభరోసా కేంద్రం భవనం, మండల పరిషత్ కార్యాలయం, గ్రామ సచివాల యం భవనాలపైన, తహసీల్దార్ కార్యాలయం కుడి ప్రక్కన అంగన్ వాడీ కేంద్రం ప్రక్కన వీధిలైటు కూడా నిరంతరం వెలుగుతూనే ఉంది. అలాగే 4వ వార్డులో గత నెల రోజుల నుండి వీధిలైట్లు అన్నీ రాత్రి పగళ్లు వెలుగుతూనే ఉన్నాయి. దీంతో పంచాయతీలపై ఆర్థిక బిల్లుపై భారం పడుతుంది. అయినా సంబంధిత అధికారులు, విద్యుత్ సిబ్బంది తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

- వలేటివారిపాలెం, (ఆంధ్రజ్యోతి)

మోహినిగా మురుయుగొల్పి...



వేణుగోపాలుడు, రంగనాథుడికి మోహినీ అలంకరణ



నెల్లూరులోని రంగనాథ స్వామి, మూలాపేట వేణుగోపాల స్వామి ఆలయాల్లో జరుగుతున్న అధ్యయనోత్సవాల్లో గురువారం శ్రీవారు మోహినీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. విశేష పూజలు, ఆళ్వార్ల ఘోష్టి, దివ్యనాలాయిర ప్రబంధ ఘోష్టి గానం, శాత్తుముర్రై, గోదాదేవికి అభిషేకాలు, ధనుర్మాస పూజలు, తిరుప్పావై పారాయణం జరిగాయి.

- నెల్లూరు (సాంస్కృతికం, ఆంధ్రజ్యోతి)



సూక్ష్మ సేద్యానికి
సబ్సిడీలు

- ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు

నెల్లూరు(వ్యవసాయం), జనవరి 9 (ఆంధ్రజ్యోతి): సాగునీటిని పొదుపుగా వాడుకుంటూ అధిక దిగుబడులను సాధించే దిశగా, రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఇందుకు గాను ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్టు (ఏపీఎంఐపీ) ఆధ్వర్యంలో బిందు, తుంపర్ల సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నది. ఈక్రమంలో చిన్న, సన్నకార రైతులకు 45 నుచి 90శాతం వరకు రాయితీపై అవసర మైన పరికరాలను అందచేస్తున్నది. దీంతో జిల్లాలోని ఎంతోమంది రైతులకు లబ్ధి చేకూరుతోంది. వీటికి సంబంధించిన పూర్తి వివరాలను ఏపీ ఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ బీ శ్రీనివాసులు ఆంధ్రజ్యోతికి వివరించారు.

?: జిల్లాలో బిందు, తుంపర్ల సేద్యం అమలు లక్ష్యం

!: బిందు, తుంపర్ల సేద్యానికి ప్రభుత్వం ఎక్కువ ప్రోత్సాహాన్ని ఇస్తోంది. 2024-25 సంవత్సరానికి 92వేల హెక్టార్లలో అమలు చేయాలని లక్ష్యంగా నిర్ధేశించారు. పరికరాల సరఫరాకు 9 కంపెనీలను ఎంపిక చేశారు.

?: ఎన్ని రిజిస్ట్రేషన్లు జరిగాయి. క్షేత్రస్థాయిలో ఎన్ని హెక్టార్లకు అనుమతి లభించింది.

!: ఇప్పటి వరకు 8412 మంది రైతులు నమోదు చేసుకున్నారు. సుమారుగా 10,277 హెక్టార్ల మేర నమోదైంది. 2304 హెక్టార్లకు సబ్సిడీ అనుమతులు వచ్చాయి. పాతబకాయిలు కూడా ప్రభుత్వం విడుదల చేయనుండగా, అవి నేరుగా రైతుల ఖాతాలకే జమవుతాయి.

?: బిందు సేద్యం రాయితీకి నిబంధనలు

!: ఐదెకరాల పొలం కలిగిన రైతులకు 90శాతం రాయితీతో రూ.2.18 లక్షల వరకు పొందవచ్చు. ఐదు ఎకరాల నుంచి 10ఎకరాలలోపు రైతులకు 70శాతం రాయితీ ద్వారా రూ.3.46 లక్షల వరకు రాయితీ పొందవచ్చు.

?: తుంపర్ల సేద్యం రాయితీ వివరాలు

!: 2.5ఎకరాల పొలం ఉన్న రైతులకు 55శాతం రాయితీతో 30 పైపులు, 5 స్ప్రింక్లర్లు అందుతాయి. 2.5 నుంచి ఐదు ఎకరాలలోపు పొలం ఉన్న రైతులకు 55శాతం రాయితీతో 41పైపులు, 9 స్ప్రింక్లర్లు అందుతాయి. అలాగే 5 నుంచి 10ఎకరాల లోపు రైతులకు 45శాతం రాయితీతో 30 పైపులు, 5 స్ప్రింక్లర్లు, లేదంటే 41 పైపులు 9 స్ప్రింక్లర్లు అందుతాయి.

?: దరఖాస్తు చేసుకోవడం ఎలా..

!: రైతులు తమ పట్టాదారు పాసు పుస్తంతో పాటు ఆధార్, బ్యాంకు పుస్తకం వివరాలతో సమీపంలోని రైతు సేవా కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్లలో నమోదు చేసుకోవచ్చు. రైతు చెల్లించే వాటాను ప్రాజెక్టు డైరెక్టర్, ఏపీ ఎంఐపీ నెల్లూరు, అకౌంటు నెంబరు 917010086607447కు చెల్లించాలి.

పేదపిల్లలకు ఆర్థిక చేయూత

- ఒక్కో విద్యార్థికి రూ.2 లక్షల ఉపకార వేతనం
- ఇప్పటివరకు జిల్లాలో 112 మందికి అందజేత
- ఆదర్శంగా నిలుస్తున్న సీడ్స్ స్వచ్ఛంద సంస్థ

ఆదర్శం

ఉన్నత చదువులు చదివేందుకు పేద విద్యార్థులకు చేయూత అందిస్తోంది సీడ్స్ స్వచ్ఛంద సంస్థ. పదవ తరగతిలో 90 శాతానికిపైగా మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.2లక్షల వరకు ఉపకార వేతనం మంజూరు చేస్తోంది. అంతేకాదు.. అనాథ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడించడమేగాకుండా మహిళల ఆర్థికాభివృద్ధికి సహకరిస్తోంది. అలాగే.. అన్నదాతలను ప్రోత్సహించే దిశగా వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతపై శిక్షణ కూడా అందిస్తోంది సదరు సంస్థ.

- దుత్తలూరు (ఉదయగిరి, ఆంధ్రజ్యోతి)



సీడ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉపకార వేతనాలు పొందిన విద్యార్థులు



దుత్తలూరుకు చెందిన విశ్రాంత ఐఏఎస్ అధికారి రామిరెడ్డి చంద్ర మౌళీశ్వర రెడ్డి తన స్వగ్రామానికి సేవ చేయాలనే తలంపుతో సీడ్స్ స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. సంస్థ ద్వారా రైతులు, మహిళలు, విద్యార్థులకు అనేక సేవలు అందిస్తున్నారు. అనాథ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించడం, పలు రంగాల్లో మహిళలకు శిక్షణ ఇవ్వడం, సాంకేతిక వ్యవసా యంపై రైతులకు అవగాహన కల్పించడం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ తరుణంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అందులో భాగంగా 2022-23 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో 90 శాతం మార్కులకుపైగా సాధించిన విద్యా ర్థులకు ఉపకార వేతనాలను అందజే స్తోంది. అలాంటి విద్యా ర్థులు సంస్థకు దరఖాస్తు చేసు కుంటే వారే స్వయంగా విద్యార్థి ఇంటికెళ్లి కుటుంబ ఆర్థిక పరిస్థి తులు గమనించి ఉపకార వేతనం అందజేస్తారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో రూ.50 వేలు, ద్వితీయ సంవత్సరంలో రూ.50 వేలు ఇస్తారు. అలాగే, బీటెక్ లేదా మెడిసిన్ చదివే విద్యా ర్థులకు ఏడాదికి రూ.25 వేలు చొప్పున నాలుగేళ్లకు రూ.లక్ష అందజేస్తారు. ఇలా మొత్తం రూ.2 లక్షల ఉపకార వేతనాన్ని విద్యార్థికి అందజేస్తారు. ఇప్పటివరకు జిల్లాలో 112 మంది విద్యార్థులకు సీడ్స్ స్వచ్ఛంద సంస్థ అందజేసింది. అర్హులైన వారు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నా అందరికీ ఉపకార వేతనాలు ఇస్తామని నిర్వాహకులు చెబుతున్నారు.

కల సాకారమైంది



పదో తరగతిలో 90 శాతం మార్కులు సాధించా. ఉన్నత చదవులు చదివేందుకు కుటుంబ ఆర్థిక స్తోమత సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నా. ఈ పరిస్థితుల్లో సీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఉపకార వేతనం అందిస్తుందని తెలుసుకొని దరఖాస్తు చేసుకున్నా. తన ప్రతిభను చూసి సంస్థ రూ.2 లక్షల ఉపకార వేతనం మంజూరు చేయడంతో బీటెక్ చదువుతున్నాం.

- కిన్నెర మానస, మర్రిపాడు

సంస్థ సహకారంతో చదువుకుంటున్నా



పదో తరగతిలో 92 శాతం మా ర్కులు సాదించా. ఆ తర్వాత చదివేందుకు ఆర్థిక ఇబ్బం దులు ఎదుర య్యాయి. ఆ సమయంలో సీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఉపకార వేతనానికి దరఖాస్తు చేశా. వారు నా ప్రతిభను గుర్తించి రూ.2 లక్షల ఉపకార వేతనం మంజూరు చేశారు. ప్రస్తుతం బీఎస్సీ బయోటెక్నాలజీ చదువుతున్నాను.

- శానంపూడి గౌతమి, వింజమూరు

విద్యకు దూరం కాకూడదనే!



విద్యలో ప్రతిభ చూపుతూ కుటుంబ ఆర్థిక ఇబ్బం దుల కారణం గా ఉన్నత చదువులు చదవలేని నిరుపేద పిల్లల కోసమే ఉపకార వేతనం అందజేస్తున్నాం. ఆ విద్యార్థుల పురోగతిలో భాగస్వామ్యం కావడం నాకెంతో ఆనందంగా ఉంది. 2008లో సీడ్స్ స్వచ్ఛంద సంస్థ స్థాపించాం. అప్పటి నుంచి రైతులకు పంటల సాగులో సాంకేతిక సలహాలు ఇవ్వడం, మహిళలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తుండటంతో ఉపాధి పొందుతున్నారు. మెట్ట ప్రాంత ప్రజలు ఆర్థికంగా నిలబడేలా చేయడమే నా లక్ష్యం.

- రామిరెడ్డి చంద్రమౌళీశ్వరరెడ్డి, సీడ్స్ వ్యవస్థాపకుడు

సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

నెల్లూరు (హరనాథపురం), జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : బీసీ, కాపు, ఈబీసీ కులాల వారు 2024-2025 ఆర్థిక సంవత్సరానికిగాను సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహ కార సంఘం లిమిటెడ్ అధికారి నిర్మలాదేవి ఓ ప్రక టనలో తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 1328 యూనిట్లు, ఈబీసీ కార్పొరేషన్ ద్వారా 91, కమ్మ కార్పొ రేషన్ నుంచి 100, రెడ్డి కార్పొరేషన్ 140, ఆర్యవైశ్య కార్పొ రేషన్ 41, క్షత్రియ కార్పొరేషన్ 6, బ్రాహ్మణ కార్పొరేషన్ 32, కాపు కార్పొరేషన్ ద్వారా 231 యూనిట్లు మంజూ రైనట్లు పేర్కొన్నారు. అలాగే జనరిక్ మందుల దుకాణాల ఏర్పా టుకు కూడా సబ్సిడీ రుణాలు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. ఎంఎస్ఎంఈ బ్యాంకు లింక్ యూనిట్లకు రూ.25లక్షల లోపు సబ్సిడీతో రుణాలు మంజూరు చేయ నున్నట్లు వివరించారు. జిల్లాలో అర్హత గల బీసీ, ఈబీసీ, కాపు కులాలకు చెందిన లబ్ధిదారులం దరూ తమ రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, ఆదాయ, కుల ధ్రువీకరణ, జనన ధ్రువీకరణ పత్రాలతో ఏపీవోబీఎం ఎంఎస్ పోర్టల్ ఓపెన్ కాగానే నమోదు చేసుకునేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు.

అయ్యో తుస్!

(3వ పేజీ తరువాయి)

అయితే మొదటి సెమిస్టర్ ఫలితాలను రెండోసారి తిరిగి విడుదల చేశారన్న విషయం కూడా తెలియక తాము పాస్ అయిపోయామన్న భ్రమలో ఉన్నారు. అసలు ఒకసారి ఫలితాలు విడుదల చేసిన అధికారులు తిరిగి అవే ఫలితాలను రెండోసారి విడుదల చేయాల్సిన అవసరం ఏమిటని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. వర్సిటీ అధికారుల తప్పిదాలకు తమను బలిచేస్తున్నారని, తమ జీవితాలతో ఆడుకుంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. దీనిపై సంబంధిత పరీక్షల విభాగం అధికారులను సంప్రదించే ప్రయత్నం చేయగా వారు స్పందించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పరీక్షల విభాగాన్ని ప్రక్షాళన చేయడంతోపాటు యూనివర్సిటీ ప్రతిష్ఠను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని విద్యా ప్రముఖులు అంటున్నారు..

వర్సిటీలో ఎలాంటి ఇబ్బందులు లేవు

విశ్వవిద్యాలయంలో ఎలాంటి ఇబ్బందులు లేవు. నేను వీసీగా బాధ్యతలు స్వీకరించి కొంతకాలమే అయినా అన్ని విభాగాలపై అధ్యయనం చేస్తున్నాను. ఏదైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుతా. పరీక్షల ఫలితాలు రెండుసార్లు విడుదల చేశారన్న అంశం నా దృష్టికి రాలేదు. పరీక్షల విభాగం వారితో చర్చించి వివరాలు తెలుసుకుంటాను. ఎలాంటి తప్పులు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటాను. అలాగే మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన వారి వివరాలను ప్రత్యేక కమిటీకి నివేదించాం. కమిటీ నిర్ణయం తీసుకుని చర్యలు తీసుకుంటుంది. తప్పుచేసిన ఎవరినీ ఉపేక్షించేది లేదు. పూర్తిస్థాయి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటా.

- విజయభాస్కర్‌రావు, ఉపకులపతి



బందోబస్తు విధులకు హాజరైన పోలీసు సిబ్బంది

ముక్కోటికి
పటిష్ఠ బందోబస్తు : ఎస్పీ

నెల్లూరు(క్రైం), జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ముక్కోటి ఏకాదశి సందర్భం గా జిల్లాలోని దేవాలయాల వద్ద పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ జీ కృష్ణకాంత్ తెలిపారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బందికి గురువారం నెల్లూరులోని ఓ కల్యాణ మండపంలో ఎస్పీ బ్రీఫింగ్ నిర్వహించారు. దేవాలయాలు, వాటి పరిసరాల్లో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల తాకిడి అధికంగా ఉన్న ఆలయాల వద్ద బ్యారికేడింగ్, క్యూ లైన్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశిత ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్‌కు అనుమతించాలన్నారు. అనుమానిత వ్యక్తుల వివరాలు, వేలిముద్రలు సేకరించాలని ఆదేశించారు. ఆలయాల పాలకమండళ్లు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

మద్యం స్వాధీనం

నెల్లూరులోని పొర్లుకట్ట ప్రాంతంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నాగరాజా అనే వ్యక్తిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నెల్లూరు-1 పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 9 క్వార్టర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ డీ శ్రీధర్, హెడ్‌కానిస్టేబుల్ ఫిరోజ్‌ఖాన్ పాల్గొన్నారు.

ముగిసిన 'పోలీసు' పరీక్షలు

- 4,692 మందికి 3,334 మంది హాజరు
- చివరిరోజు ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పరిశీలన

నెల్లూరు(క్రైం), జనవరి 9 (ఆంధ్రజ్యోతి): పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన దేహదారుఢ్య పరీక్షలు గురువారంతో ముగిశాయి. చివరి రోజు పరీక్షల తీరును గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పరిశీలించారు. అయితే పది రోజులు జరిగిన ఈ ఫిజికల్ టెస్ట్‌కు 1356 మంది గైర్హాజరవడం గమనార్హం.

కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి రెండేళ్ల క్రితం నిర్వహించిన ప్రాథమిక రాత పరీక్షకు 20,352 మంది హాజరుకాగా వారిలో దేహదారుఢ్య పరీక్షలకు 3,857 మంది పురుషులు, 835 మంది మహిళలు కలిపి 4692 మంది అర్హత సాధించారు. వారికి గత ఏడాది డిసెంబరు 30వ తేదీ నుంచి ఫిజికల్ టెస్ట్‌లను నెల్లూరులోని పోలీసు కవాతు మైదానంలో ఎస్పీ కృష్ణకాంత్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. అయితే 2768 మంది పురుషులు, 566 మహిళలు కలిపి 3334 మంది మాత్రమే ఫిజికల్ పరీక్షలకు హాజరయ్యారు. 1356 మంది గైర్హాజరయ్యారు. మొత్తం హాజరైన వారిలో 1573 పురుషులు, 197 మంది మహిళలు కలిపి మొత్తం 1770 మంది మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించినట్లు అధికారులు ప్రకటించారు.

ఐజీ పరిశీలన

చివరి రోజు గురువారం జరిగిన దేహదారుఢ్య పరీక్షలను ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి క్షుణ్ణంగా పరిశీలించారు. మెయిన్ గేట్ ప్రవేశం దగ్గర నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్, బయోమెట్రిక్, శారీరక కొలతలు తీయడం, 1600 మీటర్లు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్... ఇలా అన్నీ అంశాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

అభ్యర్థులకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, మంచినీరు, ఇతర వసతులను కూడా ఐజీ పరిశీలించారు. కొందరు అభ్యర్థులతో మాట్లాడి ఏర్పాట్లపై ఆరా తీశారు. కాగా, చివరి రోజు పరీక్షలకు 463 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అనంతరం ఎస్పీ జీ కృష్ణకాంత్ టైమింగ్ టెక్నికల్ ఇంజనీర్లను అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. దిగ్విజయంగా ఎంపిక ప్రక్రియ పూర్తి చేసిన పోలీసు, డీపీవో యంత్రాంగాన్ని అభినందించారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

- కాంగ్రెస్ నిరసన

నెల్లూరు (వైద్యం), జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం కొత్తూరులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నాయకులు నిరసన తెలిపారు. అమిత్‌షా రాజీనామా చేయాలని నెల్లూరు రూరల్ ఇన్‌చార్జి మల్లికార్జునరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంజయ్‌కుమార్, అల్లాఉద్దీన్, హుస్సేన్‌బాషా, ఇర్ఫాన్, సుజాత తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

గోపాలమిత్రల శ్రమ దోపిడీ

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్

నెల్లూరు (వైద్యం), జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వాలు మారినా గోపాల మిత్రలు శ్రమ దోపిడీకి గురవుతూనే ఉన్నారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్ విమర్శించారు. గురువారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో గోపాల మిత్ర సంఘం ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో గోపాలమిత్రలు పనిచేస్తున్నారన్నారు. వారి గౌరవ వేతనం కూడా నేటికి పెరగలేదన్నారు. వారిని ప్రభుత్వం ఆదుకోవాలని గోపాలమిత్రల సంఘం గౌరవాధ్యక్షురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, వెంకటేశ్వర్లు, కోశాధికారి షేక్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అన్నపూర్ణమ్మ

ప్రభుత్వ వైద్య కళాశాలలో డిప్లమో కోర్సులకు
దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (వైద్యం) జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో డిప్లమో కోర్సులకు ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగ రాజమన్నార్ ఓ ప్రకటనలో కోరారు. జిల్లావారే కాకుండా ఇతర జిల్లాల అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తులను ఈ నెల 28వ తేదీ వరకు కళా శాల పనివేళల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తారని, దరఖాస్తు రుసుము రూ.100గా నిర్ణయించినట్లు తెలిపారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు

కలిగిరి, జనవరి, 9 (ఆంధ్రజ్యోతి): జంతు హింస చట్టాన్ని ఉల్లంఘించి ఎక్కడైనా కోడి పందేలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు రవీంద్రబాబు తెలిపారు. కలెక్టరు ఆదేశాల మేరకు మండల, గ్రామస్థాయి అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. కోడిపందేలు నిర్వహిస్తే స మచారాన్ని స్థానిక కమిటీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

రేపటి నుంచి జిల్లా క్రికెట్ జట్ల ఎంపిక

కావలి టౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): అండర్-17 అండర్-23 జిల్లా క్రికెట్ జట్ల ఎంపికలు శని, ఆదివారాలు కావలి పట్టణ విట్స్ ఇంజనీరింగ్ కళాశాల పక్కనున్న మిని స్టేడియం శాప్ సబ్ సెంటర్‌లోని క్రికెట్ నెట్స్ వద్ద జరగనున్నట్లు ఏపీ క్రికెట్ అసోసియే షన్ కోచ్ రాజశేఖర్ కావలి క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సిద్దు తెలిపారు. గురువారం మిని స్టేడియం శాప్ సబ్ సెంటర్‌లోని క్రికెట్ నెట్స్ వద్ద విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులందరూ విధిగా ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రాలు తీసుకుని వైట్అండ్‌వైట్ డ్రస్సు కిట్స్‌తో రావాలన్నారు. ఎంపికైన జట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి లిఖిలేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో జిల్లా క్రికెట్ అసోసి యేషన్ వారు నిర్వహించే జిల్లా లీగ్ పోటీల్లో పాల్గొంటాయన్నారు. ఈ లీగ్‌లోని ప్రతిభ క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేస్తారన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

ఉలవపాడు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో గురువారం విజిలెన్స్ దాడులు గురువారం దాడులు నిర్వహించినట్లు మండల ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసులు తెలిపారు. 34బృందాలుగా 2,500సర్వీసులు తనిఖీ చేసి విద్యుత్ చౌర్యం చేస్తున్న 17మందితో పాటు మరో 3సర్వీసులు మాల్‌ప్రాక్టీస్ కింద కేసులు నమోదు చేశామన్నారు. అధికలోడు వాడుతున్న 150మందికి నోటీసులు ఇచ్చామన్నారు. వీరికి రూ.8,01,000 జరిమానా విధించినట్లు తెలిపారు. తనిఖీలు నిర్వహించిన వారిలో విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు హైమావతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యుగంధర్, కందుకూరు డివిజన్ విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ప్రపంచ కవి సమ్మేళనంలో జమున ప్రతిభ

కావలి టౌన్, జనవరి 9(ఆంధ్రజ్యోతి): రాజమండ్రిలో జరిగిన ప్రపంచ మహాకవి సమ్మేళనంలో కావలి విశ్రాంత ఉపాధ్యాయురాలు ఎం.జమున ప్రతిభ చూపి ఉత్తమ కవిగా ఎంపికై సర్టిఫికెట్‌తో పాటు మెమొంటోను అందుకుంది. గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో కన్వీనర్ చైతన్యరాజు ఆధ్వర్యంలో జరిగిన సమ్మేళనంలో ఆమె పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై అందించిన ఈమె రాసిన కవిత్వం ఉత్తమ కవిత్వంగా ఎంపికైంది. ముఖ్య అతిథి పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, చైతన్యరాజులు కవి సమ్మేళన కన్వీనర్ ప్రసాద్‌లు ప్రశంసించారు.

బాల్య వివాహాలు అరికట్టాలి

లింగసముద్రం, జనవరి 9(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పద్మావతి తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కిషోరి బాల వికాసంలో పాల్గొని కిషోరి వికాసం పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. మాలకొండ పుణ్యక్షేత్రంలో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దేవాదాయశాఖ అధికారులు జనన ధృవీకరణ పత్రం తీసుకొని వివాహాలు జరిపించాలన్నారు. అనంతరం కేఆర్ జడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు. మహిళా సమాఖ్య కార్యాలయంలో వయోజనులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉలవపాడు సీడీపీఓ అరుణ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంఈఓ శివకుమార్, ఏపీఎం సింహాద్రిరావు, సూపర్ వైజర్ ఏవీ రాధాదేవి, హెచ్ఎం మాధవరావు పాల్గొన్నారు.

పరిధి దాటితే చర్యలు : సీఐ

ఆత్మకూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రధాన రహదారి వెంబడి షాపులకు కేటాయించిన హద్దులు దాటి రోడ్డుపై వస్తువులను పెడితే వారిపై చర్యలు చేపడతామని సీఐ గంగాధర్ తెలిపారు. గురువారం ఆయన ఎస్ఐ షేక్ జిలాని, సిబ్బందితో కలిసి సోమశిల రోడ్డు సెంటర్ నుంచి సత్రం సెంటర్ వరకు పర్యటించి షాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా షాపుల ఎదుట నిర్మించి ఉన్న కాలువను దాటి రోడ్డుపై వస్తువులు, బోర్డులను, వాహనాలను నిలిపి ఉన్న వారిని హెచ్చరించి వాటిని తొలగించారు.

లక్ష్యాలను అధిగమించాలి

ఉదయగిరి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకానికి సంబంధించిన లక్ష్యాలను సిబ్బంది అధిగమించాలని ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. గురువారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి పంచాయతీలో 25ఫారంపాండ్స్, రెండు గోకులం షెడ్‌లు, అమృత్ సరోవర్ ట్యాంకు, ఫిష్ పాండ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాసరావు, ఎఫ్ఏలు, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

విధులపై అవగాహన

ఉదయగిరి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంఈవో కార్యాలయంలో గురువారం ఎంఈవో-2 తోట శ్రీనివాసులు సీఆర్ఎంటీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సెలవుల్లో వారు చేయాల్సిన విధులపై అవగాహన కల్పించారు.

నివాసాల మధ్య నిరుపయోగ బావులు

● పట్టించుకోని మున్సిపల్ అధికారులు

కావలి రూరల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని చేవూరివారి తోటలోని వాసాల మధ్య ఉండే మున్సిపల్‌బావి శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. నాడు పట్టణవాసుల గొంతు తడిపేందుకు వైకుంఠపురంలోని చేవూరివారితో ట ప్రాంతంలోని మున్సిపల్ బావులే ఆధారం ఉండేవి. ఒక బావిని మరో బావిని అనుసంధానం చేస్తూ డైరెక్ట్ పంపింగ్, ట్యాంకర్లతో నీటి సరఫరా చేసేవారు. కాలక్రమేణ ఓవర్‌హెడ్ ట్యాంకుల నుండి పైప్ లైన్లతో నీటి సరఫరా జరగడంతో ఈ బావుల వాడకం తగ్గించారు. ప్రస్తుతం ఈ బావి చుట్టూ ఉన్న గోడలు దెబ్బతిని కోల్పోవడంతో అధికారులు చిన్నపాటి మరమ్మతులు కూడా చేపట్టలేదు. పరిసర ప్రాంతాలు కూడా కంపచెట్లు, చెత్తచెదారాలతో నిండిపోయాయి. పట్టణంలోని బాలక్రిష్ణారెడ్డినగర్‌లో జనవరి 3న పోనమల్లి చక్రధర్ టవర్‌గుంటలో పడి విద్యా ర్థి మృతి చెందిన విషయం తెలిసిందే. అధికారులు, పాలకులు బావుల వద్ద ముందస్తు చర్యలు తీసుకోక పోవడంతో పట్టణవాసులు ఆందోన చెందుతున్నారు.



కంపచెట్లతో ప్రమాదకరంగా ఉన్న బావి

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

కావలి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 10మంది లబ్ధిదారులకు గురువారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి రూ.9,88,831ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ముసునూరు పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ క్రిషోర్‌బాబు, టీడీపీ రాష్ట్రకార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య , గుడిపల్లి నారయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కావలి తాలూకా యూనిట్ 2025వ సంవత్సర క్యాలెండర్‌ను గురువారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆవిష్కరించారు. స్థానిక ముసునూరులోని టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘం ప్రెసిడెంట్ నాగిశెట్టి శ్రీనివాసులు, కార్యదర్శి ఎస్. శ్రీధర్‌బాబు, ఉపాధ్యక్షులు సీహెచ్ సుకుమార్ బాబు, సతీష్, జాయింట్ సెక్రటరీలు శ్రీహరిబాబు. చలపతిరావు, రమేష్‌నాయుడు, సుధాకర్ పాల్గొన్నారు.



మార్చి నెలాఖరుకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

● సీహెచ్.వెంకటేశ్వర్లు, ఏఈ, గృహ నిర్మాణ శాఖ, అల్లూరు

ఇంటర్వ్యూ...



అల్లూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): మార్చి నెలాఖరులోగా గతంలో మంజూరైన గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని లేనిపక్షంలో నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని గృహ నిర్మాణ శాఖ మండల ఏఈ సీహెచ్.వెంకటేశ్వర్లు తెలిపారు. గతంలో నిర్మాణాలు పూర్తి చేసిన వారికి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తుందన్నారు.

? ఎన్టీఆర్ గృహకల్ప నిధులు మంజూరవుతాయా

! ప్రస్తుతానికి గత ప్రభుత్వంలో నిలిచిన బి ల్లులు మాత్రమే మంజూరవుతున్నాయి. ఇవి పూర్తయి అనంతరం ఎన్టీఆర్ గృహకల్ప బిల్లులు మంజూరయ్యే అవకాశం ఉంది.

? వారి బిల్లుల పరిస్థితి ఏంటి.

! ఇప్పటికే ఆ పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారుల వివరాలు సేకరించాం. ఆయా దశల్లో గృహాలు నిలిచిపోయాయి. అలాంటి వారి వివరాలు సిద్ధం చేసి ఉంచాం. ప్రభుత్వం వివరాల అడిగితే వెంటనే ఇచ్చేస్తాం. .

? కొత్తగృహాల మంజూరుకు అవకాశం ఉందా.

!. నూతన గృహాలకు అర్హత కలిగిన లబ్ధిదారుల నుండి వారి వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నాం. నేటికీ స్వీకరిస్తూనే ఉన్నాం. ఆన్‌లైన్ ఎప్పుడు ఆగిపోతుందో తెలియదు. అప్పటివరకు తీసుకుంటాం. పాతవన్నీ పూర్తయితే అవకాశం .

? ఇళ్ల రుణాలు లబ్ధిదారుడికి ఎంత వచ్చే అవకాశం.

! ప్రస్తుతానికి రూ2.50 లక్షలు అని మాత్రమే ప్రకటనలు వెలువడ్డాయే తప్ప స్పష్టత ఇప్పటి వరకు ఇవ్వలేదు. అధికారిక ఉత్తర్వులు వెలువడితేగానీ చెప్పలేం. మార్చి తరువాతి నెలల్లో ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.

ముక్కోటి ఏకాదశికి ఆలయాల ముస్తాబు

● ఉత్తరద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి

ఆత్మకూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీదేవి భూదేవి సమేత అలఘునాథస్వామి ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ఆలయాల ముంగిట చలువ పందిళ్లు వేశారు. శుక్రవారం వేకువజాము నుంచే భక్తులను ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటుచేశారు.

● కలిగిరి: కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఉత్తరద్వార దర్శనానికి నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేశారు. గరుడవాహనంపై స్వామివారు శ్రీదేవి, భూదేవి సమేతంగా భక్తులకు దర్శనమివ్వనున్నట్లు తెలిపారు.

● లింగసముద్రం: మండలకేంద్రంతో పాటు చినపవని, వీఆర్ కోట, పెదపవని, మొగిలిచెర్ల, తిమ్మారెడ్డి పాలెం, జంగంరెడ్డిపాలెం, విశ్వనాథపురంలోని ఆలయాలను ఆలయ కమిటీ సభ్యులు అందంగా ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. లింగసముద్రంలో శుక్రవారం సాయత్రరం 6గంటల నుంచి శనివారం ఉదయం 8గంటల వరకు అర్ధ ఏకాహం, పెదపవనిలో 10వ తేదీ ఉదయం 10గంటల నుండి 11వ తేదీ ఉదయం 9గంటల వరకు హరే రామ నామ సంకీర్తన, ఏకాహం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.


● కందుకూరు: పట్టణంలోని ఆలయాల్లో భక్తులకు ఉత్తరద్వార దర్శన ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్కంధపురి జనార్దనస్వామి ఆలయంలో భక్తులకు తూర్పురాజగోపుర ద్వారం వద్ద దర్శన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ భైరాగిచౌదరి తెలిపారు. ఉదయం 5గంటల నుంచే భక్తులకు దర్శనానికి వదులుతామని చెప్పారు. స్థానిక రెవెన్యూ కాలనీలోని కోదండరామాలయంలో ఏర్పాట్లు చేసినట్లు ఆలయ పూజారి గుంటూరి శ్రీనివాస మూర్తి తెలిపారు.



బిట్రగుంట: విద్యుత్ దీపాలంకరణలో కోదండరామాలయం



లింగసముద్రం: ముస్తాబైన కోదండరాముడి ఆలయం



స్కంధపురి జనార్దనస్వామి ఆలయ తూర్పురాజగోపుర ద్వారం



ఆత్మకూరు: ముస్తాబైన వెంకటేశ్వరస్వామి ఆలయం

న్యూస్ బాక్స్

ప్రధాని సురక్షిత మాతృత్వ పథకం వరం

కావలి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం గర్భవతులకు వరమని గైనకాలజిస్ట్ లక్ష్మీ తెలిపారు. డాక్టర్ రాంసెంటర్ విశ్వోదయ సహకారంతో రాజీవ్‌నగర్ అర్బన్‌హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం గర్భవతులు, బాలింతలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాంసెంటర్ డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, హెల్త్ సెంటర్ కమ్యూనిటీ ఆర్గనైజర్ సునీత, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నోటిఫికేషన్ వాయిదా

కందుకూరు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): డివిజన్‌లోని చౌక దుకాణాలకు శాశ్వత ప్రాతిపదికన డీలర్ల నియామకం కోసం ఇటీవల జారీచేసిన నోటిఫికేషన్‌ను వాయిదా వేసినట్లు సబ్ కలెక్టరు తిరుమణి శ్రీపూజ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. డీలర్ల కోసం చేసిన రిజర్వేషన్లకు సంబంధించి కొన్ని గ్రామాల్లో ఆ కేటగిరి ప్రజలు లేరన్న ఫిర్యాదులతో వాయిదా వేసినట్లు.. తిరిగి రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తిచేశాక నోటిఫికేషన్ జారీచేస్తామని పేర్కొన్నారు.

మద్యం సీసాల స్వాధీనం

కావలి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): మాతినవారిపాలెంలో మద్యం సీసాలు అమ్ముతున్న సందు రామయ్యను గురువారం అరెస్ట్ చేసి 10మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు సీఐ చెప్పారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

ఏఎస్ పేట, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): గుంపర్లపాడు హైస్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు చిన్నాబత్తిన శివకుమార్‌ను గురువారం ఎంఈవో జ్యోతి ఆధ్వర్యంలో సన్మానించారు. 2024 సంవత్సరంలో సాధారణ సెలవులను ఒక్కటి కూడా వినియోగించకుండా సేవలు అందినందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.

దత్తత తీసుకోండి

ఏఎస్ పేట, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సామర్థ్యాలను బట్టి ఎ,బి,సి,డి గ్రూపులుగా విభజించి డిగ్రూపు విద్యా ర్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంఈవో జ్యోతి తెలిపారు. గురువారం గుంపర్లపాడు హైస్కూల్‌లో జరుగుతున్న పదవ తరగతి వందరోజుల సంసిద్ధత కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం పోతులురయ్య పాల్గొన్నారు.

అండగా ఉంటాం..

బిట్రగుంట, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వే జనరల్ సెక్రెటరీ మర్రి రాఘవయ్య సహకారంతో రైల్వే విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉండేందుకు పెన్షనర్స్ అసోసియేషన్‌ను ప్రారంభినట్లు సంఘం డివిజనల్ ప్రెసిడెంట్ శ్రీహరిరావు తెలిపారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయంను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చెంచయ్య, కార్యదర్శి గోవిందరాజులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాసులు యాదవ్, రైల్వే ఉద్యోగులు, స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఫాతిమాకు ఘననివాళి

ఉదయగిరి, జనవరి 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్కు రమణమ్మ, హెచ్ఎం షేక్ నాయబ్, ఎస్ఎంసీ చైర్మన్ కవిత, విశ్రాంత ఉపాధ్యాయులు దస్తగిరి అహ్మద్, రామిరెడ్డి, గ్రామపెద్దలు మూలె సుబ్బారెడ్డి, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల విజేత ఎస్ఆర్‌జే డిగ్రీ కళాశాల జట్టు

ఆత్మకూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్ఆర్‌జెడి కళాశాల క్రీడా ప్రాంగణంలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల జోనల్‌స్థాయి క్రికెట్ పోటీలు గురువారం ముగిసాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఉదయగిరి జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 7 వికెట్లకు 84 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ చేసిన ఆత్మకూరు ఎస్ఆర్‌జె డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 85పరుగులు సాధించి చాంపియన్‌గా నిలిచింది. ఉదయగిరి జట్టు రన్నర్‌గా నిలిచింది. అనం తరం నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఆర్ జెడి కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ రఘురామ చంద్రమూర్తి చాపియన్‌గా నిలిచిన జట్టుకు ట్రోఫీని అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరకుమారి, పీడీ సిరిమావిళ్ల వెంకటేశ్వర్లు, యూనివర్సిటీ పరిశీలకులు డాక్టర్ ఏ ప్రవీణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ టి శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● సంగం: అన్నారెడ్డిపాళెం పులగం మల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నుంచి మండల స్థాయిలో హార్డ్ టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

● ఉదయగిరి: స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల జోనల్‌స్థాయి క్రికెట్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ నారాయణస్వామి గురువారం తెలిపారు. ఆత్మకూరులో జోనల్ క్రికెట్ ఫైనల్ పోటీల్లో ఆత్మకూరు(ఎస్ఆర్‌జే), ఉదయగిరి (ఎంఆర్ఆర్) కళాశాలల జట్లు తలపడగా ఉదయగిరి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు, పీడీ ఏ.రమేష్, అధ్యాపకులు ఉన్నారు.



ఎస్ఆర్‌జే డిగ్రీ కళాశాల జట్టు

సంక్షేమ హాస్టళ్లలో వసతులు కల్పించండి

● దళిత సంఘర్షణ సమితి సభ్యులు

కావలి, జనవరి9(ఆంధ్రజ్యోతి): సంక్షేమ హస్టళ్ల సంక్షోభంలో ఉన్నాయని వాటిని పరిరక్షించి వసతులు కల్పించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి తెలిపారు. గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో కావలి ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆయన నిరసన తెలిపి ఆర్డీవో సన్నీ వంశీక్రిష్ణకు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో 90 వేల మంది దళిత, గిరిజన బిడ్డలు హాస్టళ్లలో దుర్భర జీవితం గడుపుతున్నారని వాపోయారు. దోమల నివారణకు దోమ తెరలు, గదులకు తలుపులు, కిటికీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పౌష్టికాహారం అందక అనారోగ్యం బారిన పడుతున్నట్లు తెలిపారు. దుప్పట్లు, నోట్‌పుస్తకాలు ఇవ్వలేదని అధికారులు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి హాస్టళ్ల సమస్యలు పరిష్కరించకపోతే కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడతామన్నారు. కార్యక్రమంలో దళితసంఘర్షణసమితి నేతలు జరుగుమల్లి విజయరత్నం, వెంకటశేషయ్య, అంచిపాక రత్నం పాల్గొన్నారు.

ఆక్రమించారంటున్న ప్రభుత్వ భూమి చూపండి

● మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి టౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): తాను 128 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమించానంటూ టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలు రుజువు చేయలేకపోయారని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం ముసునూరులోని ఆయన నివాసంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ భూములు ఎక్కడున్నాయో గుర్తించి స్వాధీనం చేసుకోవాలని తప్పుచేసి వుంటే చర్యలు తీసుకోవాలని గతంలో తాను ఛాలెంజ్ చేసిన విషయం గుర్తుచేశారు. టీడీపీ నాయకుల బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. కూటమిని గెలిపించి తప్పు చేసామన్న భావన ప్రజల్లో ఉన్నారని రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని జోస్యం చెప్పారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యేకు తెలియకుండా ఐవోసీ పెట్రోల్ బంకు ఏర్పాటుకు పనులు ప్రారంభించారంటే ఎవ్వరూ నమ్మరని ఎద్దేవా చేశారు. టీడీపీ నేతలు తమపై బురద చల్లడం తగదన్నారు. నిత్యం ప్రజలతో కిక్కిరిసి వుండే ప్రాంగణంలో పెట్రోల్ బంకు ఏర్పాటుకు అనుమతులివ్వడంపై తాము వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు.

ముందస్తు సంక్రాంతి సంబరాల ప్రారంభం

కందుకూరు, జనవరి 9(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. పండుగ వైభవం ఉట్టిపడేలా ముగ్గుల పోటీలు, గొబ్బెమ్మలు, భోగిమంటలు వేయటంతో పాటు చిన్నారులపై భోగిపండ్లు పోసి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టరు సీహెచ్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిర్వహించిన పాటు ఫుడ్ ఫెస్టివల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. పడమర మంగళిపాలెం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించి వే డుకల్లో సీడీపీఓ శర్మిష్ట హాజరై చిన్నారులకు భోగిపండ్లు పోశారు. బొమ్మలకొలువు, ఎద్దులబండ్ల ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

● సీతారామపురం : స్థానిక గ్రామ పంచాయతీలోని వేదగర్భ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం స్కూల్ డైరెక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● ఆత్మకూరు: పట్టణంలోని నలంద ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో విద్యార్థులు పట్టుపంచెలు, విద్యార్థినులు పట్టు లంగాలు ధరించి ఆకట్టుకున్నారు. హరిదాసులు, గొబ్బెమ్మలు, బొమ్మల కొలువు, భోగి పండ్లు వంటివి ఏర్పాటుచేశారు. చిన్నారులు హరిదాసుల వేషాలు, సంక్రాంతి పాటలు, డ్యాన్స్‌లతో అలరించారు. కరస్పాండెంట్ ఈగ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పండుగ విశిష్టతను తెలియజేయాలన్న ఉద్దేశ్యంతోనే ముందస్తు సంక్రాంతి సంబరాలను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ రత్నమ్మ, ప్రధానోపాధ్యాయుడు బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● అనంతసాగరం: కామిరెడ్డిపాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు కోలాట మాడుతూ భోగిమంట వేశారు. తొలుత ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులిందించారు. కార్యక్రమంలో హెచ్ఎం వసుందరాదేవి, మనోజ్‌కుమార్, వెంకటరమణ ఉన్నారు.

● ఏఎస్ పేట :మండలకేంద్రంతో పాటు గ్రామాలలోని హైస్కూల్స్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. స్థానిక ఠాగూర్ పాఠశాలలో భోగి మంటలు, ముగ్గులు వేసి సంబరాలు చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రమణారెడ్డి, హెచ్ఎం దొరస్వామిరెడ్డి పాల్గొన్నారు. గుంపర్లపాడు గ్రామంలోని హైస్కూల్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. 8వ తరగతి విద్యార్థిని షేక్ నదియా సోదెమ్మ వేషధారణలో ఏకపాత్రాభినయంతో ఆకట్టుకుంది. దీంతో ఎంఈవో జ్యోతి అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం పోతులూరయ్య పాల్గొన్నారు.

● సంగం: మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి ముస్తాబై వచ్చారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగిమంటలు, గొబ్బెలు ఏర్పాటు చేశారు. పండరి భజననిర్వహించారు.

● వింజమూరు: పట్టణంలోని రవి ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మహేష్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

● కందుకూరు: కాళిదాసువారివీధిలోని కోదండరామాలయం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఈ ప్రాంత మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగవల్లులను తీర్చిదిద్దారు. అనంతరం పోటీల విజేతలకు పాల్గొన్న మహిళలందరికీ నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

● బిట్రగుంట: కడనూతల ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ, డిపార్ట్మెంట్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సంయుక్తంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ వీవీఎస్‌రెడ్డి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెడీవో సునీల్‌రెడ్డి, ఏవో ఆర్వీ రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కిరన్‌కుమార్, అధ్యాపకులు ఉన్నారు.

● కొండాపురం: మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులు ముగ్గులు వేసి రంగులతో అలంకరించి గొబ్బెమ్మలను ఏర్పాటు చేశారు. తాటి ఆకులు తెచ్చి భోగి మంటలను వేశారు.



ఏఎస్‌పేట: ఠాగూర్ పాఠశాలలో భోగి మంటలు



కందుకూరు: ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



బిట్రగుంట: భోగి మంట వద్ద నృత్యం చేస్తున్న విద్యార్థులు



ఆత్మకూరు: సంబరాల్లో చిన్నారులు, ఉపాధ్యాయులు



సీతారామపురం: భోగి మంట వేసి నృత్యం చేస్తున్న విద్యార్థులు